# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 12, | సంచిక 289, | పేజీలు -12 | సోమవారం - 25 - ఆగస్టు - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094


## ఉక్రెయిన్ కు అమెరికా భారీగా ఆయుధ సాయం..!

ఉక్రెయిన్‌కు 3,350కి పైగా క్షిపణులు పంపనున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆమోదించిన ఆయుధ ప్యాకేజీ




- నిధులు సమకూరుస్తున్న యూరోపియన్ దేశాలు
- రష్యాపై ప్రయోగించాలంటే పెంటగాన్ అనుమతి తప్పనిసరి
- మొత్తం 32.2 కోట్ల డాలర్ల విలువైన సైనిక సాయం
- ఆరు వారాల్లో కీవ్‌కు చేరనున్న కొత్త ఆయుధాలు

## గగన్ యాన్ మిషన్ లో కీలక ముందడుగు...
## ఇస్రో ఎయిర్ డ్రాప్ టెస్టు విజయవంతం

గగన్‌యాన్ మిషన్ కోసం ఇస్రో కీలక పరీక్ష విజయవంతం




- పారాచూట్ ఆధారిత వేగాన్ని తగ్గించే వ్యవస్థపై ప్రయోగం
- ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డ్రాప్ టెస్ట్ (ఐఏడీటీ-01) సక్సెస్
- వ్యోమగాముల సురక్షిత ల్యాండింగ్‌కు ఈ పరీక్ష కీలకం

## భారత్ లో పర్యటించనున్న జెలెన్ స్కీ

కీవ్ పర్యటనలో జెలెన్ స్కీని భారత్ కు ఆహ్వానించిన మోదీ

ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపర్చుకోవడమే లక్ష్యంగా టూర్




ఈ ఏడాది చివరిలో రష్యా ప్రెసిడెంట్ పుతిన్ కూడా భారత్ కు రాక

## వినాయక చవితి వేళ తియ్యని కబురు
# చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

- గణేశ్ మండపాలకు, దుర్గామాత మండపాలకు ఉచిత విద్యుత్
- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- అనుమతి ఉన్న మండపాలకే ఈ సౌకర్యం వర్తింపు
- ఈ నెల 27 నుంచి ప్రారంభం కానున్న వినాయక చవితి ఉత్సవాలు
- వేగంగా జరుగుతున్న హైదరాబాద్ గణేశ్ మండపాల ఏర్పాటు
- తుది దశకు చేరిన ప్రఖ్యాత ఖైరతాబాద్ గణపతి విగ్రహం పనులు




హైదరాబాద్: తెలంగాణలో పండుగ వాతావరణం నెలకొంటున్న వేళ, రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవ నిర్వాహకులకు ఒక తీపికబురు అందించింది. వినాయక చవితి, దసరా నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసే గణేశ్, దుర్గామాత మండపాలకు మిగతా..2లో

# సుప్రీంకోర్టు తీర్పుతో
# వారిలో భయం మొదలైంది

### పార్టీ మారిన ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్

- పదవులకు రాజీనామా చేసి ఉపఎన్నికల్లో గెలవాలని డిమాండ్
- 20 నెలల పాలనపై రేవంత్ రెడ్డి ప్రజాతీర్పు కోరాలని వ్యాఖ్య
- కాంగ్రెస్ ప్రభుత్వ అప్పులు, హైడ్రా ఆగడాలపై తీవ్ర విమర్శలు
- కేసీఆర్ పాలనలో హైదరాబాద్ అభివృద్ధిని గుర్తు చేసిన కేటీఆర్
- నాయకులు మోసం చేసినా కార్యకర్తలు పార్టీతోనే ఉన్నారని ప్రశంస



హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారికి నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే తక్షణమే తమ ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి, ఉప ఎన్నికలను ఎదుర్కొని గెలవాలని ఆయన సవాల్ విసిరారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన 20 నెలల పాలనలో ప్రజలకు ఏం చేశారో చెప్పుకొని ఉప ఎన్నికలకు రావాలని, ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుందామని కే టీ ఆ ర్ స్ప ష్టం చేశారు. పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలలో ఓటమి భయం మొదలైందని కేటీఆర్ అన్నారు. అందుకే వారు రాజీనామా చేసేందుకు వెనుకాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే 'హైడ్రా' వ్యవస్థ పనిచేస్తోందని, దాని ఆగడాల వల్ల ఒకప్పుడు దేశానికే తలమానికంగా ఉన్న హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలిపోయిందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పు కంటే, రేవంత్ రెడ్డి కేవలం 20 నెలల కాలంలోనే ఎక్కువ అప్పులు చేశారని విమర్శించారు. అభివృద్ధి గురించి మాట్లాడే ధైర్యం రేవంత్ రెడ్డికి ఉందా అని కేటీఆర్ నిలదీశారు. మిగతా..2లో






## సురవరం సుధాకర్ రెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచేలా కేబినెట్ లో నిర్ణయం తీసుకుంటాం: సీఎం రేవంత్ రెడ్డి

- సీపీఐ సీనియర్ నేత సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి సీఎం రేవంత్ నివాళి
- సిద్ధాంతాలకు కట్టుబడిన గొప్ప నేత సురవరం అని కొనియాడిన ముఖ్యమంత్రి
- సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శ
- గద్దర్, జైపాల్ రెడ్డిల మాదిరిగానే సురవరంకు సముచిత గౌరవం ఇస్తామని వెల్లడి

## శ్రీశైలం ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో
# 4,71,386 క్యూసెక్కులు




- కృష్ణానదికి కొనసాగుతున్న వరద ప్రవాహం ..
- ఔట్ ఫ్లో 5,05,150 క్యూసెక్కులు
- 881.50 అడుగులకు చేరిన నీటిమట్టం



## ఓట్ల తారుమారుకు మోదీ యత్నం

- బిహార్లో జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్) ద్వారా పేదల ఓట్లు దొంగిలించాలి
- చిన్న పిల్లలు సైతం 'ఓట్ల దొంగా.. గద్దె దిగు' అంటున్నారు
- 98.2 శాతం మంది డాక్యుమెంట్లు సమర్పించారు
- ధ్రువపత్రాలకు ఇంకా 8రోజుల సమయం మాత్రమే ఉంది

## రువుల బ్లాక్ మార్కెట్‌పై
# చంద్రబాబు సీరియస్.

### ధరలు పెంచితే కఠిన చర్యలే!

- ఎరువుల సరఫరా, ధరలపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- ధరలు పెంచే డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం
- బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి, యూరియా పక్కదారి పట్టకుండా చూడాలని సూచన
- క్షేత్రస్థాయిలో విజిలెన్స్ తనిఖీలు ముమ్మరం చేయాలని స్పష్టం
- ప్రైవేటుకు కోటా తగ్గించి, మార్క్‌ఫెడ్ ద్వారా సరఫరా పెంచాలని నిర్ణయం



అమరావతి: రాష్ట్రంలో ఎరువుల ధరలను కృత్రిమంగా పెంచి రైతులను ఇబ్బందులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు నష్టపోకూడదని, ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై ఉక్కుపాదం మోపాలని అన్నారు. ఆదివారం నాడు రాష్ట్రంలో ఎరువుల లభ్యత, సరఫరా పరిస్థితిపై ఆయన ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీతో పాటు వ్యవసాయ, విజిలెన్స్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జిల్లాల వారీగా ఎరువుల నిల్వలు, సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్న సీఎం, యూరియాను వ్యవసాయేతర పనులకు తరలించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి ఎరువులను పక్కదారి పట్టిస్తే, వారిపై తక్షణమే కేసులు నమోదు చేయాలని తేల్చిచెప్పారు. క్షేత్రస్థాయిలో విజిలెన్స్ తనిఖీలను ముమ్మరం చేసి, ఎప్పటికప్పుడు యూరియా నిల్వలను పర్యవేక్షించాలని చంద్రబాబు సూచించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ప్రైవేటు డీలర్లకు కేటాయింపులు తగ్గించి, ప్రభుత్వ రంగ సంస్థ అయిన మార్క్‌ఫెడ్ ద్వారా ఎరువుల సరఫరాను గణనీయంగా పెంచాలని కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల కొరత రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని ఆయన పునరుద్ఘాటించారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం...
## ఉత్తరాంధ్రకు మళ్లీ వర్ష సూచన

ఏపీలో రానున్న మూడు రోజులు వర్షాలు




- ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షపాతం అంచనా
- మిగిలిన జిల్లాల్లో తేలికపాటి జల్లులకు అవకాశం
- వాయువ్య బంగాళాఖాతంలో సోమవారం నాడు అల్పపీడనం

# బాలకృష్ణకు అరుదైన అంతర్జాతీయ గౌరవం..

### తొలి భారతీయ నటుడిగా రికార్డ్

హీరోగా 50 ఏళ్లు పూర్తి చేసుకున్నందుకు ఈ పురస్కారం

వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నుంచి గోల్డ్ ఎడిషన్ గుర్తింపు

ఈ ఘనత అందుకున్న తొలి భారతీయ నటుడిగా రికార్డ్

ఆగస్టు 30న హైదరాబాద్‌లో ఘన సన్మాన కార్యక్రమం



అమరావతి: నటసింహం నందమూరి బాలకృష్ణ తన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో ఒక అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని అందుకున్నారు. భారతీయ సినీ పరిశ్రమలో కథానాయకుడిగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, బ్రిటన్ కు చెందిన ప్రతిష్ఠాత్మక 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' ఆయనకు 'గోల్డ్ ఎడిషన్ రికగ్నిషన్' పురస్కారాన్ని ప్రకటించింది. మిగతా..2లో




## 20 ఏళ్ల తరువాత ఓయూకు సీఎం...
### సమస్యల పరిష్కారంపై విద్యార్థుల ఆశలు

- రెండు దశాబ్దాల తర్వాత ఓయూకు సీఎం రేవంత్ రెడ్డి
- విద్యా సంస్కరణలపై ప్రసంగించనున్న ముఖ్యమంత్రి
- వేల సంఖ్యలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్-టీచింగ్ పోస్టులు
- భూకబ్జాలు, విద్యార్థి సంఘ ఎన్నికల నిర్వహణపై విద్యార్థుల డిమాండ్
- సీఎం దృష్టికి సమస్యలు తీసుకెళ్లేందుకు సిద్ధమైన విద్యార్థి లోకం

## ఎగుమతులకు రూ 25000 కోట్ల ప్రోత్సాహకాలు



న్యూఢిల్లీ: ట్రంప్ సుంకాలతో ఆందోళనలో ఉన్న ఎగుమతిదారులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. వచ్చే ఆరేళ్లలో ఎగుమతిదారులకు ప్రోత్సాహకాల రూపంలో రూ.25,000 కోట్లు అందించేందుకు కసరత్తు చేస్తోంది. ఈ సంవత్సరం కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన ఎగుమతుల ప్రోత్సాహక మిషన్ (ఈపీఎం) కింద ప్రభుత్వం ఈ మొత్తాన్ని అందించనుంది. ఎగుమతిదారులకు తక్కువ వడ్డీతో సులభంగా రుణాలు అందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమని అధికార వర్గాలు చెప్పాయి. కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రతిపాదనలను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన ఎక్స్‌పెండీచర్ ఫైనాన్స్ కమిటీ (ఈఎఫ్‌సీ)కి పంపించినట్టు సమాచారం.

### బంగాళాఖాతంలో అల్పపీడనం...
# ఉత్తరాంధ్రకు మళ్లీ వర్ష సూచన

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురవనున్నాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) వెల్లడించింది. వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఏపీఎస్‌డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపిన వివరాల ప్రకారం, సోమవారం (ఆగస్టు 25) ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాలకు సమీపంలో వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. దీని కారణంగా రాబోయే మూడు రోజుల పాటు రాష్ట్ర వాతావరణంలో మార్పులు చోటుచేసుకోనున్నాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్రలోని జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు పడతాయని వివరించారు. సోమవారం రోజున శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ప్రఖర్ జైన్ తెలిపారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

### శ్రీశైలం ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో
# 4,71,386 క్యూసెక్కులు

శ్రీశైలం: శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం స్థిరంగా కొనసాగుతోంది. ఎగువ నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో అధికారులు నీటి విడుదలను కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 4,71,386 క్యూసెక్కుల మేర ఇన్‌ఫ్లో ఉండగా, 5,05,150 క్యూసెక్కులుగా ఔట్‌ఫ్లో నమోదైంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం నీటి విడుదల వివరాలు ఇలా ఉన్నాయి: పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా: 30,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం ద్వారా: 35,315 క్యూసెక్కులు,, కుడి గట్టు విద్యుత్ కేంద్రం ద్వారా: 21,775 క్యూసెక్కులు, స్పిల్‌వే గేట్లు (10) ద్వారా: గేట్లను 18 అడుగుల మేర ఎత్తి, 4,18,060 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల,

**ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో:**

నీటిమట్టం: 881.50 అడుగులు (పూర్తి స్థాయి %-% 885 అడుగులు), నీటి నిల్వ సామర్థ్యం: 215.80 టీఎంసీలు, ప్రస్తుతం నిల్వ ఉన్న నీరు: 196.11 టీఎంసీలు .

### వినాయక చవితి వేళ తియ్యని కబురు
# చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుందని, అయితే నిర్వాహకులు తప్పనిసరిగా సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతి పొంది ఉండాలని స్పష్టం చేసింది. ఈ నెల 27వ తేదీ నుంచి గణేశ్ చతుర్థి ఉత్సవాలు ప్రారంభం కానుండటంతో ప్రభుత్వ నిర్ణయంపై నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రాజధాని హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో మండపాల ఏర్పాటు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ముఖ్యంగా, తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రసిద్ధి చెందిన ఖైరతాబాద్ మహాగణపతి విగ్రహ నిర్మాణ పనులు తుది ఘట్టానికి చేరుకున్నాయి. ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను ప్రకటించడంతో ఈ ఏడాది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు వీలు కలుగుతుందని భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయంతో మండపాలపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గనుంది.

# సుప్రీంకోర్టు తీర్పుతో వారిలో భయం మొదలైంది

గతంలో కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు పెట్టిందని కేటీఆర్ గుర్తుచేశారు. 2014లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీఆర్ఎస్‌కు కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నప్పటికీ, కేసీఆర్ నాయకత్వంలో ఆరు నెలల్లోనే విద్యుత్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. దీంతో నగరంలో ఇన్వర్టర్లు, జనరేటర్ల అవసరమే లేకుండా పోయిందన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో రాజకీయాలు చేయకుండా హైదరాబాద్‌ను అన్ని వర్గాల ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి ఉండేలా అభివృద్ధి చేశామని చెప్పారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ పండుగలకు సమ ప్రాధాన్యత ఇస్తూ మతసామరస్యాన్ని కాపాడామని అన్నారు. అందుకే 2023 ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా గులాబీ జెండాకే పట్టం కట్టారని ఆయన పేర్కొన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యేతో సహా పార్టీ మారిన వారంతా ప్రజల కోసం కాదని, కేవలం తమ స్వార్థ ప్రయోజనాలు, ఆర్థిక లాభాల కోసమే కాంగ్రెస్‌లో చేరారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా ప్రజలకు మేలు చేసి ఉంటే, ఉప ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి చూపించాలని ఆయన పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం టైంపాస్ మాటలు చెబుతూ, కేసీఆర్‌పైన, తనపైన కేసులు పెడతామని పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. నాయకులు పార్టీని మోసం చేసి వెళ్లినా, బీఆర్ఎస్ కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటున్నారని కేటీఆర్ ప్రశంసించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ సత్తా ఏంటో చూపిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

### 27 వేల నూతన కార్డుదారులకు
# తొలిసారి సన్నబియ్యం

### జిల్లాలో మొత్తం రేషన్ కార్డులు 2,70,731
### 5,127 మెట్రిక్ టన్నుల రైస్ కేటాయింపు
### వచ్చేనెలలో నూతన లబ్దిదారులకు పంపిణీ
### జిల్లాకు 2.4 లక్షల చేతి సంచులు రాక
### దసరాకు సంచులు ఇచ్చేందుకు సన్నాహాలు




మహబూబాబాద్ : జిల్లాలో కొత్త రేషన్‌కార్డులు పొందిన పేదలకు సెప్టెంబర్ నెల నుంచి సన్నబియ్యం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. కార్డుదారుకుల రేషన్ కోటా కూడా కేటాయించి, విడుదల చేశారు. దీంతో వచ్చేనెల నుంచి కొత్త కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేయనున్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గత జూన్, జూలై, ఆగస్టు నెలకు సంబంధించిన రేషన్ బియ్యం అందించడం జరిగింది. ఈ సారి ఒక నెలకు సంబంధించిన రేషన్ బియ్యం మాత్రమే చౌకదారుల దుకాణం నుంచి అందించనున్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌కార్డు దారులకు ఒక చేతి సంచిని కూడా ఉచితంగా అందించనుంది. కొత్త కార్డుదారులకూ రేషన్ అందుతుండడంతో లబ్ధిదా రులు ఆనందంతో ఉన్నారు.

పెరిగిన కార్డులు ..

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని అందిస్తోంది. గత మూడు నెలలకు సంబంధించిన రేషన్‌బియ్య జూన్‌లో అందించగా ఈ సారి ఒకే నెలకు సెప్టెంబర్ నెలకు సంబంధించిన కోటా విడుదల చేసింది. జిల్లాలో ఏఎఫఎసీ కార్డులు 16823 ఉండగా ఎఫ్ఎసీ 2,53,906 కార్డులు, ఏఏపీ 2 కార్డులు వెరసి 2,70,731 రేషన్‌కార్డులు మహబూబాబాద్ జిల్లాలో ఉన్నాయి. అన్ని రేషన్‌కార్డులలో 8,03,717 మంది సభ్యులు ఉన్నారు. అన్ని రేషన్‌కార్డులకు కలిపి సెప్టెంబర్ నెలలో 5,127.945 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని కేటాయించడం జరిగింది. అయితే రేషన్‌కార్డులు పెరగడంతో పాటు బియ్యం కోటా కూడా పెరగడం జరిగింది.

కొత్త రేషన్‌కార్డులు ఇలా..

జిల్లాలో 2,43,204 పాత రేషన్‌కార్డులు ఉండగా, వాటికి 4,804 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేసేవారు. అలాంటిది ప్రస్తుతం కొత్తగా 2,7527 రేషన్‌కార్డులు మంజూరయ్యాయి. అయితే కటాఫ్ తేదీలోపు మంజూరైన వారికి సుమారు 323 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం మంజూరైంది. పదేళ్లుగా రేషన్‌కార్డుల కోసం ఎదురుచూస్తున్న వారికి రేషన్‌కార్డు లభించడంతో ఆనందంతో ఉన్నారు.

గోదాంలలో చేతి సంచుల నిల్వలు..

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్నబియ్యం రేషన్‌కార్డుల పంపిణీ పథకంలో రేషన్‌కార్డుదారులకు ప్రత్యేకంగా చేతి సంచులను రూపొందించింది. తెలంగాణ సివిల్ సప్లై కార్పొరేషన్ నుంచి మహబూబాబాద్ జిల్లాలోని ఆరు ఎంఎల్ఎస్ పాయింట్లకు చేతి సంచులు చేరుకున్నాయి. కేసముద్రంలో 37,914, మహబూబాబాద్‌లో 52,315, తొర్రూరులో 39,062, మరిపెడకు 45,714, గార్లకు 42,862, కొత్తగూడకు 22,676 సంచులు చేరుకున్నట్లు ఆయా ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి సమాచారం అందింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్న అభయహస్తం పథకంలోని ఆరు గ్యారెంటీల ఇందిరమ్మలోగోతో తెల్లటి సంచిని తయారు చేసి చేతి సంచిపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రాలతో ముద్రించి ఉన్నాయి. వచ్చే నెలలో రేషన్ డీలర్ల ద్వారా పంపిణీ చేయనున్నట్లు తెలుస్తోంది.

ఒక్క నెల కోటా మాత్రమే పంపిణీ : ప్రేమ్‌కుమార్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి

సెప్టెంబర్ నెలకు సంబంధించిన సన్నబియ్యం మాత్రమే మం జూరు అయ్యాయి. ఈ సారి రేషన్‌కార్డులు పెరిగాయి. దాంతో రేషన్ బియ్యం కోటా కూడా పెరిగింది. జిల్లాలో అన్ని రేషన్‌కార్డులు కలిపి 2,70,731లు ఉండగా అందులో 8,03,715 మంది సభ్యులు ఉన్నారు. వారికి గాను 5127.945 మెట్రిక్ టన్నుల బియ్యం అందించనున్నాం. కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులలో కటాఫ్ తేదీలోపు మంజూరైన వారికి బియ్యం పంపిణీ చేయనున్నాం.

# నామినేటెడ్‌పై ఆశలు

### పదవుల పందేరం అనంతరం స్థానిక ఎన్నికలకు
### సెప్టెంబరు నెలా ఖరులోగా కొలిక్కితెచ్చే యోచన
### వినాయక చవితి నుంచి నిమజ్జనంలోగా నామినేటెడ్ భర్తీకి గ్రీన్‌సిగ్నల్
### కాంగ్రెస్ కోర్‌కమిటీలో కీలక నిర్ణయం
### ప్రయత్నాలు ముమ్మరం చేసిన ఆశావహులు



హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికలు, నామినేటెడ్ పదవుల నియామకాలపై కాంగ్రెస్ కీలక నిర్ణ యం తీసుకుంది. గణేశ్ నిమజ్జనంలోపే నామినేటెడ్ పదవులను భర్తీచేయాలని శనివారం జరిగిన పార్టీ కోర్‌కమిటీ, పీఏసీ సమావేశంలో నిర్ణయించారు. అదేవిధంగా బీసీ రిజర్వేషన్ల నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాజ్యాంగ, న్యాయనిపుణులతో చర్చించేందుకు ఓ కమిటీని ఏర్పాటుచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి ఆమోదం పొందకపోవడంతో ఎలా ముందుకెళ్లాలనే అంశంపై డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఇతర మంత్రులతో కూడిన కమిటీని కాంగ్రెస్ నియమించింది. వీరు రాజ్యాంగ, న్యాయనిపుణులతో సంప్రదించాలని నిర్ణయించింది. ఈనెల 29న జరిగే క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల బిల్లుపై తుది నిర్ణయం తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో వీలైనంతమేరకు అధికారికంగా 42శాతం బీసీ రిజర్వేషన్లతోనే వెళ్లాలని,లేని పక్షం లో పార్టీపరంగానైనా రిజర్వేషన్ కల్పించి స్థానిక ఎన్నికల ప్రక్రియను కోర్టు విధించిన సెప్టెంబరు నెలాఖరు గడువులోగా ప్రారంభించాలని నిర్ణయం తీసుకుంది. ఈలోగా గణేశ్ చతుర్థి నుంచి నిమజ్జనం జరిగే లోపు నామినేటెడ్ పదవుల భర్తీ పూర్తిచేయాలని నిర్ణయించింది. రాష్ట్రస్థాయి కార్పొరేషన్ల చైర్మన్లతో పాటు, వైస్‌చైర్మన్, డైరెక్టర్ పదవులనూ భర్తీ చేయాలని, ఇప్పటికే ఆశావహుల జాబితాలను పార్టీ జిల్లా పరిశీలకులు, ఇన్‌చార్జి మంత్రులు, మంత్రులు, ఎమ్మెల్యేల ద్వారా అధిష్టానానికి, సీఎంకు చేరవేశారు. నామినేటెడ్ పదవుల భర్తీకి గ్రీన్‌సిగ్నల్ రావడంతో ఉమ్మడి జిల్లాలోనూ ఆశావహులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.

జిల్లా నేతల ప్రయత్నాలు

యాదాద్రి జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతు న్న అండెం సంజీవరెడ్డి, కీలక నేతలు పొత్నక్ ప్రమోద్‌కుమార్, బర్రె జహంగీర్, పంజాల రామాంజనేయులుగౌడ్, పల్లె శ్రీనివాసగౌడ్, లింగంయాదవ్, తదితర నేతలు కార్పొరేషన్ పదవులు ఆశిస్తున్నారు. వీరితో పాటు పలువురు ద్వితీయ శ్రేణి నాయకులు, ఎమ్మెల్యే ఎన్నికల్లో పార్టీ కోసం శ్రమించిన నాయకుల పేర్లను రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ల డైరెక్టర్ పదవులకు సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. పదవుల పందేరం మొదలయ్యాక ఎవరికి అవకాశం దక్కుతుందో, అవి దక్కని వారిని ఎలా నచ్చజెబుతారనే అంశం తేలనుంది.

సూర్యాపేట జిల్లాలో..

ఉమ్మడి రాష్ట్రంలో ఐడీసీ సంస్థ డైరెక్టర్లుగా పనిచేసిన సాముల శివారెడ్డి (హుజూర్‌నగర్), కంచర్ల యాదగిరిరెడ్డి (తుంగతుర్తి) కూడా కార్పొరేషన్ పదవులు వస్తాయనే నమ్మకంలో ఉన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గానికి చెందిన ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌గా పనిచేసిన ఎరగాని నాగన్న, పీసీసీ సభ్యుడు దొంగరి వెంకటేశ్వర్లు కూడా కార్పొరేషన్ పదవుల కోసం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై ఒత్తిడి తెస్తున్నారు. కోదాడ నియోజకవర్గం నుంచి సీనియర్ నేతలు ముత్తవరపుపాండురంగారావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి కూడా పరిస్థితులు అనుకూలిస్తే కీలక పదవులు దక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

నల్లగొండ జిల్లాలో..

బీసీ కోటాలో పీసీసీ అధికార ప్రతినిధి పున్నా కైలాషనేత కార్పొరేషన్ పదవిని ఆశిస్తున్నారు. నల్లగొండ నియోజకవర్గం నుంచి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రధాన అనుచరుడు గుమ్ముల మోహన్‌రెడ్డికి రాష్ట్రస్థాయి పదవి వస్తుందని ఎంపీ ఎన్నికల సందర్భం గా మంత్రి కోమటిరెడ్డి బహిరంగంగా ప్రకటించారు. అయినా ఇప్పటివరకు ఆయనకు పదవి రాలేదని, ఈ దఫా ఖాయమని క్యాడర్ లో చర్చ సాగుతోంది. నాగార్జునసాగర్ నియో జకవర్గంలో మాజీ మంత్రి జానారెడ్డితో కలిసి సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో కొనసాగుతున్న ఆయన అనుచరుడు జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డికి సైతం రాష్ట్ర కార్పొరేషన్లలో కీలక పదవి ఖాయమైందని చెబుతున్నారు. అయితే సామాజిక, జిల్లాల సమీకరణాల్లో మొదటి విడతలో ఆయనకు ఛాన్స్ దక్కలేదని, ఈ దఫా ఖాయమంటున్నారు.

నామినేటెడ్‌లో ఛాన్స్ దక్కింది కొందరికే..

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీసీ సీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అద్దంకి దయాకర్‌కు, నల్లగొండ డీసీ సీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్‌కు ఎమ్మెల్సీ పదవులు దక్కాయి. పార్లమెంటు ఎన్నికలకు ముందే తొలిదశలో జరిగిన రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్ల నియామకాల్లో ఉమ్మడి జిల్లా నుంచి రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌గా పటేల్ రమేషరెడ్డి (సూర్యాపేట), మహి ళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా బంద్రు శోభారాణి (ఆలేరు), రాష్ట్ర దివ్యాంగుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా ముత్తినేని వీర య్య (హుజూర్‌నగర్) నియమితులయ్యారు. వ్యవసాయ కమిషన్ సభ్యుడిగా సూర్యాపేట డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్య చైర్మన్‌గా గుత్తా అమిత్‌రెడ్డి నియమితులయ్యారు.

గాడ్‌ఫాదర్లపై ఒత్తిడి తెస్తున్న ఆశావహులు..

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కాలం గడిచింది. స్థాని క సంస్థల ఎన్నికలూ లేకపోవడంతో ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు మినహా ఇతర నాయకులెవ్వరికీ ప్రొటోకాల్ సైతం వర్తించకపోవడంతో అధికారిక కార్యక్రమాల నిర్వహణ, అధికారులతో సమీక్షల్లో సైతం స్థానిక నాయకత్వానికి ప్రాతినిధ్యం లేకుండాపోయింది. పార్టీ పదేళ్ల పాటు అధికారానికి దూరంగా ఉన్న సందర్భంలో బరిగీసి కొట్లాడిన వారికి నామినేటెడ్ పదవులిచ్చే కార్యక్రమం తరచూ వాయిదా పడతూ వచ్చింది. దీంతో తమ సంగతేంటని, నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న నాయకులు గాడ్‌ఫాదర్లపై ఒత్తిడి తెస్తున్నారు. తాజాగా, నామినేటెడ్ పదవులు భర్తీ చేయాలని నిర్ణయించడంతో జిల్లాలో ఆశావహులు మళ్లీ ప్రయత్నాలు ప్రారంభించారు.

అవకాశం దక్కేదెవరికో?

ఉమ్మడి జిల్లా నుంచి నామినేటెడ్ పదవుల ను ఆశిస్తున్న నేతల్లో అదృష్టం ఎవరిని వరిస్తుందోననే అసక్తి సర్వత్రా నెలకొంది. మాజీ ఎమ్మెల్యేలు మొదలు కీలకమైన ద్వితీయశ్రేణి నేతలం తా నామినేటెడ్ పదవులు ఆశిస్తున్నారు. కీలకమైన యాదగిరిగుట్ట దేవస్థానం ధర్మకర్తల మం డలి చైర్మన్, బోర్డు సభ్యుల పదవులతో పాటు, రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవులు, జిల్లా స్థాయిల్లో ఉండే గ్రంథాలయ సంస్థ చైర్మన్లు, మహిళా ఆర్గనైజర్ పదవులు, దేవాలయాల కమిటీల చైర్మన్ పదవులు, అర్బన్ డెవలప్‌మెంట్ అ?థారిటీల చైర్మన్ పదవులు, మార్కెట్ కమిటీ చైర్మన్ల వంటి పదవులను ఆశించే నాయకులంతా మంత్రులు, ఎమ్మెల్యేలపై ఒత్తిడి తెస్తున్న పరిస్థితి నెలకొంది. మాజీ ఎమ్మెల్యేలు వేనేపల్లి చందర్‌రావు, డాక్టర్ కుదుదుల నగేశ్ కీలకమైన పదవి వస్తుందనే విశ్వాసంలో ఉన్నారు. కీలకమైన యాదాద్రి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ పదవి దక్కించుకోవడానికి ఉమ్మడి జిల్లా నేతలతో పాటు, ఇతర జిల్లాల నేతలూ, పారిశ్రామికవేత్తలూ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఈ పదవిని యాదాద్రి జిల్లాకు చెందిన నేతలకే ఇవ్వాలని స్థానిక నేతలు సీఎం, మంత్రుల వద్ద డిమాండ్ చేస్తుండడంతో దీనిపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఫ నకిరేకల్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో టిక్కెట్ ఆశించి భంగపడ్డ పీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్యకు సైతం రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవి ఖాయమని తెలుస్తోంది. మరోవైపు దైద రవీందర్, అన్నెపర్తి జ్ఞానసుందర్ కూడా కార్పొరేషన్ పదవులకోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. భారత్ జోడో యాత్రలో రాహుల్‌గాంధీతో కలిసి పాదయాత్రలో పాల్గొన్న సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి జూలూరి ధనలక్ష్మి, నల్లగొండ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి మహిళా కోటాలో కార్పొరేషన్ పదవులు ఇవ్వాలని ముఖ్య నేతలను కోరుతున్నారు.

# ఉక్రెయిన్ కు అమెరికా భారీగా ఆయుధ సాయం..!

ఢిల్లీ: రష్యా దాడులతో సతమతమవుతున్న ఉక్రెయిన్‌కు అండగా నిలుస్తూ అమెరికా మరో భారీ సైనిక సాయాన్ని ప్రకటించింది. కీవ్ గగనతల రక్షణ వ్యవస్థను పటిష్ఠం చేసే లక్ష్యంతో 3,350కి పైగా అత్యాధునిక ఎక్స్‌టెండెడ్ రేంజ్ అటాక్ మ్యూనిషన్ క్షిపణులను సరఫరా చేసేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆమోదం తెలిపారు. అయితే, ఈ శక్తిమంతమైన ఆయుధాలను రష్యా భూభాగంపై ప్రయోగించాలంటే ఉక్రెయిన్ తప్పనిసరిగా పెంటగాన్ అనుమతి తీసుకోవాలనే కీలక షరతు విధించారు. ఈ ఆయుధాల కొనుగోలుకు అవసరమైన నిధులను యూరోపియన్ దేశాలు సమకూరుస్తుండగా, రాబోయే ఆరు వారాల్లో క్షిపణులు ఉక్రెయిన్‌కు చేరనున్నాయి. 240 నుంచి 450 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం ఈ %జు=ూవీ% క్షిపణులకు ఉంది. అయితే, వీటి వినియోగంపై అమెరికా నియంత్రణ ఉంచడం గమనార్హం. ఇప్పటికే రష్యాలోని లక్ష్యాలపై దాడి చేయడానికి అమెరికా అందించిన లాంగ్-రేంజ్ ఆర్మీ టాక్టికల్ మిస్సైల్ సిస్టమ్స్ వాడకాన్ని పెంటగాన్ నిరోధిస్తోందని, ఇది కీవ్ ప్రతిదాడుల సామర్థ్యాన్ని పరిమితం చేస్తోందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. తాజా సాయంలో భాగంగా అమెరికా మొత్తం 32.2 కోట్ల డాలర్ల ప్యాకేజీని ప్రకటించింది. ఇందులో 17.2 కోట్ల డాలర్లను ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే క్షిపణి వ్యవస్థల కోసం, మరో 15 కోట్ల డాలర్లను ఆర్మర్డ్ వాహనాల నిర్వహణ కోసం కేటాయించనున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఇటీవల ఉక్రెయిన్‌పై రష్యా దాడులు మళ్లీ తీవ్రతరం కావడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు

### గగన్ యాన్ మిషన్ లో కీలక ముందడుగు...
# ఇస్రో ఎయిర్ డ్రాప్ టెస్టు విజయవంతం

ఢిల్లీ: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్ దిశగా మరో కీలక మైలురాయిని అధిగమించింది. మానవసహిత అంతరిక్ష యాత్రలో వ్యోమగాముల భద్రతకు అత్యంత ముఖ్యమైన పారాచూట్ వ్యవస్థ పనితీరును పరీక్షించేందుకు చేపట్టిన "ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డ్రాప్ టెస్ట్ (ఐఏడీటీ-01)"ను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఇస్రో ప్రకటించింది. ఈ ప్రయోగం గగన్‌యాన్ మిషన్ విజయానికి చాలా కీలకమైనదిగా శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అంతరిక్షం నుంచి భూమికి తిరిగి వచ్చే క్రమంలో వ్యోమగాములు ఉండే మాడ్యూల్ వేగాన్ని నియంత్రించి, దానిని సురక్షితంగా దించడం కోసం ఈ పారాచూట్ వ్యవస్థను ఉపయోగిస్తారు. ఈ వ్యవస్థ మొదటి నుంచి చివరి వరకు ఎలా పనిచేస్తుందో సమగ్రంగా నిరూపించేందుకే ఈ తాజా పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్ష ద్వారా పారాచూట్ వ్యవస్థ పనితీరును విజయవంతంగా ప్రదర్శించినట్లు ఇస్రో వర్గాలు తెలిపాయి. ఈ కీలక ప్రయోగం కేవలం ఇస్రో ఒక్కటే కాకుండా, దేశంలోని పలు ప్రముఖ రక్షణ, పరిశోధనా సంస్థల సమష్టి కృషితో సాధ్యమైంది. భారత వైమానిక దళం , డీఆర్‌డీఓ, భారత నౌకాదళం, ఇండియన్ కోస్ట్ గార్డ్ ఈ పరీక్షలో ఇస్రోతో కలిసి పాలుపంచుకున్నాయి. ఈ సంస్థలన్నీ సమన్వయంతో పనిచేసి ఈ క్లిష్టమైన ప్రయోగాన్ని విజయవంతం చేశాయి. గగన్‌యాన్ మిషన్ ద్వారా వ్యోమగాములను సురక్షితంగా అంతరిక్షంలోకి పంపి, తిరిగి భూమికి తీసుకురావడమే లక్ష్యంగా ఇస్రో ముందుకు సాగుతోంది. ఈ ప్రయోగ విజయం ఆ లక్ష్య సాధనలో ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుంది.

# భారత్ లో పర్యటించనున్న జెలెన్ స్కీ

ఢిల్లీ: ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్ స్కీ త్వరలో భారత్ లో పర్యటించనున్నట్లు సమాచారం. ఇరు దేశాల మధ్య సంబంధాలను మెరుగు పర్చుకోవడమే ఈ పర్యటన ఉద్దేశమని ఉక్రెయిన్ రాయబారి ఒలెక్సాండర్ పోలిష్ చుక్ తెలిపారు. జెలెన్ స్కీ పర్యటనకు సంబంధించి తేదీలను ఖరారు చేయడంపై కసరత్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గతేడాది ఆగస్టులో కీవ్ ను సందర్శించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీని భారత్ కు ఆహ్వానించారు. ఉక్రెయిన్‌లో శాంతి కోసం ప్రధాని మోదీ ఒత్తిడి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పలు సందర్భాల్లో ఉక్రెయిన్, రష్యా మధ్య శాంతి కోసం వాదిస్తూ "ఇది యుద్ధ యుగం కాదు" అని నొక్కి చెప్పారు. పుతిన్, జెలెన్ స్కీలతో టెలిఫోన్ సంభాషణలు జరిపారు. భారతదేశం రెండు దేశాల మధ్య శాంతిని కోరుకుంటుందని వెల్లడించారు. మరోవైపు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా ఈ ఏడాది చివరలో భారత్ కు రానున్నారు.

# సురవరం సుధాకర్ రెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచేలా కేబినెట్ లో నిర్ణయం తీసుకుంటాం: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. సిద్ధాంతం కోసం జీవితాంతం పనిచేసిన ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా మంత్రివర్గంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా సీఎం ప్రకటించారు. నిరుపేదలు, బహుజనుల పక్షాన నిలిచిన గొప్ప నేతను కోల్పోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్‌లో ఉంచిన సురవరం సుధాకర్ రెడ్డి పార్థివదేహాన్ని ముఖ్యమంత్రి సందర్శించి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న సీపీఐ జాతీయ నాయకులు డి. రాజా, కె. నారాయణ, కూనంనేని సాంబశివరావు, అజీజ్ పాషాతో మాట్లాడి సురవరం గారితో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "సుధాకర్ రెడ్డి గారు విద్యార్థి దశ నుంచి జాతీయ రాజకీయాల వరకు ఒకే సిద్ధాంతంతో, నిరాడంబరంగా జీవించారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసినా ఏనాడూ అహంకారం దరిచేరనీయలేదు. పాలమూరు బిడ్డగా బూర్గుల, జైపాల్ రెడ్డిల కోవలో ఆయన జిల్లాకు ఎంతో పేరు తెచ్చారు," అని కొనియాడారు. సురవరం ప్రతాప రెడ్డి పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టాలని గతంలో సుధాకర్ రెడ్డి కోరగానే తక్షణమే అమలు చేశామని సీఎం గుర్తుచేశారు. "విలువలతో కూడిన నాయకులను గౌరవించుకోవడంలో మా ప్రభుత్వం ముందుంటుంది. కొండా లక్ష్మణ్ బాపూజీ, చాకలి ఐలమ్మ, గద్దర్, జైపాల్ రెడ్డిల పేర్లను చిరస్థాయిగా నిలిపాం. అదే విధంగా సుధాకర్ రెడ్డి గారిని కూడా శాశ్వతంగా గుర్తుంచుకునేలా సముచిత నిర్ణయం తీసుకుంటాం," అని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా తన సంతాప సందేశాన్ని పంపినట్లు సీఎం తెలిపారు.

# ఓట్ల తారుమారుకు మోదీ యత్నం

అరారియా, : ఓటర్ల జాబితాలను తారుమారు చేసేందుకు ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. బిహార్లో జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్) ద్వారా పేదల ఓట్లు దొంగిలించాలని ఆయన అనుకుంటున్నారని విమర్శించారు. చిన్న పిల్లలు సైతం 'ఓట్ల దొంగా.. గద్దె దిగు' అంటున్నారని.. ఈసీ వారితో మాట్లాడాలని సూచించారు. ఆయన చేపట్టిన 'ఓటర్ అధికార యాత్ర' ఆదివారం అరారియా చేరుకుంది.ఓటర్ అధికార యాత్ర సందర్భంగా రాహుల్, తేజస్వి బుల్లెట్‌పై కాసేపు ప్రయాణించారు. ఈ సందర్భంగా ఓ వ్యక్తి భద్రతావలయాన్ని ఛేదించుకుని వచ్చి రాహుల్ ఎడమ భుజంపై ముద్దుపెట్టాడు. వెంటనే భద్రతాసిబ్బంది అతడిని కొట్టి సెక్యూరిటీ జోన్‌కు దూరంగా తీసుకెళ్లి వదిలిపెట్టారు. ఇదిలా ఉండగా, బిహార్లో ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా చేపట్టిన ఓటర్ల డాక్యుమెంట్ల తనిఖీ ముమ్మరంగా సాగుతోందని ఎన్నికల కమిషన్ వెల్లడించింది. ఇప్పటివరకు 98.2 శాతం మంది డాక్యుమెంట్లు సమర్పించారని తెలిపింది. ధ్రువపత్రాలకు ఇంకా 8రోజుల సమయం మాత్రమే ఉందని పేర్కొంది.

### 20 ఏళ్ల తరువాత ఓయూకు సీఎం...
### సమస్యల పరిష్కారంపై విద్యార్థుల ఆశలు

హైదరాబాద్: తెలంగాణ ఉద్యమాలకు ఊపిరిపోసిన ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలోకి సుమారు రెండు దశాబ్దాల సుదీర్ఘ విరామం తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి అడుగుపెట్టనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సోమవారం (25న) ఓయూను సందర్శించి, రాష్ట్ర విద్యారంగంలో చేపట్టనున్న సంస్కరణలపై కీలక ప్రసంగం చేయనున్నారు. ఈ చారిత్రక పర్యటన నేపథ్యంలో, ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యల పరిష్కారంపై విద్యార్థులు గంపెడాశలు పెట్టుకున్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తమ గోడును వినిపించేందుకు సిద్ధమవుతున్నారు. యూనివర్సిటీలో అధ్యాపక, అధ్యాపకేతర పోస్టుల భర్తీ జరిగి దశాబ్దాలు గడుస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒక్క పోస్టును కూడా భర్తీ చేయకపోవడంతో వర్సిటీ అకడమిక్ పరంగా తీవ్రంగా దెబ్బతింటోంది. అధికారిక లెక్కల ప్రకారమే దాదాపు 1,400 టీచింగ్ పోస్టులకు గాను వెయ్యికి పైగా ఖాళీగా ఉన్నాయి. 2,300 నాన్-టీచింగ్ పోస్టులు కూడా భర్తీకి నోచుకోలేదు. పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే ఇంజనీరింగ్ విభాగంలో ఒక్క శాశ్వత ప్రొఫెసర్ కూడా లేరని, కాంట్రాక్టు, గెస్ట్ లెక్చరర్లతోనే నెట్టుకొస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉర్దూ విభాగంలో 19 మందికి గాను నలుగురు, సైకాలజీ, ఫిలాసఫీ విభాగాల్లో కేవలం ఇద్దరేసి ప్రొఫెసర్లు ఉండటం గమనార్హం. మరోవైపు, వందల ఎకరాల వర్సిటీ భూములు అన్యాక్రాంతం కావడం మరో పెద్ద సమస్యగా మారింది. నిజాం హయాంలో 2,200 ఎకరాలతో ఏర్పాటైన వర్సిటీ భూమి, ప్రభుత్వ రికార్డుల ప్రకారం 1950 నాటికి 1,627 ఎకరాలకు పరిమితమైంది. ప్రస్తుతం 251 ఎకరాలకు పైగా భూమి వివాదాల్లో ఉంది. కోర్టు విచారణలో సరైన పత్రాలు సమర్పించడంలో వర్సిటీ అధికారులు విఫలమవుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వెంటనే భూసర్వే చేసి, హద్దులు నిర్ణయించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. వీటితో పాటు, ప్రజాస్వామ్యానికి వేదికగా నిలిచిన విద్యార్థి సంఘం ఎన్నికలను పునరుద్ధరించాలని విద్యార్థులు కోరుతున్నారు. ఓయూ నుంచి ఎదిగిన ఎందరో నేతలు రాష్ట్ర రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారని గుర్తుచేస్తూ, ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సీఎం పర్యటన ఈ సమస్యలన్నింటికీ ఒక పరిష్కారం చూపుతుందనే ఆశాభావంతో విద్యార్థి లోకం ఎదురుచూస్తోంది.

# బాలకృష్ణకు అరుదైన అంతర్జాతీయ గౌరవం..

ఈ మైలురాయిని చేరుకుని, ఈ గౌరవాన్ని పొందిన తొలి భారతీయ నటుడిగా బాలకృష్ణ చరిత్ర సృష్టించారు. యాభై ఏళ్ల పాటు హీరోగా కొనసాగడం అనేది భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అరుదైన విషయం. ఈ విశేషమైన ఘనతను గుర్తించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ, బాలకృష్ణ సినీ ప్రయాణాన్ని ప్రశంసిస్తూ ఈ పురస్కారాన్ని ప్రకటించినట్లు తెలుస్తోంది. ఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని ఆగస్టు 30వ తేదీన హైదరాబాద్‌లో ఒక భారీ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ వేడుకలో బాలకృష్ణకు అధికారికంగా పురస్కారాన్ని అందజేయనున్నారు. ఈ వార్త తెలియగానే ఆయన అభిమానులు సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు ఎర్ర జెండా వదలని గొప్ప నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ).నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు ఎర్రజెండా వదలని గొప్ప నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి అని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఆదివారంహిమాయత్ నగర్ లోని సీపీఐ పార్టీ కార్యాలయం ( ముగ్ధుమ్ భవన్) లో, సిపిఐ జాతీయ నేత సురవరం సుధాకర్ రెడ్డి పార్థీవదేహానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగాగుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి తో నాకు అత్యంత సన్నిహిత సంబంధం ఉంది అన్నారు.ఆయన అనునిత్యం ప్రజల అభ్యున్నతికి కృషి చేశారు అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు ఎర్రజెండా వదలని గొప్ప నాయకుడు అన్నారు.ఆయన నేను , ఒకరిపైన ఒకరం పోటీ చేసుకున్న మంచి మిత్రులం అన్నారు.చాలా సందర్భాల్లో ఆయన నాకు ప్రజల సమస్యలను వివరించే వారు అన్నారు.సురవరం సుధాకర్ రెడ్డి మరణం చాలా బాధాకరం , వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాను .

## కామ్రేడ్ యానాల మల్లారెడ్డి స్ఫూర్తితో అఖిల భారత రైతు-కూలీ సంఘం లో చేరండి

ఏ.ఐ.కే.ఎం.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి వెంకటేశం పిలుపు.



లోకల్ గైడ్ :అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఏ.ఐ.కే.ఎం.ఎస్) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శాలిగౌరారం మండలం ఇటుకలపాడు గ్రామంలో ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి వెంకటేశం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.ఐ.కే.ఎం.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి వెంకటేశం మాట్లాడుతూ... కామ్రేడ్ యానాల మల్లారెడ్డి స్థాపించిన రైతు-కూలి సంఘం నేడు రాష్ట్రానికే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా విస్తరించి బలమైన రైతు- కూలీ ఉద్యమాలను అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ.ఐ.కే.ఎం.ఎస్) నిర్మించిందని, దున్నే వానికే భూమి ప్రాతిపాదికన ఉద్యమించి లక్షలాది ఎకరాలను పేద ప్రజలకు పంచి



పెట్టిందని, ఊరూరా జీతగాళ్ల సమ్మె, కూలి రేట్ల పెంపు కోసం రైతు, కూలీలను ఏకతాటిపై కదిలించిందని అన్నారు, భూస్వాముల, దొరల, దళారుల దోపిడీని ఎండగట్టిందనీ, నిల్వ నీడలేని అభాగ్యులందరికో అండగా నిలిచిందనీ అన్నారు. నాటి సారా వ్యతిరేక పోరాటం నుండి నేటి ఢిల్లీ రైతాంగ ఉద్యమం వరకు అఖిల భారత రైతు- కూలీ సంఘం అవిశ్రాంతంగా ఉద్యమిస్తూనే ఉందని. దోపిడి పీడన అసమానతలతో కూడిన వ్యవస్థ రద్దు కోసం ఏఐకేఎంఎస్ పోరాడుతుందని. ఈ సంస్థలో మరింత మంది రైతు, కూలీలు ఏకమై బలమైన రైతు, కూలీ ఉద్యమాలను నిర్మాణం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదనీ అన్నారు. కాబట్టి పేద, బడుగు, బలహీన వర్గాల రైతు కూలీలందరూ ఏఐకేఎంఎస్ లో చేరి సభ్యత్వం తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. రైతు, కూలి ఉద్యమానికి బలమైన చేయూత నివ్వాలని, కలిసి రైతు కూలి సమస్యలపై ఉద్య మించాలని అన్నారు. రైతు కూలి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కామ్రేడ్ యానాల మల్లారెడ్డి అందించిన పోరాట స్ఫూర్తితో బలమైన పోరాటాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. నేడు పాలకవర్గాలు రైతు, కూలీలను అనేక ప్రలోభాలకు గురిచేసి రైతు కూలీ ఉద్యమాలను నిర్వీర్యం చేస్తున్నారని, ఈ విధానాలను రైతు, కూలీలు ఎండగట్టాలని పిలుపునిచ్చారు. పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కరించుకుంటామని, గత చరిత్ర దానికి నిదర్శనమని ఆయన అన్నారు. ఈ ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు అంబటి నరసయ్య, చింతల ప్రభాకర్, బొంబాయి ఎంకన్న, వల్దాసు పెద్ద వెంకటయ్య, నరసయ్య, మరియమ్మ, భద్రమ్మ, రేణుక, పాపమ్మ, స్వప్న, సాగర్, పవన్ తదితరులు పాల్గొన్నారు

## వామపక్ష భావాలతో ప్రజల పక్షాన నిలిచిన గొప్ప నేత సురవరం సుధాకర్ రెడ్డి

పాలమూరు గడ్డ నుంచి దేశ రాజకీయాలలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నేత సురవరం సుధాకర్ రెడ్డి మరణం దేశ రాజకీయాలకు తీరనిలోటు ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాం మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )వామపక్ష భావాలతో పేద ప్రజల పక్షాన నుంచి, వారి బాగుకోసం పనిచేసిన గొప్ప నేత సురవరం సుధాకర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అభిప్రాయపడ్డారు. పాలమూరు జిల్లాకు చెందిన సురవరం సుధాకర్ రెడ్డి మొదటినుంచి వామపక్ష భావాలతో ప్రజల పక్షాన నిలిచారని, అఖిల భారత విద్యార్థి పరిషత్ ద్వారా పేద విద్యార్థుల కోసం పని చేశారని గుర్తు చేశారు. రెండు పర్యాయాలు ఎంపీగా, సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శిగా విధులు నిర్వహించి దేశ రాజకీయాలలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని చెప్పారు. ఆయన మృతి దేశ రాజకీయాలకు తీరనిలోటని, మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

## రుచికరమైన ఆహారాన్ని అందించాలి షాదనగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణంలో మహబూబ్నగర్ రోడ్ లో బగారాబువ్వ కోడికూర రెస్టారెంట్ ను ప్రారంభించన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్, అనంతరం నిర్వహకులుసుజిత్ రెడ్డి, వినిత్ రెడ్డి ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ను సన్మానించారు, ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఖాజా పాషా, ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి, కట్ట వెంకటేష్ గౌడ్, నేతలు భవనం సంజీవ రెడ్డి,పెంటయ్య అంనతయ్య, చిలకమర్రి నర్సింలు నర్సింలు,లింగారెడ్డి గూడ అశోక్,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో విధ్యార్థులకు నాణ్యమైన భోజనం..

కష్టంగా కాకుండా , ఇష్టంగా చదివితే

విజయం సాధించవచ్చు.. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం .





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్) విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివితే విజయం సాధించవచ్చు అని నగరిక శాసనసభలు వీరేశం అన్నారు.ఆదివారం కట్టంగూర్ మండలం ఆయిటిపాముల గ్రామంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలో రూ. 120.00 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న భోజనశాల వంటశాల భవనము నిర్మాణం పనులకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు.వంటగదిలో విధ్యార్థులకు అందిస్తున్న భోజనం ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ఈ పాఠశాల ప్రారంభం కావడం జరిగింది అన్నారు. గ్రౌండ్, ప్రహరి గోడ పెంచి నిర్మాణం పూర్తి చేస్తాం అన్నారు.ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచడం జరిగింది అన్నారు .విద్యారంగంలో నకిరేకల్ నియోజకవర్గంని అన్ని విధాలుగా ముందుకు తీసుకపోతున్నాం అన్నారు .

## వామపక్షాలకు దొరికిన వరం సురవరం సుధాకర్ రెడ్డి

**అస్తమించిన ఎర్ర సూర్యుడు జోహార్ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి కీ**

**సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీను ఆధ్వర్యంలో షాద్నగర్ నియోజకవర్గ ముఖ్య కదలిలో**

**సురవరం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సీపీఐ నాయకులు**



( లోకల్ గైడ్ షాద్ నగర్ )శ్రీను మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి తన జీవితం కమ్యూనిస్ట్ పార్టీ ఉద్యమానికి అంకితం అంటూ తాను కార్మికుల , కర్షకుల పేదల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూ వారి హక్కులను సాధించడానికి అనేక ఉద్యమ మార్గాలను చూపించినటువంటి మహోన్నతంమైనా వ్యక్తి కాంగ్రెస్ సురవరం సుధాకర్ రెడ్డి గారు కొన్ని దశాబ్దాలు సీపీఐ పార్టీ తెలంగాణ రాష్ట్రం తో పాటు భారతదేశ వ్యాప్తంగా కమ్యూనిస్ట్ పార్టీ బలోపేతానికి ఆహర్నిషలు కృషి చేసిన గొప్ప వ్యక్తి సురవరం ఇలాంటి గొప్ప వ్యక్తి ని కోలుపోయాం అంటే కమ్యూనిస్ట్ పార్టీకి తీరని లోటు వారి ఆశయ సాధనలో మేము అందరం కంకణ బద్దలై ఉద్యమ పోరాటలు నిర్వహిస్తామని వారు మాట్లాడారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ షాద్నగర్ నాయకు కోరారు .విద్యార్థి దశ నుంచి పార్టీ త్యాగ యాత్రలో, అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతర పోరాటం సాగించారు ఎర్ర జెండా పట్ల మీ నిబద్ధత, ధైర్యం, క్రమశిక్షణ తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి అన్నారు మీకున్న ఆలోచనలూ, మార్గదర్శకత్వం ఎప్పటికీ మాతోనే ఉంటాయి అని చెప్పారు ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు బుద్దుల జంగయ్య నర్సింహ రెడ్డి మండల కార్యదర్శులు గడ్డం గంజయ్య గోవింద్ నాయక్ లింగం నాయక్ రమేష్ రవి నర్సింహ ఏఐ ఎస్ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాశ్ నాయక్ సాయి తదితరులు పాల్గొన్నారూ.

## ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించడంలో పోటీపడాలి

ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి

తెలంగాణ భగారబువ్వ కోడికూర రెస్టారెంట్ ప్రారంభోత్సవం

ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) వ్యాపార రంగంలో పోటీ తత్వం తప్పనిసరిగా ఉంటుందని ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించడంలో పోటీ పడాలని తెలంగాణ భగారబువ్వ కోడికూర రెస్టారెంట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.షాద్ నగర్ పట్టణంలోని మహబూబ్ నగర్ రోడ్డు లో ఎస్బిఐ బ్యాంక్ పక్కన సుజిత్ రెడ్డి సుకుమార్ రెడ్డి,వినీత్ రెడ్డి,వరుణ్ రెడ్డి లు కలిసి నూతనంగా ఏర్పాటుచేసిన తెలంగాణ భగార బువ్వ కోడికూర రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ




నవీన్ రెడ్డి మాట్లాడుతూ రెస్టారెంట్ యాజమాన్యం ఎంచుకున్న తెలంగాణ భగార బువ్వ కోడికూర అనే పేరు భోజన ప్రియులను ఆకర్షించే విధంగా ఉందని దానికి అనుగుణంగా భోజన ప్రియులకు నాణ్యమైన రుచికరమైన ఆహారము అందించి ఈ రంగంలో విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ నంద కిషోర్,ఈశ్వర్ రాజు,షాద్ నగర్ బీఆర్ఎస్ టౌన్ యువత అధ్యక్షులు లంకల రాఘవేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి,నాయకులు నక్కల వెంకటేష్, రాజారెడ్డి,దినేష్ సాగర్, యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో కలిసి సమస్యల పరిష్కారం గురించి

-పర్యటించిన కార్పొరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్‌నగర్ బి బ్లాక్‌లో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో కలిసి కార్పొరేటర్ హమీద్ పటేల్ పర్యటించారు. కాలనీ వాసులు కాలనీలోని అంతర్గత డ్రైనేజీ, ఓపెన్ నాలా వంటి సమస్యలపై ఫిర్యాదు చేయగా, కార్పొరేటర్ వెంటనే అధికారులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కొన్ని నాలాల్లో పేరుకుపోయిన చెత్త, మట్టిని ఆధునిక మెషినరీ సహాయంతో వెంటనే క్లియర్ చేయాలని జీహెచ్‌ఎంసీ అధికారులకు ఆదేశించారు.పోచమ్మగుడి వెనుక కొత్త డ్రెయిన్ బాక్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి, త్వరితగతిన పనులు ప్రారంభించాలంటూ సూచించారు. అలాగే పాత అండర్‌గ్రౌండ్ డ్రైనేజీని మార్చి కొత్త డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇప్పటికే ఉన్న డ్రైనేజీలో పేరుకుపోయిన మట్టిని సిల్ట్ మెషిన్ సహాయంతో శుభ్రపరిచి, వెంటనే బయటకు తరలించాలంటూ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రేమ్‌నగర్ బి బ్లాక్ వాసులు తమ సమస్యలను వివరిస్తూ వినతిపత్రాన్ని కార్పొరేటర్ హమీద్ పటేల్, అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఈఈ కే.శిరీష, డీఈ ఆనంద్, వర్క్ ఇన్స్ పెక్టర్ రవి, వాటర్ మేనేజర్ సందీప్, ఇంచార్జ్ శ్రీకాంత్, సీనియర్ నాయకురాలు యన్.రూప రెడ్డి, డా.రమేష్, గొల్లెం యాదగిరి, గిరి గౌడ్, వెంకటేష్, వెంకట్ రెడ్డి, సత్తిబాబు, మల్లేష్ సంపత్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ ఎంక్లేవ్ లో ఉచిత మెగా వైద్య శిబిరం

-కన్వీనర్ తాడిపోయిన..రామస్వామి యాదవ్




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): చందానగర్ అన్నపూర్ణ ఎంక్లేవ్‌లో మెడికవర్ హాస్పిటల్స్ సహకారంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరంలో 90 మందికి వైద్య సేవలు అందించారు. డాక్టర్ మనోజ్ (జనరల్ ఫిజిషియన్), డాక్టర్ మల్లికార్జున్ (డెంటల్), డాక్టర్ అబ్దుల్ సాహిద్ (ఐ హాస్పిటల్) తదితరులు సేవలందించారు. ఎత్తు, బరువు, రక్తపోటు, షుగర్, కంటి, దంత, ఊపిరితిత్తుల పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యమే మహాభాగ్యం, వ్యాయామం, పౌష్టికాహారం అలవాటు చేసుకోవాలి. మద్యపానం, పొగాకు దూరంగా ఉండాలి అని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు ఫోలా కోటేశ్వరరావు గుప్తా, జైపాల్ రెడ్డి, అంతి రెడ్డి, సుధాకర్, రాజేష్, వాణి, అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, విష్ణు ప్రసాద్, హాస్పిటల్ ప్రతినిధి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## డా.దాశరథి రంగాచార్య జయంతి సందర్భంగా

-నివాళులర్పించిన.. దేవులపల్లి రమేష్



సిద్దిపేట, (లోకల్ గైడ్ ప్రతినిధి): నుంగనూర్ తెలంగాణ సాహిత్యంలో విశిష్ట స్థానం సంపాదించిన సాహితీ యోధుడు డా.దాశరథి రంగాచార్య. మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరులో జన్మించి, తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్నారు. ఉపాధ్యాయునిగా, గ్రంథాలయ నిర్వాహకునిగా, పురపాలక శాఖలోనూ సేవలందించారు. ఆయన రచనల్లో తెలంగాణ జనజీవనం, రైతాంగ పోరాటం ప్రతిబింబించాయి. చిల్లర దేవుళ్లు నవలకు రాష్ట్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించింది. జనపదం, మోదుగుపులు వంటి నవలలు సమాజాన్ని లోతుగా చూపించాయి. నాలుగు వేదాలు, ఉపని షత్తులు, రామాయణం, భారతం, భాగవతంలను తెలుగులో అందించారు.తెలుగు నవలలో పాత్రోచిత యాసకు శ్రీకారం చుట్టినవారు. ఆయన రచనలు పలు భాషల్లోకి అనువదించబడి, సినిమాలుగా కూడా వచ్చాయి. సాహిత్యంలో ఆయనను గద్య దాశరథిగా కీర్తిస్తారు.

## గౌని పద్మ కోటేష్ యాదవ్ తేజశ్రీ అన్న ప్రసన్న వేడుకలో పాల్గొన్న ఆశీర్వదించిన

టి జే యు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు పోతుల దిలీప్ యాదవ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ :మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లో రాజోలు గ్రామ వాస్తవ్యులు గౌని సందీప్ ఉషారాణి యాదవ్ కుమార్తె గౌని తేజ శ్రీ అన్నప్రాసన వేడుక కురవి మండలం లో వీరభద్ర స్వామి సత్రం ఫంక్షనాల్లో వేడుకలో పాల్గొన్న తెలంగాణ జర్నలిస్టు యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పోతుల దిలీప్ యాదవ్. మేకల నాగన్న యాదవ్ చెవుల వేంకన్న యాదవ్ మేకల మల్లయ్య యాదవ్ ఏరాబోయిన వీరన్న యాదవ్ కందిపాటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## మియాపూర్ టి.ఎన్.నగర్ యువతకు చారిత్రాత్మక రోజు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): వినాయక చవితి సందర్భంగా మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ అవిగ్నా యూత్ అసోసియేషన్ లోగోను ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో టిఎన్ నగర్ యువ సభ్యులు అధిక ఉత్సాహం, గర్వభావంతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ..అవిగ్నా యూత్ అసోసియేషన్ యువతలో ఐక్యత, సేవాస్ఫూర్తి, సమాజాభివృద్ధి పట్ల కట్టుబాటుకు కొత్త దశ అవుతుంది అని. యువతే సమాజానికి బలం, రాబోయే తరాలకు మార్గదర్శకులు కావాలి అని అన్నారు. అవిగ్నా యూత్ అసోసియేషన్, ఐక్యతలో శక్తి, యువతలో బలం, మియాపూర్ టి.ఎన్.నగర్ గర్వకారణం అని అన్నారు. ఈ మియాపూర్ టి.ఎన్.నగర్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను రాజకీయ పార్టీలు ఇచ్చేది కాదు

రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లను ఇవ్వాలి .

బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్).బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాజకీయ పార్టీలు ఇచ్చేవి కాదని ,రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లు ఇవ్వాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ఐతగోని జనార్దన్ గౌడ్ డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను రాజకీయ పార్టీలు ఇచ్చేది కాదు రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లను ఇవ్వాలి , లేకుంటే రాష్ట్రం అగ్నిగుండంగా మారుస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిస్తు ,బీసీల సత్తా ఏందో చూపిస్తాము అన్నారు . కల్లబొల్లి మాటలు చెప్పి బీసీలను మభ్య పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందనీ, బీసీలకు మోసం చేస్తే చూస్తూ ఊరుకోమని మా వాటా కోసం ,మేము ఎంతటి పోరాటానికైనా బిసి సమాజం సిద్ధంగా ఉందని తెలిపారు . బీసీ బిల్లుల అమలు విషయమై ప్రజా పోరాటంతో పాటు ,న్యాయపోరాటం కూడా చేయాల్సి ఉంది . రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన రెండు బీసీ బిల్లులు గవర్నర్ వద్ద పెండింగులో వున్నాయి. మూడు నెలలు గడిచిపోయింది. ఆ బిల్లులను వారు తిరస్కరించడం గాని ఆమోదించడం గాని చేయలేదు. గతంలో ఇదే మాదిరి తమిళనాడు ప్రభుత్వం బిల్లులను గవర్నర్ కు పంపినప్పుడు గవర్నర్ సుదీర్ఘకాలం పాటు పెండింగ్ లో పెట్టడం జరిగింది. ఈ విషయంలో తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు పోవడం జరిగింది. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం బిల్లు అంగీకరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ఈనెల 25వ తేదీన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆర్ కృష్ణన్న సత్యాగ్రహ దీక్ష హైదరాబాద్ కేంద్రంలో చేయడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు, ఉద్యోగస్తులు, మేధావులు, కవులు ,రచయితలు మాజీ జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, వార్డ్ మెంబర్లు రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ పెద్ద ఎత్తున హాజరై సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేసి బీసీల కు రావలసినటువంటి 42 శాతం రిజర్వేషన్లని సాధించుకునేంతవరకు పోరాటం కొనసాగించాలని కోరారు . ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు కొంపల్లి రామన్న గౌడ్ ,గద్దల మధు ,దన్నంపల్లి హరీష్ ,కాడ శివ, కీసర నరేష్ ,మొగిలిచర్ల నిరంజన్ తదితరులు పాల్గొన్నారు

## యూరియాను సకాలంలో రైతు లకు అందించడంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విఫలం.

### యూరియా కొరత పైన ఈనెల 26 న జిల్లా అగ్రికల్చర్ ఆఫీసు ముందు సిపిఎం ధర్నా...సిపిఎం మండల కార్యదర్శి నలపరాజు సైదులు పిలుపు.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్).తెలంగాణ రాష్ట్రంలో రైతాంగానికి సరిపడా యూరియాను సరఫరా చేయడంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం గోరంగా విఫలమైందని సిపిఎం మండల కార్యదర్శి నలపరాజు సైదులు విమర్శించారు. ఆదివారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్ లో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొండా వెంకన్న,బొల్లు రవీందర్ కుమార్ లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చిందని దీనివల్ల రాష్ట్రంలో రైతాంగం రోడ్లమీదకి వచ్చి క్యూ లైన్ లో నిలబడి తీవ్రమైన ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం యూరియా కోసం బారులు తీరుతున్నారని అనేకమంది అస్వస్థత గురై గాయాల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.నిత్యం పెట్టుబడిదారులకు ఊడిగం చేసే నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగం పట్ల ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తమకేమీ పట్టనట్లుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి యూరియా కోసం లైన్ కట్టేది రైతులే కాదు వాళ్ళు పనికిరాని వాళ్ళు, రోడ్లమీద తిరిగేవాళ్లు అని నీశిగ్గు గా మాట్లాడుతూ రైతన్నలను అపాస్యం చేసాడని ఆవేదన వ్యక్తం చేసారు. మరో పక్క మన జిల్లా కలెక్టర్ యూరియా కొరతే లేదు అని ప్రకటనలు చేయడం మాను కోవాలని హితావు పలికారు.జిల్లాలో యూరియా కొరత వున్నది అని నిరూపిస్తే ఉద్యోగానికి రాజీనామా చేస్తారా అని సవాల్ విసిరారు. మీ అగ్రికల్చర్ అధికారులను అడగండి చెప్తారు యూరియా ఎంత అవసరం ఉందో లేదో రైతులకు అని, సాక్షాత్తు జిల్లా కలెక్టర్ తప్పుడు ప్రకటనలు చేయడం సరికాదు అని విమర్శించారు. ఫర్టిలైజర్స్ డీలర్స్ కూడా యూరియాను బ్లాక్ చేస్తున్నట్టుగా,యూరియా కావాలంటే ఇంకా కొన్ని మందులు ముడిపెట్టి రైతులను ఇబ్బందులు పెడుతున్నట్టు వార్తలు వస్తున్నాయని ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. యూరియా సమస్య పరిష్కారానికి ఈనెల 26న సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా అగ్రికల్చర్ ఆఫీసుముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామని ఈ పోరాటంలో రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

## కొందుర్గ్ కుంగ్ పూ విద్యార్థుల ప్రతిభ ఇంటర్నేషనల్ కుంగ్ ఫు లో గెలుపొందిన విద్యార్థులు

### అభినందించిన కొందుర్గ్ మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) హైదరాబాద్ యూసుఫ్ గూడా కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో బ్రూస్లీ జెట్ జిత్కొండో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఆల్ స్టైల్ కుంగ్ ఫు అండ్ కరాటే ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ టోర్నమెంట్లో కొందుర్గు న్యూ మాన్క్స్ కుంపు విద్యార్థులు ప్రతిభ చాటారు. అమ్మాయిల కటాస్ అండర్ 12 స,ల కటాస్ విభాగంలో ఎదిర అనుసుయ గోల్డ్ మెడల్ ,అబ్బాయిల 12 సం,ల కటాస్ విభాగంలో హర్షవర్ధన్ గౌడ్ గోల్డ్ మెడల్ సాధించారు.అలాగే 14 సం,ల అమ్మాయిల కుమితి విభాగంలో ఎండి నహీద్ గోల్డ్ మెడల్ ,16 సం, ల కుమితి విభాగంలో చాట్ల సాయి తేజ గోల్డ్ మెడల్ సాధించారూ. 8 సం,ల అబ్బాయిల విభాగంలో ఎండి ముజీబ్ బ్రౌన్స్ మెడల్ సాధించరాని మాస్టర్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.పతకాలు సాధించిన విద్యార్థి విద్యార్థులకు న్యూ మాంక్స్ కుంగ్ పూ జిల్లా ప్రెసిడెంట్ మరియు కొందుర్గు మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ మరియు తెలంగాణ చీఫ్ ఇన్స్ట్రక్టర్ నక్క బాలరాజు అభినందించారు.న్యూ మాంక్స్ కుంగ్ పూ తెలంగాణ అసిస్టెంట్ ఇన్స్ట్రక్ట మరియు రంగారెడ్డి జిల్లా ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ప్రెసిడెంట్ జిల్లెల్ల రమేష్ మాస్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.



## పెద్దవంగర మండలం లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ :పాలకుర్తి నియోజకవర్గంపెద్దవంగర మండలం అవుతాపురం గ్రామం లో జరిగిన సభలో బీఆర్ఎస్ లోకి "200మంది"తో చేరిన అవుతాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ సలిదండి మంజుల సుధాకర్ , ముఖ్య నేతలు, యూత్ నాయకులు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కాంగ్రెస్ పార్టీ దొంగ 420 హామీల పేరుతో ప్రజలను మోసం చేసి ప్రభుత్వం లోకి వచ్చారు- బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా- రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లో ప్రజలు లేరు- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి.. ఇరవై ఏండ్ల అభివృద్ధి వెనక్కు పోయింది- దొంగ హామీలతో రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాడు- కాంగ్రెస్ హయాంలో యూరియాకు కొరత - యూరియా కోసం రైతులు అరిగోస పడుతున్నారు- లిరైతులకు రైతు బంధు, రైతు భీమా ఇచ్చిన మహాత్ముడు కేసీఆర్.అనంతరం.....!!పెద్దవంగర మండల పార్టీ ఆధ్వర్యంలో..! అవుతాపురం గ్రామం కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ సలిదండి మంజుల సుధాకర్ మరియు పార్టీ ముఖ్య నేతలు, యూత్ నాయకులు సుమారుగా 200 మంది బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు.! మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారుఈ కార్యక్రమంలో పెద్దవంగర మండలం నుండి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూత్ %డ% సోషల్ మీడియా నాయకులు భారీ సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.



## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సంగారెడ్డిలోకల్ గైడ్ : సంగారెడ్డి జిల్లా,సదాశివపేట మండలం వెల్టూర్ గ్రామానికి చేసిందిన అల్మాన్ సరిహ కు మెరుగైన వైద్యం రూ.2,00,000 రెండు లక్షల రూపాయల విలువగల ఎల్ ఓ సి నీ సంగారెడ్డి శాసనసభ్యుల చింతా ప్రభాకర్ మజూరు చేయించి ,ఆదివారం సదాశివపేట లో కుటుంబ సభ్యులకు అందజేశారు.నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో సదాశివపేట మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, శ్రీహరి , రామప్ప తదితరులు ఉన్నారు.

## భాజాపా పూర్తిస్థాయి మండల కమిటీ ఎన్నిక



రాజాపూర్ ఆగస్టు 24:(లోకల్ గైడ్):రాజాపూర్ మండల కేంద్రంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ మండల పూర్తిస్థాయి కమిటీ వేయడం జరిగింది. భాజపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాపోతుల శ్రీనివాస్ గౌడ్ లో ఆధ్వర్యంలో ఇప్పటికే ఉన్న మండల అధ్యక్షులు కాటేపాక ఆనంద్ తోపాటు నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శులుగా తక్కినపల్లి రాజు, గంగాధర్ గౌడ్, ఆల్లె మధు, మండల ఉపాధ్యక్షులుగా శేఖర్ గౌడ్, మాధవరెడ్డి, ప్రవీణ్ గౌడ్, శిరీషలు కోశాధికారిగా బాలా గౌడ్, కార్యదర్శులుగా ఉదయ్ గౌడ్, బాలరాజు, యు రాజు, బి మహేష్, జి హనుమంత్, జగదీష్, నాగరాజులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలుగా మధు ఉదయ్ గౌడ్, బాలగౌడ్, ప్రవీణ్ గౌడ్ తదిరులను నియమించారు. ఈ యొక్క కార్యక్రమానికి సహకరించిన ప్రధాన కార్యదర్శి రాజేష్, సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అశోక్ గుప్తా, జిల్లా సీనియర్ నాయకులు వనపర్తి నర్సిములు, పల్లె శేఖర్, శేఖర్ గౌడ్లతోపాటు కమిటీ ఎన్నికకు సహకరించినప్రతి ఒక్కరికి రాజాపూర్ మండల అధ్యక్షులు కాటేకగా ఆనంద్ కృతజ్ఞతలు తెలియజేశారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు పార్టీ కోసం నిరంతరం పనిచేస్తామన్నారు.

## రాజాపూర్ మండల అంబేద్కర్ సంఘం నూతన కమిటీ ఎన్నిక - అధ్యాక్షులుగా పోలేపల్లి కృష్ణ



రాజాపూర్ ఆగస్టు 24:(లోకల్ గైడ్):రాజాపూర్ మండల కేంద్రంలో ఆదివారం రోజు అంబేద్కర్ సంఘం నూతన కమిటీని మాజీ అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యాక్షులు కృష్ణయ్య సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యాక్షులుగా పోలేపల్లి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా భీమగల్ల నర్సిములు ఉపాధ్యక్షులుగా రాఘవేందర్, గుర్రం కాడి యాదగిరి, కోశాధికారిగా చెన్నవెల్లి జంగయ్య, సహాయ కార్యదర్శిగా రాచమల్ల యాదగిరి లను రాజాపూర్ మండలంలోని అన్ని గ్రామాల అంబేద్కర్ సంఘం సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షులు పోలేపల్లి కృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై సభ్యులందరి సహకారంతో ముందుకెళ్తామన్నారు.

# అంతరించిపోతున్న 'కుమ్మరి' చేతివృత్తులు

- ప్లాస్టిక్ దెబ్బకు మాయమవుతున్న మట్టి పాత్రలు.
- తిరుగుడు చక్రం నెమ్మదించింది...జీవనోపాధి కోల్పోతున్న కళాకారులు.
- మట్టి వాసన మసకబారిపోతుంది.
- ప్రభుత్వ మద్దతు కోసం దురుచూపులు.



లోకల్ గైడ్/ తాండూర్: ఒకప్పుడు గ్రామాలలో పండగలు వచ్చినా, పెళ్లిలు, నూతన గృహప్రవేశాలు, దేవుని నైవేద్యం తదితర శుభకార్యాల కోసం మట్టికుండలను ఎంతో సాంప్రదాయంగా వినియోగించేవారు. కుమ్మరి వారి ఇంటి నుంచి మట్టి కుండ లేకుండా ఎలాంటి శుభకార్యాలు జరిగేవి కావు అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.ఆనాడు మట్టి కుండలకు అంత ప్రాధాన్యత ఉండేది. కానీ నేడు మార్కెట్లో ప్లాస్టిక్ వాడకం విపరీతంగా పెరిగిపోవడం ద్వారా కుమ్మరి కళాకారుల చేతివృత్తులు అంతరించిపోతున్నాయి.ప్లాస్టిక్ పోటీ, మార్కెట్ లోటు మట్టిపాత్రల శబ్దం మిన్నగిస్తోంది. ఒకప్పుడు ప్రతి ఊరి అంచున తిరుగుడు చక్రం గిరగిరా తిరిగేది. మట్టిగడ్డ కాస్తా కుండగా, చెంబుగా, కలసిగా రూపం దాల్చేది. కానీ ఇప్పుడు ఆ చక్రం నెమ్మదించింది. పాతికేళ్లలో ప్లాస్టిక్, స్టీల్, మెలమైన్ ఉత్పత్తులు మార్కెట్ను ఆక్రమించడంతో...సంప్రదాయక 'కుమ్మరి' చేతివృత్తులు అంతరించే దశకు చేరాయి.ఒక కుండ తయారు చేయడానికి సుమారు గంటల తరబడి శ్రమ. దానికి వచ్చే ధర మాత్రం ఖర్చుకీ సరిపోదు.దీంతో పిల్లలు ఈ పనిలోకి రావాలనుకోవటం లేదు అని స్థానిక కుమ్మరి కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.మట్టిని తవ్వించుకోవడం కష్టమవటం, ఆమ్ పెట్టడం కోసం కాల్చే కట్టెల ఖరీదు పెరగటం, అమ్మకానికి స్థిరమైన చోటులేకపోవటం వంటివి ప్రధాన సమస్యలు వెంటాడుతున్నాయని అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.గ్రామీణ హస్తకళలకు మార్కెట్ కల్పించాలంటే సహకార సంఘాలు, స్థానిక సంతలు, పండుగల సందర్భంగా ప్రత్యేక మట్టి ఉత్పత్తుల ఎగ్జిబిషన్%-%విక్రయాలు ఏర్పాటు చేయాలని కళాకారులు



కోరుతున్నారు. "ఇ%-%కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లతో మమ్మల్ని కలిపితే యువత కూడా ఆసక్తి చూపుతారు. పాఠశాలల్లో 'క్లే ఆర్ట్' వర్క్‌షాప్‌లు పెడితే మా కళకు గుర్తింపు వస్తుంది అని ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా,పరిశ్రమ శాఖ అధికారుల సమాచారం ప్రకారం, సంప్రదాయక వృత్తులకు సాధనాల ఆధునీకరణ, వడ్డీరహిత చిన్న రుణాలు, డిజైన్ అప్‌గ్రేడ్ శిక్షణలపై దృష్టి పెట్టే చర్యలు అవసరం. అయితే, పథకాలు కాగితాల మీదనే కాక, లబ్ధిదారుల దాకా చేరాలని కళాకారులు కోరుతున్నారు.ముఖ్యంగా, పర్యావరణ హితమైన మట్టి పాత్రల వాడకం ఆరోగ్యపరంగా కూడా మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు."స్మార్ట్ విలేజీలు, స్మార్ట్ నగరాలంటే స్థానిక కళలకు నిలువనీడ కల్పించడమే. పబ్లిక్ క్యాంటీన్లు, హోటళ్లలో మట్టి గ్లాసుల వినియోగంపై ప్రోత్సాహకాలు ఇవ్వాలి," అని కళాహితైషి సంఘాల ప్రతినిధులు సూచిస్తున్నారు.

### కుమ్మరుల ఆర్థిక స్థితిగతులు.

కుమ్మరులు ఆర్థికంగా వెనుకబడిపోయారు.ఎందుకంటే గతంలో మట్టి పాత్రలు తయారు చేసే సమాజానికి అందించినప్పుడు కొద్దో గొప్పో ఆర్థికంగా బాగుండేది.కానీ ప్లాస్టిక్, సిరామిక్,స్టీల్ వచ్చిన తరువాత కుమ్మరుల వృత్తి అడుగంటి పోయింది. విషయం ఏమిటంటే, ప్రజల తిరిగి మళ్లీ మట్టి పాత్రలవైపు మొగుచూపుతుండడం హర్షనీయం.

### కుమ్మరి చేతివృత్తుల డిమాండ్లు.

గ్రామ స్థాయి హస్తకళా హాట్‌లు (స్థిర విక్రయ కేంద్రాలు)మట్టి, కట్టెల లభ్యతకు ఒక్క విండో అనుమతులు..తిరుగుడు చక్రాల విద్యుతీకరణ, కిల్న్‌లకు సబ్సిడీలు,డిజైన్-బ్రాండింగ్ శిక్షణ, ఆన్‌లైన్ విక్రయ సహాయం,పాఠశాల కాలేజీల్లో కళా మేళాలు, 'ఒక పండుగుఒక మట్టి ఉత్పత్తి' ప్రచారం గ్రామాల గుర్తింపే గళగళలాడే ఆ చక్రం. ఆ శబ్దం మళ్లీ వినిపించాలంటే ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు రంగం చేతులు కలపాల్సిన సమయం ఇదే.లేదంటే మన చేతుల ముందే మట్టికళ మట్టిలో కలిసిపోయే ప్రమాదం ఉంది ఆకాంక్షిస్తున్నారు.

### మట్టి ప్రమిద ఎంతో ప్రత్యేక.

ప్రతి దేవాలయం దగ్గర, ఇంట్లో పూజ గదిలో, శుభ కార్యాలలో మట్టి ప్రమిద లేనిది పూజ నిర్వహించలేం. అలాంటిది నేడు మట్టి ప్రమిదలు కనుమరుగ అయ్యే పరిస్థితి దాపరించింది. శుభ కార్యాల్లో, దసరా దీపావళి తదితర పండుగల సందర్భంగా కూడా మట్టి ప్రమిదలో నూనె పోసి దీపం వెలిగిస్తారు. రాను రాను ప్లాస్టిక్ వినియోగం పెరగడంతో మట్టి ప్రమిదలు కనుమరుగవుతున్నాయి.

## కుల వృత్తిపైనే మా జీవనాధారం.



ఎన్నో ఏళ్ల నుంచి కుండలు,పల్లెం,ప్రమిద తదితర రకాలైన మట్టి పాత్రలను తయారు చేస్తూ కులవృత్తిని కాపాడుకుంటూ వస్తున్నాము. గత పది సంవత్సరాల నుంచి ప్లాస్టిక్ వినియోగం పెరగడంతో, మా కులవృత్తులు అంతరించి పోతున్నాయి. తద్వారా కుటుంబం మొత్తం వేరే పని చేయలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. ప్రభుత్వాలు ఆలోచించి ప్రతి సంవత్సరం కార్పొరేషన్ ద్వారా కుమ్మరి కులవృత్తులకు లోన్లు మంజూరు చేసి తమను ఆదుకోవాలని పెద్దేముల్ గ్రామానికి చెందిన కుమ్మరి నర్సింలు ప్రభుత్వాన్ని, అధికారులను వేడుకుంటున్నాడు.

## కుండల తయారీ కోసం ప్రభుత్వం ద్వారా మిషన్లు అందించాలి... గ్రామ వాసి విట్టల్





రాష్ట్ర ప్రభుత్వం కుమ్మరి వారికి కుండలు తయారు చేసుకోవడం కోసం సబ్సిడీ ద్వారా మిషన్లు అందజేస్తే బాగుంటుంది. కలకత్తా, గుజరాత్, రాజస్థాన్, తమిళనాడు...ఈ నాలుగు రాష్ట్రాలలో కుమ్మరి కుల వృత్తులకు మిషన్లు అందించి తగిన శిక్షణ అందిస్తున్నారు.ఈ నేపథ్యంలో మట్టి పాత్రలను తయారు చేసి హైదరాబాద్ మహానగరంలో, ఇతర నగరాలలో విక్రయిస్తున్నారు.తద్వారా తెలంగాణ ఆర్థిక సంపద మొత్తం ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోతుంది. కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా కుండలు తయారు చేసే మిషన్లను అందజేసి,అందుకు అనుగుణంగా ప్రత్యేక శిక్షణను ఇస్తే గనుక అద్భుతమైన అలంకారప్రాయయంగా కుండలు తయారుచేస్తాం. తద్వారా తమ కుటుంబాలు బాగుపడతాయి. అంతేకాకుండా మన తెలంగాణ సంపద మొత్తం తెలంగాణ ప్రజలకే చెందుతుందని పెద్దేముల్ గ్రామానికి చెందిన కుమ్మరి విట్టల్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## కల్లుగీత సొసైటీలకు ప్రభుత్వం ఈత మొక్కలు పంపిణీ చేయాలి

రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి డిమాండ్



లోకల్ గైడ్ :సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా, సదాశివపేట మండలం, పెద్దాపూర్ గ్రామంలో ఆదివారం నాడు కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో. ఈత చెట్లు పెంచుతున్న నర్సరీలను పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సొసైటీకి భూమి ఇచ్చి ఈతముక్కల పంపిణీ చేస్తామని హామీ ఇచ్చిన, ఇప్పటివరకు రాష్ట్రంలో ఎక్కడ కూడా ప్రభుత్వ నర్సరీలలో ఈత మొక్కల పెంపకం చేపట్టడం లేదని. ఎక్కడ కూడా ఈత మొక్కల పంపిణీ చేపట్టలేదని ఆయన అన్నారు. అందుకోసమే సదాశివపేట మండలం పెద్దాపూర్ గ్రామంలోని అనేక నర్సరీలలో ప్రైవేటుగా ఈత చెట్ల పెంపకం ఇక్కడ రైతులు చేపట్టడం జరిగిందని. సుమారు రెండు మూడు సంవత్సరాలకు సంబంధించిన మొక్కలు పెద్దవి 1,50,000 వరకు అనేక నర్సరీలలో పెంచి ఉన్నాయని, వాటిని కొనేవారు లేక ఇబ్బందులు పడుతున్నారని, మరి ఆ యొక్క నర్సరీలలో ఉన్న మొక్కలను ప్రభుత్వం కొనుగోలు చేసి కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘాలకు పంపిణీ చేసి ప్రభుత్వ భూములలో చెరువు కట్టల పైన రోడ్లకు ఇరువైపులా ప్రాజెక్టుల కట్టల కింద నాటించా లని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ముఖ్యమంత్రి గత సంవత్సరం లష్కర్ కూడా కాటమయ్య రక్షణ కిట్టు పంపిణీ లో మ్యాండేటరీగా ప్రవేట్ రియల్ ఎస్టేట్ వెంచర్లలో కూడా పెంచి పి స్తామని ఆయన అన్నారు. ప్రభుత్వం తక్షణమే గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసి 560 జీవో ప్రకారం ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని ఇవ్వాలని వాటిలో ఈత తాటి ఖర్జూర జీలుగు మొక్కలను నాటించి . డ్రిప్పు బోరు నీటి వసతులు కల్పించి గీతా కార్మికుల ఉపాధిని కాపాడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు రామా గౌడ్ నాయకులు జనార్దన్ గౌడ్ నవీన్ గౌడ్ సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి బాలకృష్ణకు వరల్డ్ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్!

- అభినందనలు తెలిపిన

యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జనగామ తిరుపతి



గోదావరి ఖని, ఆగస్టు 24 : (లోకల్ గైడ్): లండన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వాళ్ళ అత్యంత ప్రతిష్టాత్మకమైన గౌరవాలలో ఒకటి ఇప్పుడు నట సింహం నందమూరి బాలకృష్ణకు ప్రదానం చేస్తున్నారు. ఈ సందర్భంగా యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జనగామ తిరుపతి హర్షం వ్యక్తం చేసారు. 50 సంవత్స రాలు హీరోగా కొనసాగి అద్భుతమైన మైలురాయిని రికార్డ్ గా గుర్తించారు అని ఇది ప్రపంచ సినిమాల్లో కూడా అత్యంత అరుదైన సంఘటన అని పేర్కొన్నారు. బాలకృష్ణ గత కొన్నాళ్లుగా దూసుకుపోతు న్నారు అని వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ కొట్టాడం తో పాటు అఖండ, వీర సింహారెడ్డి, భగవంత్ కేసరి లాంటి సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ మూడు వంద కోట్ల సినిమాలు సాధించారు అని జనగామ తిరుపతి సంతోషం వ్యక్తం చేసారు. ఇక కేంద్ర ప్రభుత్వం నుంచి పద్మ భూషణ్‌తో సత్కరించ బడ్డారు అని ఇలా బాలయ్య ఫుల్ ఫామ్ లో ఉన్నారు అని ఇప్పుడు ఈలిస్ట్ లోకి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వచ్చి చేరింది అని పేర్కొన్నారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సిఇఓ సంతోష్ శుక్లా జారీ చేసిన అధికారిక ప్రశంసలో.. బాలకృష్ణ ఐదు దశాబ్దాల సినిమా సేవలను మిలియన్ల మందికి స్ఫూర్తిగా నిలిచి భారతీయ సినిమాలో గోల్డెన్ బెంచ్‌మార్క్‌ను స్థాపించినందుకు మరియుసిల్వర్ స్క్రీన్‌కు మించి ఆయన గొప్పతనం విస్తరించి గత 15 సంవత్స రాలుగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ చైర్మన్‌గా ఆయన అందిస్తున్న సేవలకు గాను వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ఆయన పేరుని చేరుస్తున్నట్టు ప్రకటించారు అని జనగామ తిరుపతి అన్నారు. ఇక ఈ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, యూకే గోల్డ్ ఎడిషన్‌లో బాలకృష్ణని చేర్చినట్టు గుర్తింపుగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సీఈఓ ఆగస్టు 30వ తేదీన హైదరాబాదు లో స్వయంగా బాల కృష్ణకు అందిస్తున్నారు అని సందర్భంగా మరొక్క సారి నందమూరి బాలకృష్ణ గారికి మరియు అశేషమైన నందమూరి అభిమానులకు యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జనగామ తిరుపతి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు

## ఉమ్మడి జిల్లాకు రెండు సీ ఓ ఈ మైనార్టీ కళాశాస్టార్




నిజామాబాదు ,లోకల్ గైడ్ :మైనారిటీ గురుకులాల విద్యాసంస్థలు(టెమ్రిస్) ఆధ్వర్యంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) కళాశాలలు ఉమ్మడి నిజామాబాదు ,కామారెడ్డి రెండు మంజూర య్యాయి. ఈ మేరకు టెమ్రిస్ సెక్రటరీ షఫియుల్లా ఉత్తర్వులు జారీచే శారు. సీఓఈ కళాశాలల్లో నాగారం లో బాలుర కోసం మరియు బాలికల కోసం ధర్మపురి హిల్స్ లో గల మదీనా ఈద్గా లో గల గర్ల్స్ 3 లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టెమ్రిస్ ఉమ్మడి జిల్లా ఆర్ ఎల్ ఎస్ బసీర్ తెలిపారు. ఉమ్మడి జిల్లా మైనారిటీ కేటగిరీకి చెందిన (ముస్లింలు, క్రిస్టియన్లు, పార్సీలు, జైనులు, సిక్కులు) వారితోపాటు నాన్ మైనారిటీ కోటా కింద (ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ) అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసు కోవాలని సూచించారు. ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో ఇంటర్ మొదటి సం వత్సరం విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు అర్హులన్నారు. దరఖాస్తులు సమర్పించడానికి ఈనెల 29 వరకు గడువు ఉం దన్నారు. మరిన్ని వివరాలకు మైనారిటీ గురుకులాల ప్రిన్సిపాల్ సయ్యద్ హైదర్ 8985783112, ఆయేషా 8555030851 ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రాంతీయ సమన్వయాధికారి బసీర్ కార్యాలయం లేదా 9849419469 నంబర్లలో సంప్రదించాలన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ డిమాండ్




లోకల్ గైడ్ :సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం రోజు న విద్యార్థులకు క్లాసులు బోధిస్తుంటే విద్యార్థు లను బయటకు పంపించిన ఎస్ఎఫ్ఐ, జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్ సండే రోజు విద్యార్థులకు క్లాసులు బోధిస్తు న్నారు అని విద్యార్థుల తల్లి దండ్రులు ఎస్ఎఫ్ఐ నాయకులకు ఫిర్యాదు చేయడం జరిగింది. తక్షణమే శ్రీ చైతన్య టెక్నో స్కూల్ వద్దకు ఎస్ఎఫ్ఐ నాయకత్వం వెళ్లడం జరిగింది అక్కడ విద్యార్థుల కు క్లాసులు బోధిస్తున్నారా అని అడిగాం యజమాన్యం ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. అక్కడ పదో తరగతి విద్యార్థులకు ప్రతి ప్రతి ఆదివారం రోజులు క్లాసులు నిర్వహిస్తారని విద్యార్థులు చెప్పడం జరిగింది. అక్కడనే ఎస్ఎఫ్ఐ నాయకత్వం విద్యార్థులతోన కలిసి ధర్నా చేయడం జరిగింది. విద్యార్థులకు మానసికంగా వేధిస్తున్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్ యాజమాన్యంపై జిల్లా విద్యాధికారులు తక్షణమే స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి విద్యార్థులు తల్లిదండ్రులు కడుతున్న ఫీజుకు న్యాయం చేయాలి కానీ విద్యార్థులకు కనీసం గ్రౌండ్ కూడా లేదు. విద్యార్థులకు కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా ఉన్నంత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు గొల్ల శంకర్, ఎస్ఎఫ్ఐ నాయకులు, మార్క్స్ ,కార్తిక్, సాయి ,ప్రసాద్ , రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# తొలిసారిగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు



- తాండూర్ నియోజకవర్గం నిరుద్యోగులకు సువర్ణ అవకాశం
- శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి.
- మండల విద్యాధికారి డి.రాములు వెల్లడి

లోకల్ గైడ్/ తాండూర్: తాండూర్ లోనే తొలిసారిగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు మండల విద్యాధికారి డి.రాములు తెలిపారు. శనివారం బషీరాబాద్ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. 2025-26 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి లేదా ఇంటర్ పూర్తి చేసిన నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. కాగా ఎమ్మెల్యే బయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో ఈ ఏ టి సి సెంటర్ సాధ్యమైందని వివరించారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వెనక భాగంలో ఈ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతలో శిక్షణ నైపుణ్యాలను మెరుగుపరిచి, ఉపాధి అవకాశాలను పెంపొందించడం కోసం ఐటిఐ, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేశారని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### ఏటీసి లోని కోర్సులు

ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్, ఆటోమేషన్, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, వర్చువల్ ఎనలాసిస్ డిజైనర్, సిఎంసి మెసీనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ తదితర కోర్సులకు సంబంధించి.... ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

### ఆన్లైన్ దరఖాస్తు కోసం కావలసిన పత్రాలు.

ఎస్ఎస్సి మెమో, కుల ధ్రువీకరణ పత్రం, బోనఫైడ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, టిసి, ఒక పాస్పోర్టు సైడ్ ఫోటో.ఇందుకు కావాల్సిన విద్యా హర్హతలు 10వ తరగతి పాస్ అయి ఉండాలని స్పష్టం చేశారు.

## నరేన్ గార్డెన్ లో ఘనంగా బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో

-పాల్గొన్న..మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్, కుక్కట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

-మాజీ కార్పొరేటర్ కొమిరి శెట్టి సాయిబాబు, ఏం.రవి యాదవ్-టిఆర్ఎస్ గర్జనతో

మియాపూర్ దద్దరిల్లింది-బిఆర్ఎస్ పైనే ప్రజల నమ్మకం స్పష్టం చేసిన..కేటీఆర్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మియాపూర్ నరేన్ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమ్మేళనం నిజానికి ప్రత్యర్థి పార్టీలకు ఒక గట్టి హెచ్చరికగా మారింది. గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరి శెట్టి సాయిబాబు, మాజీ యూత్ వైస్ ప్రెసిడెంట్ మారబోయినా రవి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యకర్తల సమ్మేళనం శేరిలింగంపల్లి పరిధిలో పార్టీకి ఉన్న విస్తృత స్థాయి మద్దతును మరొక్కసారి బలంగా చాటింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌ను కూల్చాలనే కలలు కనేవారంతా ఇక్కడికి వచ్చి కార్యకర్తల ఉత్సాహం చూడాలి. అభివృద్ధి అంటే



బీఆర్ఎస్, సంక్షేమం అంటే బీఆర్ఎస్, తెలంగాణ ఆత్మగౌరవం అంటే బీఆర్ఎస్. మిగతా పార్టీలు కేవలం ప్రజలను మోసం చేయడమే తప్ప మరేమీ చేయలేవు అంటూ గర్జించారు. కేటీఆర్ ప్రసంగం మధ్యమధ్యలో కార్యకర్తల జైకారాలతో ప్రాంగణం దద్దరిల్లింది. కూకట్‌పల్లి ఎమ్మెల్యే సహా పలువురు నాయకులు పాల్గొని సమైక్య శక్తిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొమీరి శెట్టి సాయి బాబా, మాజీ యూత్ వైస్ ప్రెసిడెంట్ రవి యాదవ్ మాట్లాడుతూ..ప్రజల ఆశలు నెరవేర్చేది కేవలం బీఆర్ఎస్ పార్టీ అని రాష్ట్రాన్ని వెనక్కి నెట్టినవారు మళ్లీ అధికారం కోసం నోరూరుతున్నారు. కానీ తెలంగాణ ప్రజలు వారిని తిరస్కరించడానికి సిద్ధంగా ఉన్నారు. కేటీఆర్ నాయకత్వంలో ప్రతి యువకుడు బీఆర్ఎస్ పతాకం కింద కట్టుబడి పోరాడతారు" అని ఘాటుగా హెచ్చరించారు. నరేన్ గార్డెన్‌లో వేలాది మంది కార్యకర్తలు గులాబీ జెండాలతో, నినాదాలతో ప్రాంగణాన్ని ఉత్సాహభరితం చేశారు. ఈ సందడి చూసిన వారందరికీ ఒకే అభిప్రాయం శక్తి బీఆర్ఎస్‌కే, భవిష్యత్తు బీఆర్ఎస్‌కే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, రోజా రంగారావు, వాల హరీష్ రావు, విద్యార్థి నాయకుడు రవీందర్ యాదవ్, మిద్దెల మల్లారెడ్డి, శేఖర్ గౌడ్, నిమ్మల రామకృష్ణ గౌడ్, కె ఎన్ రాములు, చిన్న ముదిరాజ్, ముద్దంగుల బాబు మల్లేష్, శ్రీకాంత్, మహిళలు కలిదిండి రోజా, శ్రీలత రెడ్డి, గోపరాజు శ్రీనివాస్ రావు, నాయకులు కార్యకర్తలు మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ పట్టణంలో మాతంగి ఎల్లమ్మ మృతి.

మహనీయుల ఆశయ సాధన సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).నల్లగొండ పట్టణం పాతబస్తీ లోని జమ్మసీదులో నల్లగొండ మండల మాజీ జెడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య , అత్తమాతంగి ఎల్లమ్మ కి మృతి చెందారు. మహనీయుల ఆశయ సాధన సేవా సంఘం ఆధ్వర్యంలో పూలమాలలువేసి , నివాళులు అర్పించి, వారి కుటుంబానికిప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహనీయుల ఆశయ సాధన సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెరిక కరజైరాజ్,జిల్లాఅధ్యక్షులు కత్తుల జగన్ కుమార్ ,ఉపాధ్యక్షులు కత్తుల తులసి దాస్, నల్గొండ పట్టణ అధ్యక్షులు విరిగి ప్రసాద్, ఒంగురు రవి, పట్టణ ఉపాధ్యక్షులు,పెరిక హరిప్రసాద్ చిట్టి, మామిడి కార్తీక్, పెరిక శ్రీను, పెరిక మణికుమార్, గుండ్లపల్లి రాములు, ఎర్ర వెంకన్న, పెరిక నరసింహ, పెరక యాదగిరి, వంగూరి రాఖి వాడకట్టు పెద్దలు సభ్యులు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## దొంగతనానికి పాల్పడిన మహిళ అరెస్టు.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీలోని గొల్లగూడ గ్రామానికి చెందిన ఇందూరి చంద్రశేఖర్ అనే వ్యక్తి ఇంట్లో దొంగతనానికి పాల్పడిన మహిళను అరెస్టు చేసినట్లు బెల్లంపల్లి రూరల్ సిఐ సిహెచ్ హనోక్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం పెళ్లి సంబంధాలు చూస్తానంటు నమ్మబలుకుతు మోసం చేస్తు దొంగతనాలకు పాల్పడుతున్న పుల్లగొర్ల పుష్పలత అనే మహిళను ఆదివారం బుగ్గ రాజరాజేశ్వరి దేవాలయానికి వెళ్లే దారిలోని కమాన్ వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు.బాధితుని తమ్ముడికి పెళ్లి సంబంధం చూసి మాట్లాడుకోవడానికి ఈనెల 22న మంచిర్యాలకు రమ్మని ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలోని నక్లెస్,15వేల నగదు దొంగిలించినట్లు తెలిపారు.బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన సమయంలో దొంగతనానికి పాల్పడిన మహిళ ఆ ఇంటి వద్దకు వచ్చి వెళ్లినట్లు సమాచారం అందడంతో విచారణ జరిపి దొంగతనానికి ఆమే పాల్పడినట్లు నిర్ధారించుకొని అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు సిఐ తెలిపారు. దొంగతనానికి పాల్పడిన మహిళను అరెస్టు చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన తాళ్లగురజాల ఎస్సై రామకృష్ణ,ఎఎస్ఐ బాబాజీ,కానిస్టేబుల్ తిరుమలలను సిఐ ప్రత్యేకంగా అభినందించారు.

## టిడిపి జెండాను తొలగించిన దోషులను చట్టపరంగా శిక్షించాలి




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 27వ వార్డు హనుమాన్ బస్తీ చౌరస్తా గ్రంథాలయం ముందు,బూడిదగడ్డ వాటర్ ట్యాంకు వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీకి చెందిన జెండాలను కూల్చివేసిన నిందితులను పట్టుకొని చట్టపరంగా శిక్షించాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు.విషయం తెలుసుకున్న టిడిపి కార్యకర్తలు,నాయకులు పెద్ద సంఖ్యలో ఘటనా స్థలానికి చేరుకొని ఆదివారం నిరసనలు వ్యక్తం చేశారు.నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని పెద ఎత్తును నినాదాలు చేశారు.అనంతరం వారు మాట్లాడుతు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్ టి రామారావు తెలుగుదేశం పార్టీని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం స్థాపించిన పార్టీ జెండాలను తొలగించడం ప్రజాస్వామ్యంపై దాడితో సమానమేనని అన్నారు.ఏ పార్టీ వారైనా ఎవరైనా సరే ప్రజల సంక్షేమం కోసం పనిచేసేందుకు పోటీ పడాలే తప్ప పార్టీ జెండాలను తొలగించడం సరైన చర్య కాదని,పోలీసులు వెంటనే నిందితుడిని గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు టి మణిరాం సింగ్,పట్టణ ప్రధాన కార్యదర్శి ఓ జీవరత్నం,మండల ఉపాధ్యక్షుడు గద్దెల నారాయణ,సిహెచ్ రమేష్,ఎం గోపాల్,బి సత్యనారాయణ,గైని తిరుపతి,ఎస్ కె అస్గర్ పాషా,ఆర్ గంగాధర్ గౌడ్,కొత్తూరు నారాయణ,మేకల రాజయ్య,ఎండి హసన్,ఎస్ రవి,మేకల నర్సింగ్ పోతుల రాములు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఒడి ఆధ్వర్యంలో అన్నదానం ..




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)అమ్మఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్ట్,టెక్నో డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఆదివారం విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగాఅమ్మఒడి అన్నదాత ప్రాజెక్టు వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్, మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్,టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ లు మాట్లాడుతు పట్టణంలో 343వ వారాలుగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎందరో ఆకలి తీరుస్తు బెల్లంపల్లి పట్టణంలో 344వారాలుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సౌదీ అరేబియా దేశానికి చెందిన గుప్తదాత సహకారంతో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.యాచకులకు,నిరుపేదలకు,దినసరి అడ్డా కూలీలకు,బాటసారులకు సుమారు 200మందికి అన్నదానం చేసినట్లు తెలిపారు.దాతల సహకారంతో గత 344వారాలుగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగిందని,ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో సభ్యులు హనుమాండ్ల సువర్ణ,గన్నేవరం తిరుమల చారి,సిద్దమల్ల రఘు,మాటూరి వర ప్రసాద్,మేడిపల్లి రమేష్,ఎండి యూసుఫ్,చందుపట్ల లింగమూర్తి,కేశబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా లోక్ షాహిర్ అన్నబహు సాఠే జయంతి



నిర్మల్ : లోకల్ గైడ్ :ముధోల్ మండలం బ్రహ్మంగావ్ లో సాహిత్య రత్న లోక్ శాహిర్ అన్నబహు సాఠే 105వ జయంతిని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తూరు శంకర్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఆయన మాట్లాడుతూ సాహిత్య రత్న లోక్ శాహిర్ అన్నబహు సాఠే బడుగు బలహీన వర్గాలు,పేద మధ్యతరగతి వారికి తన రచనల ద్వారా నవలల ద్వారా ఈ ప్రజలలో చైతన్యం తీసుకువచ్చారని బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచే విధంగా కృషి చేసినటువంటి గొప్ప నాయకుడని అన్నారు. స్వాతంత్ర పోరాటంలో 20వేల మందితో ముంబైలో భారీ బహిరంగ ర్యాలీని తీసిన మహా నాయకుడని. చత్రపతి శివాజీ మహారాజ్ జీవిత చరిత్ర రష్యా దేశంలో తన నవలల ద్వారా పాటల ద్వారా అక్కడ ఉన్న ప్రజలకు వివరణ ఇచ్చినటువంటి కవి అని కోనియాడారు. ముంబైని గోవాకు వెళ్లకుండా మహారాష్ట్రకు రాజధాని ఉండే విధంగా చేసినా నాయకుడు సినిమా పాటలు రచనలు కథలు సాహిత్యాలు రాసి ఎన్నో అవార్డులు పొంది అతని పేరు మీద ఈ రోజుల్లో పిహెచ్డి డాక్టరేట్ పొందుతున్నారు అలాంటి గొప్ప నాయకుడు మాదిగ జాతిలో పుట్టడం గర్వకారణం అని తెలపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ నాయకుడు కల్లెడ సాయి. చంద్రబాన్ గణపతి. దిగంబర్. దురుపత్బాయి. గైక్వాడ్ సాయినాథ్. రొట్ట గంగాధర్. రొట్ట ఎల్లయ్య. మైత్రి పోశెట్టి.కందేపల్లి హనుమాండ్లు మాదిగ సంఘం నాయకులు యువకులు మహిళలు పిల్లలు పాల్గొన్నారు.

# సభను విజయవంతం చేసిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు రవీందర్ యాదవ్

-ప్రతి ఒక్కరు పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేయాలి

-సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లిలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం సమావేశంను విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలకు పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. సభలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన సూచనలు ప్రతి ఒక్కరు పాటించాలి అన్నారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది అన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో పని



చేయాలి అన్నారు. కెసిఆర్ చేసిన అభివృద్ధి తప్పితే కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమి లేదు అన్నారు. శేరిలింగంపల్లి లో మొదటి నుంచి పార్టీ కోసం పని చేసే వారికి రానున్న రోజులలో మంచి అవకాశాలు ఉంటాయి అన్నారు. కార్యకర్తలు పార్టీకి బలం అని కేటీఆర్ చెప్పారని, అదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరు పని చేయాలి అన్నారు. సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలోని అన్నీ డివిజన్ ల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు అని హర్షము వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉంది అన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుంది అని రవీందర్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమిరిశెట్టి సాయిబాబా, రవి యాదవ్, మిద్దెల మల్లారెడ్డి, చిన్న ముదిరాజ్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీ లో మంచి నీటి సమస్యను పరిష్కరించాలి



లోకల్ గైడ్, గండిపేట్: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ గంధం గూడ, బైరాగి గూడ, పరిధిలో గల పలు కాలనీలు ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆల్ కాలనీస్ ఫెడరేషన్ బండ్లగూడ సభ్యులు ఆరోపించారు. ఈ ప్రాంతంలో నిర్మించి దాదాపు రెండున్నర సంవత్సరాలుగా వాడుకలోకి రాకుండా ఉన్న వాటర్ ట్యాంక్, రిజర్వాయర్ ఏ సి ఎఫ్ సభ్యులు శనివారం సందర్శించారు. కొత్తగా నిర్మించిన ఈ రిజర్వాయర్ ద్వారా నీటిని సరఫరా చేయకముందే చాలాచోట్ల పైప్ లైన్ ద్వారా నీరు లీక్ కావడంతో ప్రజలు చూసి కంగుతిన్నారు. పెరిగిన నీటి వినియోగం వల్ల రోజువారి అవసరాలకు సరిపడ నీరు అందక కాలనీ వాసులు చాలా చోట్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను అధికమించడానికి వెంటనే కొత్త వాటర్ ట్యాంక్ రిజర్వాయర్లను వినియోగంలోకి తీసుకురావాలని హెచ్ఎండబ్ల్యూఎస్ జనరల్ మేనేజర్కు ఏసిఎఫ్ సభ్యులు తెలియజేశారు. ఈ వాటర్ ట్యాంక్ వినియోగంలోకి రాక పోతే



స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని లేదా పెద్ద ఎత్తున ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా చేస్తామని తెలిపారు. ఈ వాటర్ ట్యాంక్ లకు తగిన మరమ్మత్తులను చేయించి ఈ సమస్యను 20 రోజుల్లో పరిష్కరిస్తామని హెచ్ఎండబ్ల్యూఎస్ జనరల్ మేనేజర్, మేనేజర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ కాలనీ ఫెడరేషన్ అధ్యక్షులు పిసరి వినయ్ రెడ్డి , జనరల్ సెక్రటరీ నరేంద్రబాబు, తిరుమల హిల్స్ కాలనీ వంశీ, డిడి కాలనీ శశిధర్ రెడ్డి, యాదయ్య నగర్ అధ్యక్షుడు నరసింహ, వినాయక నగర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ కృష్ణారెడ్డి కాలనీ ప్రెసిడెంట్ చారి, ప్రశాంత్ నగర్ విజయ్ పద్మనాభం, పిల గూడ్స్ హెూమ్ హేమ శేఖరా తదితరులు పాల్గొన్నారు

# బండ్లగూడలో ఘనంగా మల్లన్న జాతర



లోకల్ గైడ్ గండిపేట్ : బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీలలో ఆదివారం ఘనంగా మల్లన్న జాతర బోనాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మాజీ మేయర్ మహేందర్ గౌడ్, నాయకులు సురేష్ గౌడ్, పాపయ్య యాదవ్,శేఖర్ బాబు, అంతయ్య సంఘ అధ్యక్షుడు, సభ్యులు కలిసి పాల్గొని మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు చేసినా అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. మల్లన్న స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

# అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులకు వెంటనే ఇండ్లు కేటాయించాలి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన మంచిర్యాలలోని రాజీవ్ నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తమ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాటి ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో 330డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారని అన్నారు.లబ్ధిదారుల ఎంపిక విషయంలో మీడియా,అధికారుల సమక్షంలో పేదవారికి లాటరీ పద్ధతి ద్వారా ఇండ్లు మంజూరు చేసామని అన్నారు.కానీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వ మారడం వలన పేదవారికి మంజూరైన ఇండ్లను వారికి కేటాయించకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన అన్నారు.మంజూరైన ఇండ్లు లబ్ధిదారులకు కేటాయిస్తే మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావుకు పేరు వస్తుందన్న అసూయతో,రాజకీయ కక్షతో ఆయనపై చేసిన ఆరోపణలు తప్పుడు ఆరోపణలు అని ప్రజలు అనుకుంటారనే అసూయతో పేద ప్రజలకు కేటాయించిన ఇల్లాలు వారికి పంపిణీ చేయకుండా మంచిర్యాల కాంగ్రెస్ ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పేరిట పేదవారి దగ్గర ప్రతి ఇల్లుకు 50వేల రూపాయల చొప్పున వసూలు చేస్తుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులకు,కార్యకర్తలకు మాత్రమే కేటాయిస్తున్నారని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పూర్తిగా కాంగ్రెస్ నాయకుల అనుచరులకే మంజూరు చేశారని ఆరోపణలు వ్యక్తం చేశారు.ఇప్పటికైనా మంచిర్యాల జిల్లా కలెక్టర్ స్పందించి డబుల్ బెడ్ రూం ఇండ్లు లబ్ధిదారులకు పంపిణీ చేయాలని కోరారు.లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయకపోతే రాబోయే రోజుల్లో లబ్ధిదారులతో కలిసి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు,టీబీజీకేఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాలు ముగింపు.

బిబిదర్గా పీఠాధిపతి ఖుస్రో పాషాలి



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):మతసామరస్యానికి ప్రతీకగా మూడు రోజులపాటు కన్నుల పండుగగా జరిగిన హజ్రత్ సయ్యద్ షా అఫ్జల్ బియబాని కాజీపేట దర్గా ( ఆర్ ఏ.) ఉర్సు ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయి అన్నారు.ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతి ఖుస్రో పాషా మాట్లాడుతూదేశ నలుమూలల నుండి విచ్చేసిన భక్తులందరికీ, అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ బియబాని గారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు.ఉత్సవాలను విజయవంతం చేయడంలో సహకరించిన జి డబ్ల్యూ ఎం సి అధికారులు, పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ, ఆరోగ్య శాఖ, డి ఎం హెచ్ ఓ, ఫైర్ సిబ్బంది, మైనారిటీ వెల్ఫేర్ శాఖలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేక ఏర్పాట్లు చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ నగర పోలీస్ కమిషనర్, జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ తదితర ప్రభుత్వ ఉన్నతాధికారులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన (ఐక్యతా సదస్సు) ద్వారా సమాజానికి శాంతి, సామరస్యమే ప్రధాన సందేశమని తెలియజేశారు.అదేవిధంగా ఉత్సవాలను విస్తృతంగా ప్రచారం చేసిన ప్రింట్ మీడియా అండ్, ఎలక్ట్రానిక్ మీడియా, అండ్, డిజిటల్ మీడియా పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యాసంస్థల్లో రాగింగ్ నేరం చర్యలు తప్పవు ఎస్పీ డి.జానకి



మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు 24(లోకల్ గైడ్):పాలమూరుబీ విద్యాసంస్థల్లో రాగింగ్ చేసే విద్యార్థులపై కఠినమైన క్రిమినల్ చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని స్పష్టం చేశారు.కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం కావడంతో రాగింగ్ ఒక తీవ్రమైన నేరమని పేర్కొన్నారు. విద్యార్థులు తక్షణమే కాలేజీ నుండి బహిష్కరణకు గురవుతారు. అదనంగా క్రిమినల్ కేసులు నమోదై వారి విద్య, ఉద్యోగ, భవిష్యత్తు అవకాశాలు కోలీ పోతారు విద్యాసంస్థలకు సూచించారు: ప్రతి ఉన్నత విద్యాసంస్థలో యాంటీ రాగింగ్ కమిటీలు, స్క్వాడ్లు ఏర్పాటు చేయాలి. కొత్త విద్యార్థులపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలి. అవగాహన కార్యక్రమాలు, సెమినార్లు, వర్క్‌షాప్‌లు నిరంతరంగా నిర్వహించాలి. విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా ఫిర్యాదు చేయడానికి 24/7 హెల్ప్‌లైన్ నంబర్లు అందుబాటులో ఉంచాలి.రాగింగ్ ఘటనలు ఎదురైతే బాధితులు తక్షణమే ప్రిన్సిపాల్, కళాశాల యాజమాన్యం లేదా పోలీసులను సంప్రదించాలని పిలుపునిచ్చారు. డి. జానకి రాగింగ్ విద్యార్థుల భవిష్యత్తును మాత్రమే కాదు, సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.

# (క్రీడలు) శరీరకంగా, మానసికంగా,ఆరోగ్యనికి ఎంతో మంచిది



లోకల్ గైడ్: లక్షెట్టిపేట్ మున్సిపాలిటీలో గురునానక్ ఫంక్షన్ హాల్ ఎదురుగా మంచిర్యాల్జిల్లా తైక్వాండో సెక్రెటరీ మాస్టర్ జిల్లపెల్లి వెంకటస్వామి గారి మంచిర్యాల్ జిల్లా తైక్వాండో అధ్యక్షులు బుజ్జిరామరావు గారి సహకారంతో , జిల్లా ట్రెజరరీ కామిల్ల సుధాకర్ మాస్టర్ గారి ఆధ్వర్యంలో ఈరోజు తైక్వాండో కరాటే అకాడమీ లక్షెట్టిపేట్ ఎస్సై గోపతి సురేష్ గారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎస్సై గారు మాట్లాడుతూ క్రీడలు కేవలం వినోదమే కాదు, శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండటానికి, క్రమశిక్షణను, మంచి అలవాట్లను పెంపొందించుకోవడానికి, మరియు సామాజికంగా ఎదగడానికి ఒక ముఖ్యమైన మార్గం. ఆధునిక జీవితంలో చదువుల భారం పెరిగి, పిల్లలు క్రీడలకు దూరమవుతున్నా, సందర్భంలో వాటి ప్రాముఖ్యతను గుర్తించి గుర్తుచేస్తూ ఇలా పాల్గొనడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి ఆరిఫ్ గారు, మంచిర్యాల జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్ గారు మరియు మున్సిపాలిటీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాందేని వెంకటేష్ గారు , దొంత నరసయ్య గారు, మడిపల్లి స్వామి ,శివ, శ్రీనివాస్, సప్ప రవి,కోచ్ లుగా మహేష్, మధుకర్,ప్రసాద్,, పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం విజయవంతం చేసిన

-అందరికీ ధన్యవాదాలు..మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని నరేన్ గార్డెన్ లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమేవేశం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరు, శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు, ఉద్యమకారులు, సోషల్ మీడియా సైనికులు, మీడియా సోదరులు, మీ అందరికీ పేరు పేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ సమావేశం ద్వారా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ బలం, కార్యకర్తల ఐక్యత, ఏకతాటిపై నడిచే శక్తి మరల నిరూపితమైంది. రాబోయే రోజులలో కూడా మనం ఇదే ఉత్సాహం, ఐక్యతతో పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని బిఆర్ఎస్ జెండా ఎగురవేద్దాం.

# అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే..




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కాంట చౌరస్తా వద్ద పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు బెల్లంపల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో టి యు ఎఫ్ ఐ డి సి నిధులు కోటి రూపాయల వ్యయంతో కాంటా కూడలి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ అభివృద్ధి పనులు పూర్తయిన అనంతరం పట్టణ రవాణా సౌకర్యాలు మెరుగుపడి,ప్రజలకు మరింత సౌలభ్యం కలగనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్,నాయకులు ముచ్చర్ల మల్లయ్య,నాతరి స్వామి,బండి ప్రభాకర్ యాదవ్,మునిముంద రమేష్,దావ రమేష్,శంకర్ సింగ్,నెలికంటి శ్రీధర్,కన్నయ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెరల సంక్షేమానికి పెద్దపీట

-ఘనంగా వడ్డెరల కమ్యూనిటీ హాల్ ప్రారంబించిన

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గంలో వెనకబడిన వర్గాలకు ఆత్మ గౌరవ భవనాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందించడంతో పాటు వడ్డెర కులస్తుల సంక్షేమానికి అండగా నిలుస్తున్నామని పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ మంజీర నగర్ లో నూతనంగా నిర్మించిన వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్ ను ఆదివారం



సాయంత్రం ఎమ్మెల్సీ అంజిరెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని వడ్డెరల సంక్షేమానికి ఎల్లప్పుడు అండగా ఉంటున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో వడ్డెరలకు తగు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వడ్డెర సామాజిక వర్గంలోనూ ఉన్నత చదువులు చదువుతూ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కొల్లూరి మల్లేష్, గోపాల్, ప్రమోద్ రెడ్డి, సీనియర్ నాయకులు రుశ్వంత్ రెడ్డి, యునూస్, దాసు, వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు కోమరయ్య, సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలను అందజేసిన పూర్వపు విద్యార్థులు




గద్వాల, లోకల్ గైడ్ : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-1999 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వపు విద్యార్థులు చదువుకున్న పాఠశాలకు సీసీ కెమెరాలు అందజేశారు. ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 26 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు తమ గురువులైన రిటైర్డ్ గెజిటెట్ హెడ్మాస్టర్, రిటైర్డ్ ఎంఈఓ ఈరన్న, రిటైర్డ్ గెజిటెడ్ ఎడ్ మాస్టర్ వెంకట్రాములు, ఉపాధ్యాయులు చెన్నకేశవులు, వరలక్ష్మి, మెర్సీ ఫ్రెంచ్ తదితరులను ఆహ్వానించారు. మల్దకల్ మండల కేంద్రంలో స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ సురేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో నిలిచినప్పుడే గురువుకు తాను బోధించిన పాఠాలు సార్థకమవుతాయన్నారు. ఏబీ ఆశించకుండా ఉన్నతంగా తీర్చిదిద్దేది ఒక్క ఉపాధ్యాయుడు అని గుర్తు చేశారు. తాము చదువుకున్న పాఠశాలను, గురువులను మర్చిపోకుండా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. పాఠశాల అభివృద్ధిలో భాగంగా సీసీ కెమెరాలను అందజేయడం హర్షనీయమని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులకు శాలువా, మెమొంటోలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 1998- 99 పూర్వపు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

# లారీ బోల్తా పడి డ్రైవర్ దుర్మ రణం



గట్టు, లోకల్ గైడ్ :గట్టు మండల పరిధిలోని మిట్టదొడ్డి ఆరెండ్బీ రహదారిపై ఆదివారం తెల్లవారు జామున ఓ లారీ బోల్తా పడి డ్రైవర్ మృతి చెందాడు. ఎస్ ఐ కే టీ. మల్లేష్ కథనం మేరకు వివరాలు.. కర్ణాటక రాష్ట్రం లోని గుల్బర్గా పట్టణానికి చెందిన సంతోష్ తన లారీలో ఉల్లిగడ్డలను లోడ్ చేసుకుని అనంతపూర్ పట్టణానికి ఈ నెల 22 వ తేదీన బయలు దేరాడు. కాగా 24న తెల్లవారు జామున గట్టు మండలంలోని మిట్టదొడ్డీ గ్రామం వరకు రాగానే వాహనం ప్రమాద వశాత్తు అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో డ్రైవర్ తీవ్రంగా గాయపడి అక్కడి క క్కడే మృతి చెందాడు. ఘటన సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆదివారం గట్టు పీ ఎస్ చేరుకొని ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు

# పంచాయతీ కార్మికులతో వెట్టిచాకిరి చేయిస్తున్న కార్యదర్శి

ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు విరామం లేని పని

భోజనం చేసే పరిస్థితి కూడా లేదంటున్న కార్మికులుకన్నాయిగూడెం గ్రామ కార్యదర్శి వింత పోకడలు చర్యలు తీసుకోవాలంటున్న కార్మికులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట : లోకల్ గైడ్ :మండల పరిధిలోని కన్నాయిగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి పంచాయతీ కార్మికులతో వెట్టిచాకిరి చేయిస్తూ కనీస గౌరవ మర్యాదలు కూడా లేకుండా ప్రవర్తిస్తున్నారని, కనీసం జీతాలు కూడా చేసే పరిస్థితి లేదని ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు పంచాయతీ కార్మికులు విధుల్లోనే ఉండాల్సిన దుస్థితి ఏర్పడుతుందని గ్రామపంచాయతీ కార్మికులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీలో ఐదు గ్రామాలు ఉండగా కేవలం ముగ్గురు కార్మికులు మాత్రమే పనిచేస్తున్నారని అందులో ఒకరు ట్రాక్టర్ డ్రైవర్ గా ఉన్నారని మిగిలిన ఇద్దరూ ఆయా పనులను నిర్వహిస్తూ ఉంటారని, గ్రామపంచాయతీ పరిధిలో ఎన్ని పనులు ఉన్నా వీరు ముగ్గురు మాత్రమే చేయాల్సి ఉంటుందని, ఎంత కష్టపడి పని చేసినప్పటికీ కార్యదర్శి ఎప్పుడు ఏదో ఒక విధంగా అగౌరవంగా, అమర్యాదగా ప్రవర్తిస్తున్నారని, గతంలో ఉన్న కార్యదర్శులకు భిన్నంగా వ్యవహరిస్తూ మమ్ములను బానిసలుగా చూస్తున్నారని కార్మికులు వాపోతున్నారు. ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు పనిచేయాల్సి వస్తుందని, ఉదయము వాటర్ ట్యాంకులు నింపి నీళ్లు గ్రామానికి వదలాలని, సాయంత్రము కూడా వాటర్ ట్యాంకులు నింపి గ్రామానికి నీళ్లు వదలాలని, ఐదు గ్రామాలలో ఏ పనులు వచ్చిన మేమే చేయాల్సి వస్తుందని, ఒక్కోసారి భోజనం చేసే పరిస్థితి కూడా లేదని, ఇంత కష్టపడి పనిచేస్తున్న కేవలం రూ 300 లు మాత్రమే ఇస్తున్నారని, నీళ్లు వదులుట, చెత్త ఎత్తుట, పైపులైను లీకేజీలు చేయుట, రోడ్ సైడ్ బుష్ కటింగ్ చేయుట, వాటర్ ట్యాంకులు శుభ్రపరచుట, గ్రామ సభలకు ప్రజలను పిలవడం, గ్రామ పంచాయతీలో ఉన్న అన్ని పనులను కూడా మమ్ములను ఉపయోగించుకుంటూ గ్రామ కార్యదర్శి మమ్ములను బానిసలుగా చూస్తున్నారని, ఉపాధి హామీ పనుల్లో భాగంగా త్రవ్వించాల్సిన 8 ఇంకుడు గుంతలను మాతోనే తవ్వించి కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్ కలిసి బిల్లులు చేయించుకున్నారని పంచాయతీ కార్మికుల ఆరోపిస్తున్నారు. గతంలో ఒక నెల రోజుల జీతం చేయకుండా



మమ్ములను ఇబ్బందులకు గురి చేశారని, ఇప్పుడు కూడా జీతాలు చేయమంటే పంచాయతీలో నిధులు లేవు మీ ఇష్టమైతే పని చేయండి లేకపోతే వెళ్లిపోండి అని దురుసుగా ప్రవర్తిస్తున్నారని, జీతాలు చేయాలంటే మూడు కేజీల పందెం కోడి పుంజును ఇవ్వాలని ఒత్తిడి చేశారని, గతంలో కార్మికులు పనిచేసే ప్రదేశానికి కార్యదర్శి వచ్చేవారు కాదని, ఈ మధ్యకాలంలో ఇందిరమ్మ గృహాల విషయంలో మాత్రమే గ్రామ పంచాయతీకి వస్తున్నారని, ఈ విధంగా తమ ఇష్టారాజ్యం వ్యవహరిస్తూ మమ్ములను ఇబ్బందులకు గురిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి పై తగు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని పంచాయతీ కార్మికులు కోరుతున్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం సభను విజయవంతం చేసిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు -రవీందర్ యాదవ్

ఇదే స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో పని చేద్దాం కేటీఆర్ సూచనలు అందరం ఆచరిద్దాం ప్రతి ఒక్కరు పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేయాలి కాంగ్రెస్ వైపల్యాలు ప్రజల్లోకి తీసుకువెళదాం సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:శేరిలింగంపల్లిలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం సమావేశంను విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలకు పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. సభలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన సూచనలు ప్రతి ఒక్కరు పాటించాలి అన్నారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది అన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో పని చేయాలి అన్నారు. కెసిఆర్ చేసిన అభివృద్ధి తప్పితే కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమి లేదు అన్నారు. శేరిలింగంపల్లిలో మొదటి నుంచి పార్టీ కోసం పని చేసే వారికి రానున్న రోజుల్లో మంచి అవకాశాలు ఉంటాయి అన్నారు. కార్యకర్తలు పార్టీకి బలం అని కేటీఆర్ చెప్పారని, అదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరు పని చేయాలి అన్నారు. సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలోని అన్నీ డివిజన్ ల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు అని హర్షము వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లిలో బీ ఆర్ ఎస్ పార్టీ బలంగా ఉంది అన్నారు. రానున్న ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుంది అని రవీందర్ యాదవ్ తెలిపారు.



# అయ్యవారిపల్లి రోడ్డుకు మరమ్మతులు

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహకారంతో రోడ్డుకు మరమత్తులు చేయించిన బీఆర్ఎస్ నేత భీమారం వీరేశం సంతోషం వ్యక్తం చేసిన గ్రామాల ప్రజలు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఇటీవల కాలంలో భారీ వర్షాలకు కోతకు గురైన అయ్యవారిపల్లి వాగు రోడు ను మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ సహకారంతో బీఆర్ఎస్ నాయకుడు భీమారం



వీరేశం మరమత్తులు చేయించారు. టిప్పర్ల ద్వారా మట్టిని తరలించి రోడ్డును చదును చేశారు. వాహనాల రాకపోకలకు అనువుగా రోడ్డును బాగు చేసి గ్రామాల ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. కోతకు గురైన రోడ్డును స్వచ్ఛందంగా, సొంత నిధులతో బీఆర్ఎస్ నేతలు రోడ్డును బాగు చేయడం పట్ల అయ్యవారిపల్లి, చించోడు, భీమారం, దేపల్లి, ఉప్పరిగడ్డ తదితర గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# తొర్రూరులో ఘనంగా రెడ్డి సంక్షేమ పరివార్ 13వ వార్షికోత్సవం



తొర్రూర్ (లోకల్ గైడ్)తొర్రూరు మండలంలోని రెడ్డి గార్డెన్స్ లో రెడ్డి సంక్షేమ పరివార్, తొర్రూరు వారి ఆధ్వర్యంలో 13వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహంగా, అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి, హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వేడుకల్లో భాగంగా సమాజ సేవను ప్రధాన ధ్యేయంగా పెట్టుకున్న రెడ్డి సంక్షేమ పరివార్ తరపున, 13 మంది రెడ్డి వితంతువులకు కుట్టుమిషన్లు పంపిణీ చేసి, వారు ఆర్థికంగా మారేందుకు ప్రోత్సాహం కల్పించారు. అలాగే, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 34 మంది పేద రెడ్డి విద్యార్థులకు ఆర్థిక సహాయాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వారికి చేయూతనివ్వడం, విద్యను ప్రోత్సహించడం మనందరి బాధ్యత. రెడ్డి సంక్షేమ పరివార్ చేస్తున్న ఈ కార్యక్రమం అభినందనీయం అని అన్నారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అనాథలు, వితంతువులు, పేద విద్యార్థులకు చేయూతనివ్వడం ద్వారా సమాజం ముందుకు తీసుకెళ్లే మంచి ప్రయత్నం ఇది ఇలాంటి సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ నా సంపూర్ణ సహకారం ఉంటుంది అని పేర్కొన్నారు. ఈ వేడుకలో రెడ్డి సంక్షేమ పరివార్ అధ్యక్షులు ముద్దం విక్రమ్ రెడ్డి, కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, ట్రెజరర్ రవీందర్ రెడ్డి, అలాగే డా. రాజేందర్ రెడ్డి, అనుమండ్ల దేవేందర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసేలా కృషి చేసిన తొర్రూరు రెడ్డి సంక్షేమ పరివార్ సభ్యులు, స్థానిక రెడ్డి సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంకండి



కొడకండ్ల (లోకల్ గైడ్)పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, టి పి సి సి అధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం కొడకండ్ల పట్టణ ముఖ్యకార్యకర్తలసన్నాహక సమావేశంలోపాల్గొన్నకొడకండ్ల మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,మండల అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, ఇంచార్జి మంగళ్ళ పెల్లి, రామచంద్రయ్య ఆదివారం కొడకండ్లలో సీతారామ గార్డెన్లో గ్రామ పార్టీ అధ్యక్షులు మసురం రవీందర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ మాట్లాడుతూ, కొడకండ్ల మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు,ఏం పి టి సి, జడ్ పి టి సి, గ్రామపంచాయతీ,స్థానాలను గెలుచుకునేందుకు కాంగ్రెస్ పార్టీ విజయదిశలో ముందుకు నడిపించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ప్రజల మద్దతుతో మనం పాలకుర్తి నియోజకవర్గం నుంచి అధికస్థానాలలో విజయాన్ని సాధించి, రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఒక బహుమతిగా అందించి నప్పుడే మన నియోజకవర్గం కు,మరిన్ని అభివృద్ధి రంగాలలో,నిధులు మంజూరు చేయించుకోన వచ్చు అని అన్నారు. తాజా పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే, స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందని ఈ నేపథ్యంలో పార్టీ శ్రేణులు పూర్తి సన్నద్ధతతో ఉండాలని, వారు, కోఆర్డినేటర్లకు సూచించారు బూత్ స్థాయిలో, సమన్వయాన్ని పెంపొందించి, ప్రజలతో నేరుగా చర్చలు జరిపి, అభివృద్ధి, పారదర్శకత, ప్రజాస్వామ్యం పై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిబద్ధతను వివరిస్తూ ముందుకు సాగాలని ఆదేశించారుఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు తమ అభిప్రాయాలను తెలియజేస్తూ, పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. యువత శ్రామిక,కర్షక మహిళా అభ్యున్నతి కి భవిష్యత్తు ప్రజల ఆశయాలకు న్యాయం చేసే మార్గం కాంగ్రెస్ పార్టీయేనని అని ఈ సందర్భంగా వారు తెలిపారు. కొడకండ్ల మండల కేంద్రానికి 200 వందల కోట్ల రూపాయలతో మంజూరైన ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరుకు కృషి, మరియు టెక్స్ టైల్ పార్కుకు, త్వరలో పనులు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో , జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి, పాలకుర్తి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్,మాజీ సర్పంచ్ పసునూరి మధుసూదన్, మాజీ ఎంపీటీసీ అందే యాకయ్య,యూత్ అధ్యక్షులు దూది మేట్ల యాకేష్, మహిళా అధ్యక్షురాలు అందే శ్రీ వర్ణ ఏ ఎం సి డైరెక్టర్లు, దేశ గాని నాగరాజు, వనంమొహన్,బత్తుల వెంకన్న, టౌన్ యూత్ అధ్యక్షులు గఫూర్, పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ వ ఐతే రాజు,రాజు టౌన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మసురం మనోహర్,సీనియర్ నాయకులు, ఎరుకల సైదులు, కడారి శివరాములు, వీర్య నాయక్,మాజీ ఏఎంసీ డైరెక్టర్, దూలం సతీష్, పాలకుర్తి మాజీ దేవస్థానం డైరెక్టర్ అందే వెంకన్న, అందే మల్లేష్, అందే ఎల్లయ్య,వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ గంజాయి రవాణా చేస్తూ, విక్రయిస్తూ సేవిస్తున్న ఆరుగురు నిందితులను అరెస్టు

# ఒక జె సి ఎల్ ను పట్టుబడి చేసిన నకిరేకల్ పోలీసులు

వీరి వద్ద నుండి సుమారు 32,250/- రూపాయల విలువ గల (01) కిలో (290) గ్రాముల గంజాయి, (07) సెల్ ఫోన్ లు,ఒక స్కూటి, ఒక మోటార్ సైకిల్ ఒక ఆటో స్వాధీనం.

నకిరేకల్ పోలీస్ స్టేషన్ లో వివరాలు వెల్లడించిన సీఐ వెంకటేష్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్)అక్రమంగా గంజాయి రవాణా చేస్తూ విక్రయిస్తూ సేవిస్తున్న ఆరుగురు నిందితులను అరెస్టు చేసి ఒక జెసిఎల్ ను పట్టు చేసినట్టు నకిరేకల్ సిఐ వెంకటేష్ వెల్లడించారు. బుధవారం నకిరేకల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాల క్రయ, విక్రయాల పై ప్రత్యేక నిఘా పెట్టీ శనివారం నకిరేకల్ పోలీసులకు నకిరేకల్ పట్టణ శివారు లోని తాటికల్ రోడ్ లోని కుమ్మరి బావి దగ్గర్లోని చెట్ల పొదల వద్ద అక్రమంగా గంజాయి అమ్ముచున్నారని నమ్మదగిన సమాచారం రాగా యస్.ఐ లు బి. లచ్చిరెడ్డి ,జి .కృష్ణ చారి,తన సిబ్బంది తో యుక్తంగా అక్కడికి వెళ్ళి అక్రమ గంజాయి విక్రయిస్తున్న , కొనుక్కొని సేవిస్తున్న ఆరుగురు నిందితులను , ఒక జె సి ఎల్ ను పట్టుకొని వారి వద్ద నుండి (01) కిలోల (290) గ్రాముల గంజాయి, (07) సెల్ ఫోన్ లు, ఒక స్కూటి, ఒక మోటార్ సైకిల్ ఒక ఆటొను నిందితుల నుండి స్వాధీనపరచు కొన్నట్లు వివరించారు.

**నిందితుల వివరాలు :**

నల్లగొండ పట్టణానికి చెందిన1. సమీర్ ( పరారి)2. బోరింగ్ సంపత్ కుమార్.3. నకిరేకల్ పట్టణం తాటికల్ రోడ్డు కు చెందినయన్నమల్ల సాయిరాం,4, ఎస్ ఎల్ బి సి కాలనీకి చెందిన ముఖముల అఖిల్, 5. మూసి రోడ్డుకు చెందిన పల్లెబోయిన శివ 6. శాలిగౌరారం మండలం వల్లాల గ్రామానికి చెందిన బండారి వినయ్. 7. చిట్యాల మండలం కోమటికుంట గ్రామానికి చెందిన కుంచం నవీన్.8. ఒక బార నేరస్థుని అరెస్టు చేసినట్టు వెల్లడించారు.

## కేసు వివరాలు:

ఇట్టి గంజాయిని నల్లగొండ పట్టణానికి చెందిన -1 -2 అనువారు గత కొంతకాలంగా గంజాయి విక్రయిస్తూ సులువుగా డబ్బు సంపాదించాలనే ఆశతో, -1 గంజాయిని తనకు తెలిసిన వారి వద్ద నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసుకొని -2 వద్దకు రాగ, ఇద్దరు కలిసి నల్లగొండ, నకిరేకల్ మరియు సూర్యపేట పట్టణాలలో అమ్ముతుంటారు. అదే క్రమంలో నకిరేకల్ కు చెందిన -3 -4 అను వారిని పరిచయం చేసుకొని వారికి ఎక్కువ ధరకు గంజాయిని విక్రయిస్తాడు. వీరు గంజాయి సేవించడం అలవాటు ఉన్న వారికి పరిచయం ఉన్న -5,6,-7 జె సి ఎల్ -1 లకు ఒక్కొక్కరికి 50 గ్రాముల చొప్పున అమ్ముతున్నామని ఒప్పుకోగా వారి వద్ద నుండి (01) కిలోల (290) గ్రాముల గంజాయి, (07) సెల్ ఫోన్ లు, ఒక స్కూటి, ఒక మోటార్ సైకిల్ మరియు ఒక ఆటొను స్వాధీన పరుచుకొని వారిని ఆదివారం రిమాండ్ కి జువెనైల్ హోం కి తరలించారు. -1 సమీర్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు ఇతని కొరకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి త్వరలో పట్టుబడి చేసి గంజాయి ఎక్కడ నుండి విక్రయిస్తున్నారు అనే పూర్తి వివరాలు వెల్లడించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కేసులో నిందితులను నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి పర్యవేక్షణలో, నకిరేకల్ సి.ఐ.వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టుబడి చేసిన ఎస్.ఐ. బి. లచ్చిరెడ్డి,ఎస్.ఐ. జి. క్రిష్ణా చారి , సిబ్బంది వై. వెంకటేశ్వర్లు, కె. జనార్ధన్, బి. మధుకర్, ఎం. శ్రీనివాస్,ముజీబ్,వి. సురేష్, డి. శ్రీకాంత్,యం. నాగార్జున్ లను జిల్లా యస్పీ శరత్ చంద్ర పవార్అభినందించారు.

# నింగికి ఎగిసిన ఉద్యమ ధృవతార ధ్రువతారం

కామ్రేడ్. సురవరం సుధాకర్ రెడ్డి



తొర్రూరు(లోకల్ గైడ్)సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డిని హైదరాబాద్ ముగ్దుంభవన్ లో నివాళులర్పించిన తొర్రూర్ మండల నాయకులు సిపిఐ సీనియర్ నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు , సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, హైదరాబాద్ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ సుధాకర్ రెడ్డి కి, సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా అంతిమయాత్రలో పాల్గొని నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కామ్రేడ్ సుధాకర్ రెడ్డి , సమాజంలో పేదలు, కార్మికులు, రైతులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించడం తో పాటు, చట్ట సభలలో పోరాడినారని, వారు అన్నారు. విద్యుత్ చార్జీలు పెంపు, రైతు సంక్షోభం, కార్మికుల హక్కులు, వ్యక్తుల ఆర్థిక, సామాజిక హక్కుల రక్షణకు ఆయన జీవితం మొత్తం పోరాటం సాగించారని వారు అన్నారు. నిరుద్యోగ సమస్య నిర్మూలించి, అర్హులు అందరికి ఉద్యోగాలు ఇవ్వాలని, చేసిన ఉద్యమంలో కీలకంగా నిలిచి, యువజన, విద్యార్థుల రాజకీయ హక్కులకు గట్టిగా నిలిచారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కార్యదర్శి గట్టు శ్రీమన్నారాయణ, సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు గణపురం లక్ష్మణ్, అమ్మపురం గ్రామ శాఖ కార్యదర్శి బూరుగు యాదగిరి, రైతు సంఘం నాయకులు కోటగిరి యకాంతం, తదితరులు పాల్గొన్నారు.

# భార్యపై దాడి చేసిన భర్త

# తీవ్ర రక్తస్రావంతో అపస్మారక స్థితిలోకి బాధితురాలు

సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టిన ఎస్ ఐ లక్ష్మీ భార్గవి







ఖమ్మం జిల్లా :మధిర : లోకల్ గైడ్ :కుటుంబ కలహాలలో ఆగ్రహానికి గురైన భర్త భార్యపై మారణాయుధంతో ఆమెపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన మధిర మండల పరిధిలోని మాటూరు గ్రామం బీసీ కాలనీలో చోటుచేసుకుంది. స్థానికులు సమాచారం శనివారం అర్ధరాత్రి జరిగినట్లుగా తెలుస్తుంది. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చిల్ల సూర్యనారాయణ ప్రైవేట్ లారీ డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. అరకొర ఆర్థిక సమస్యలు కుటుంబ భారంతో భార్యాభర్తల మధ్య నెలకొన్న మనస్పర్ధల కారణంగా డ్రైవర్ విధులకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చిన క్రమంలో భర్త సూర్యనారాయణ భార్య సాయి నాగలక్ష్మి(26) తో చిన్న సమస్యపై ఘర్షణపడ్డారని, ఈ క్రమంలో తీవ్ర ఆగ్రహానికి గురైన సూర్యనారాయణ అందుబాటులో ఉన్న మారణాయుధంతో భార్యపై దాడికి దిగినట్లు, ఈ దాడిలో నాగలక్ష్మి మెడపై బలమైన ఘాట్లు పడి రక్తస్రావం కావడంతో బాధితురాలు కేకలు వేసుకుంటూ ఇంట్లో నుండి రోడ్డుపైకి వచ్చి కింద పడిపోవడంతో బయటికి వచ్చిన స్థానికులు 108 అంబులెన్స్ సహాయంతో ఆమెను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. నాగలక్ష్మి మెడపై బలమైన గాయంతో తీవ్ర రక్తస్రావం కావడంతో ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సంఘటన జరిగిన సమాచారాన్ని తెలుసుకున్న మధిర రూరల్ ఎస్ ఐ లక్ష్మీ భార్గవి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని విచారణ నిర్వహించారు. స్థానికులతో ఆదివారం ఉదయం మరోసారి పరిశీలన సందర్భంగా విచారణ నిర్వహించిన ఆమె నిందితునిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సూర్యనారాయణ దంపతులకు ఇద్దరు మగ పిల్లలు ఉండగా ప్రస్తుతం నాగలక్ష్మి గర్భవతిగా ఉన్నట్లు, బాధితురాలు అమాయకురాలుగా, అణుకువగా ఉంటుందని స్థానికులు తెలిపారు. సూర్యనారాయణ ఆమెపై గతంలో కూడా దాడి చేసి కొట్టినట్లు నమోదైన కేసు పోలీస్ రికార్డుల్లో ఉన్నట్లు ఈ సంఘటన అనంతరం గ్రామంలో పలు విధాలుగా చర్చించుకోవడం గమనార్హం

# హనుమాన్ మందిర నిర్మాణం కోసం చేయుత.

- రూ.10 లక్షల ప్రొసిడింగ్ మంజూరు చేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

- హర్షం వ్యక్తం చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య.




లోకల్ గైడ్/కొట్ పల్లి: కోటిపల్లి గ్రామంలో నిర్మిస్తున్న హనుమాన్ మందిర్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేయూత అందించారు. ఆదివారం మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని కలిశారు. కోటపల్లి గ్రామంలో నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయం, కాంపౌండ్ వాల్ నిర్మాణం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే రూ .10 లక్షల రూపాయల ప్రొసీడింగ్ ఇవ్వడం జరిగింది. అలాగే పద్మశాలి కమ్యూనిటీ హాల్, మైనార్టీ కమిటీ హాల్ నిర్మాణం గురించి సహాయ సహకారాలు అందిస్తానని భరోసానిచ్చారు. ఈ నేపథ్యంలో అడిగిన వెంటనే భారీగా ఆర్థిక సహాయాన్ని అందించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని శాలువతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీచైర్మన్ అంజయ్య, మాజీ సర్పంచ్ లు జ్ఞానేశ్వర్, శివానందం, కృష్ణ, చేపల సంఘం మాజీ చైర్మన్ నక్కల బందయ్య, గ్రామ పెద్దలు అమర్నాథ్, పంతులు, కిరణ్ సెట్, చిత్ర శేఖర్, చాకలి రమేష్, కిట్టు సెట్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల ట్రస్ట్ ద్వారా మృతునీ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేతట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 25 (కల్వకుర్తి) కల్వకుర్తి మండలంలోని జీడిపల్లి గ్రామానికి చెందిన కోళ్ల పెంటయ్య ఆకస్మికంగా మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ కల్పన కృష్ణయ్య, మాజీ ఉప సర్పంచ్ మహ్మద్ ఖాజ, గ్రామబి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య, నాయకులు పర్వతాలు.లాలయ్య గౌడ్, శివ, రామస్వామి,సాదిక్, తిరుపతయ్య. సాయిలు. ఆంజనేయులు. శ్రీశైలం. బదిగయ్య గారు, తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎంపిక




లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:వాలీబాల్ అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవం గా ఎన్నుకోవడం జరిగింది నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పైకాభవన్లో ఆదివారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ యొక్క పదవీకాలం ముగియడంతో తిరిగి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది నాగర్కర్నూల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఎన్నికలకు ఎన్నికల పరిశీలికులుగా తెలంగాణ రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు హనీఫ్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ పరిశీలకులుగా చిన్న వీరయ్య, నాగర్ కర్నూల్ జిల్లా డి వై ఎస్ ఓ నుండి అమర్ స్పోర్ట్స్ పరిశీలకులుగా హాజరయ్యారు ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా పోచప్ప ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, సహాయ కార్యదర్శి, కోశాధికారిగా, నామినేషన్లు రావడంతో వీరికి పోటీగా ఎవరు నామినేషన్ వేయకపోవడంతో జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఎన్నికల అధికారి పోచప్ప ప్రకటించారు తదనంతరం జిల్లా నూతన అధ్యక్షులుగా వంకేశ్వరం నిరంజన్, ఉపాధ్యక్షులుగా ఊరుకొండ శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పశుల వెంకటేష్, సహాయ కార్యదర్శిగా వీరప్ప వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, కోశాధికారిగా పోతుల సత్యనారాయణ వ్యాయామ విద్య ఉపాధ్యాయులను ఎన్నుకున్నారని తెలంగాణ రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ పరిశీలకులు హనీఫ్ తెలియజేశారు నాగర్ కర్నూల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఎన్నికలకు జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు,నాగర్ కర్నూల్ డివిజన్ ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొత్త యాదగిరిరావు, నాగర్ కర్నూల్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నరసింహ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఇంచార్జ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ సామ రమేష్, .రవికుమార్ సత్యనారాయణ , స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ బి. రాజన్ గౌడ్, కృష్ణ %రాజు%, మాజీ కౌన్సిలర్ ఆలూరి నరేందర్, క్రీడాకారులు శ్రీశైలం, ఆనంద్, గణేష్, తదితరులు పాల్గొన్నారని నాగర్ కర్నూల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పశుల వెంకటేష్ తెలిపారు.

## సింగల్ విండో చైర్మన్ ల గడువు పొడిగింపు పై ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు

ఎమ్మెల్యే నీ సన్మానించిన సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 25 (కల్వకుర్తి) డిసిసిబి డైరెక్టర్లు, సింగల్ విండో చైర్మన్ ల గడువును ఈనెల 15 నుంచి మరో ఆరు నెలలు పొడిగించడం పట్ల కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నీ ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ మరియు సింగల్ విండో పాలకవర్గం కలిసి సన్మానించి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి లకు డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీతా నరసింహ సింగల్ విండో పాలకవర్గంతో హైదరాబాద్ లోని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్వగృహంలో కలుసుకొని ఆయనను సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ రైతుల సమస్యలు తెలిసిన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆలోచించి రైతులకు సింగల్ విండోలు వెన్నుముక్కలాగా నిలవాలని ఉద్దేశంతో డైరెక్టర్లు చైర్మన్ ల గడువును మరో ఆరు నెలలు పొడిగించడం వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ సింగల్ విండో వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, డైరెక్టర్లు జోగు వీరయ్య, బేలి వెంకటయ్య, దొల్యా నాయక్, సేవ్య నాయక్, జంగమ్మ రమేష్, వికాస్, సీఈఓ దేవేందర్, సింగల్ విండో సిబ్బంది అల్లాజీ, పద్మాకర్, గోవిందాయ పల్లి మాజీ ఉపసర్పంచ్ ఎల్లా గౌడ్ తదితరులు ఉన్నారు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

మండల అధ్యక్షుడు డోకూరి

ప్రభాకర్ రెడ్డి సీనియర్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 25 (కల్వకుర్తి) తలకొండపల్లి మండలం లోని వెంకటాపూర్ గ్రామంలో నిర్ద వెల్లి శ్రీరాములు అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది ఇట్టి విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్ ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ ఎండి కాసు శ్రీనివాస్ రెడ్డి మృతుడి కుటుంబ సభ్యుల ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 4000 వేల రూపాయలు ఆర్థిక సహాయం స్థానిక నాయకుల ద్వారా అందించారు.ఈ కార్యక్రమంలో అంజన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు సోప్పరి రాము, గొర్రె అంజయ్య, నాయకులు డిల్లి ఆంజనేయులు, సొప్పరీ శ్రీను, రావి చెట్టి ఆంజనేయులు, సోప్పరి తిరుపతి,సోప్పరి మహేష్, గొర్రె రాములు, గొర్రె శ్రీకాంత్, తాండ్ర మహేష్ , తాండ్ర ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల వెంకటేష్ నీ మర్యాద పూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా

పనిచేయాలిబిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 25 (కల్వకుర్తి) కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు హైదరాబాదులోని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ నీ వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి అని ఆయన అన్నారు. గ్రామ తాజా మాజీ సర్పంచ్ సుశీల ఈశ్వరయ్య, మాజీ ఉప సర్పంచ్ మైబు యాదవ్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు యాకుబ్ పాషా, రమేష్, లక్ష్మణ్, పరశురాములు, ఈదమయ్య,ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నల్లగొండకు రానున్న మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదరం రాజనర్సింహ

జిల్లా కేంద్ర ఆస్పత్రిలో

రూ.1కోటి 50లక్షలతో లాప్రోస్కోపిక్ యూనిట్ ప్రారంభం.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్ )రాష్ట్ర రోడ్లుభవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మరియు వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం,సైన్స్%ఽ%టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా సోమవారం జిల్లా కేంద్రానికి రానున్నారు.ఉదయం ఉదయం 10 గంటలకు హైదరాబాదులోని బేగంపేట ఎయిర్పోర్ట్ నుంచి బయలుదేరి 10:30 గంటలకు నల్గొండలోని ఎన్జీ కళాశాల గ్రౌండ్ కు చేరుకుంటారు. అక్కడి నుంచి జిల్లా కేంద్ర ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు చేరుకుని కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 1 కోటి 50 లక్షలతో ఏర్పాటు చేసిన లాప్రోస్కోపిక్ సర్జరీ యూనిట్ ను మంత్రులు ప్రారంభిస్తారు.అనంతరం 11:15 మెడికల్ కళాశాలకు చేరుకొని కళాశాల విద్యార్థులతో మాట్లాడుతారు. మెడికల్ కళాశాలలో కార్యక్రమం ముగిసిన అనంతరం క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో లాప్రోస్కోపిక్ సర్జరీ యూనిట్ ప్రారంభోత్సవం, మెడికల్ కళాశాలలో వైద్య విద్యార్థులతో జరిగే కార్యక్రమంలో మంత్రులతో పాటు ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రాలజీ హాస్పిటల్ చైర్మన్, పద్మ విభూషన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ జివి.రావు, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొనున్నారు.

## రమేష్ బాబు ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవ కమిటీ ఎన్నిక



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 25 (కల్వకుర్తి) కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జరిగే శ్రీ దేవి శరన్న నవరాత్రి ఉత్సవా కమిటీ అధ్యక్షులుగా కల్వకుర్తి పట్టణానికి చెందిన గందే రవి , కల్మి చర్ల గోపాల్ ని కమిటీ ఫౌండర్ జూలూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో గంధం రమేష్, బిచ్చాని బాలకృష్ణ,కల్వ మనోహార్ ర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం కొత్త బస్టాండ్ పక్కన ప్రారంభించబడిన పిస్తా హౌస్ హెూటల్ నిర్వహణపై బెంబేలెత్తుతున్న ప్రజలు



ఖమ్మం : లోకల్ గైడ్ :మిగిలిపోయిన వ్యర్థ పదార్థాలను ఇష్టం వచ్చినట్లు రోడ్డు పక్కన పడేయడంతో పరిసరాలు అపరిశుభ్రంగా తయారవడమే కాకుండా, నాన్ వెజ్ వ్యర్థాలను తినడానికి వచ్చిన వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తూ స్థానికులను పరుగులు పెట్టిస్తున్నాయి.కిచెన్ కోసం ఏర్పాటు చేసే చిమ్నీల బ్లోయర్లు పై అంతస్తులో ఏర్పాటు చేయకుండా బిల్డింగ్ మొదటి అంతస్తులో ఏర్పాటు చేయడంతో విపరీతమైన శబ్దం కాలుష్యంతో పాటు దాని నుండి వెలువడే విష రసాయనాలు క్లోరోఫ్లోరో కార్బన్లు గాలిని కలుషితం చేస్తూ పక్కన ఉన్న గృహ సముదాయాలకు ఇబ్బందికరంగా మారాయి. ఈ హెూటల్ వెనుక భాగాన బస్టాండ్ ఉండటంతో బ్లోయర్లనుండి వెలువడే విషవాయులు ఆ ప్రాంతమంతా విస్తరించడం వలన దగ్గులు, తుమ్ములతో ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారుతుంది. ప్రజల ఇబ్బందులను ఏ మాత్రం పట్టించుకోకుండా లాభాలే ధ్యేయంగా హెూటల్ యాజమాన్యం ప్రవర్తిస్తుంటే, పట్టించుకోవాల్సిన మున్సిపల్ అధికారులు సదరు హెూటల్ వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

## ఎమ్మెల్యే సహకారంతో బాధితురాలికి 2,50,000 ఎల్ ఓ సి అందజేత



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 25 (కల్వకుర్తి) కడ్తల్ మండల కేంద్రంలోని గురిగళ్ళ మంజులకు ఎమ్మెల్యే సహకారంతో మంజూరైన 2,50,000 ఎల్ ఓ సి అందించిన కాంగ్రెస్ పార్టీ జిల్ల కార్యదర్శి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యటా నరసింహ జిల్లా కార్యదర్శి బిక్య నాయక్,కడ్తాల్ మండల అధ్యక్షుడు భీచ్యా నాయక్, హన్మా నాయక్, డైరెక్టర్ చేగురి వెంకటేష్ గురిగళ్ళ లక్ష్మయ్య , సత్యం, మల్లేష్ గౌడ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ధశరత్, నరేష్, మరియు ఇతర పాల్గొన్నారు.

## శ్రావణ మాసం ముగింపు సందర్బంగా పోచమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి..





హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): బాలసముద్రం, శ్రీనివాస్ నగర్ వడ్డెర కాలనీ , తెలంగాణ సంస్కృతికి నిలువుటద్దం శ్రావణ మాస బోనాలు నిన్నటితో ముగిసిన సందర్భంగా బాలసముద్రం లోని పోచమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదాన వితరణ చేసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి .తొలుత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే నాయిని.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షులు వల్లెపు రమేష్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ బొంత సుజాత సారంగం, 30 వ డివిజన్ కార్పొరేటర్ రావుల కోమల-కిషన్, నాయకులు పల్లపు రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డప్పు వాయిద్యం చాలా అరుదైన కళ

## డప్పు వాయిద్యంలో ఏం ఫీల్ పరిశోధన పూర్తి చేసిన అనిల్ కుమార్




వికారాబాద్ జిల్లా (లోకల్ గైడ్) తెలంగాణ:ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, సౌజన్యంతో అనిల్ ఆర్ట్ బీట్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో సూర్యభగవంతరావు డప్పు కళా విన్యాసం ఒక పరిశీలన పుస్తక ఆవిష్కరణ ఆగస్ట్ 23 నాడు అంతర్జాతీయ వేదిక రవీంద్ర భారతి లో ఘనంగా జరిగింది. డప్పు నేర్చుకునే విధానంపై వచ్చిన మొట్టమొదటి పుస్తకం. పుస్తక ఆవిష్కరణకు అతిథులుగా బలగం మూవీ డైరెక్టర్ వేణు, పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం పద్మజా రెడ్డి , సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్టార్ ఆచార్య బట్టు రమేష్ , జానపద కళల శాఖ పూర్వ శాకాధిపతి ఆచార్య బిట్టు వెంకటేశ్వర్లు , ఆచార్య వెంకటరామయ్య , సంస్కార భారతి రాష్ట్ర సంఘటన మంత్రి జమాల్పూర్ నిరంజన్ పుస్తకాన్ని ఆవిష్కరించి పుస్తకం గురించి మాట్లాడుతూ....డప్పు వాయించే వ్యక్తిపై ఎం పిల్ పరిశోధన చేయడమే ఒక ఎత్తు అయితే డప్పు నేర్చుకునే విధానాన్ని వివరించడం మరో ఎత్తు అని ఇందులో రెండు పరిశోధనలు కలిసి ఉన్నాయన్నారు. ఇది చాలా గొప్ప విషయం అంటూ ఆచార్య బట్టు రమేష్ అన్నారు, డప్పు వాయించేటప్పుడు చూస్తే ఎంత కష్టమో అనుకునేదాన్ని నేర్పించేటప్పుడు చాలా సులభమైన రీతిలో నేర్పిస్తూ ఎలా నేర్చుకోవాలో అనే విధానాన్ని కూడా పుస్తకంలో వివరించాడు, నా తర్వాతి సినిమాలో లో డప్పు వాయిద్యానికి సంబంధించిన కొన్ని సన్నివేశాలు ఉన్నాయి అందుకు గాను నేను నా సినిమాలో హీరో అనిల్ కుమార్ తో డప్పు నేర్చుకుంటున్నాము అనీ బలగం మూవీ డైరెక్టర్ వేణు అన్నారు, పద్మ శ్రీ డాక్టర్ పద్మజా రెడ్డి మాట్లాడుతూ అనిల్ కుమార్ తో కలిసి నేను కూడా కాకతీయం అనే ప్రాజెక్ట్ చేస్తున్నాను దాంట్లో అనిల్ కుమార్ డప్పు జతులకు అనిల్ కుమార్ డప్పు జతులు కంపోజ్ చేస్తున్నాము అని అన్నారు అనిల్ కుమార్ ఎంపీ ఫీల్ పరిశోధనకు సూపర్వైజర్ అయినటువంటి వెంకటరామయ్య మాట్లాడుతూ 120 మంది ఏంపిల్ ప్రవేశాలు పొందితే అందరికంటే ముందు అనిల్ పూర్తి చేశాడు అన్నారు.ఎంత కష్టమైనా పరిశోధన అయినా తాను అన్ని చోట్లకు తిరుగుతూ సకాలంలో పూర్తి చేసి పుస్తకం రూపంలో తీసుకొచ్చాడు అంటూ ఆయన కితాబిచ్చారు .అప్పటి కాలంలో డప్పు వాయిద్యం అంటేనే రవీంద్ర భారతి వంటి వేదికలు ఎక్కనివ్వలేదు అలాంటిది ఈరోజు మోత్కూరి అనిల్ కుమార్ డప్పు జతులతో శాస్త్రీయ నృత్యం మరియు మృదంగంతో జుగల్బందీ ప్రోగ్రాం చాలా కొత్తగా ప్రయోగాత్మకంగా చేశారని చాలా అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు అంటూ అందరూ అభినందించారు ఇలాంటి ప్రదర్శనలు ఇంకెన్నో చేయాలి అన్నారు. అది చాలా గొప్ప విషయం అంటూ మాట్లాడారు, జమాల్పూర్ నిరంజన్ మాట్లాడుతూ అనిల్ కుమార్ దేశంలోని వివిధ రాష్ట్రాలలో తిరుగుతూ ఆ రాష్ట్రాల యొక్క సాంప్రదాయాలను తెలుసుకుంటూ ఎం పిల్ పరిశోధనలను త్వరగా పూర్తిచేసి పుస్తకం రూపంలో దాన్ని ముద్రించడం చాలా అభినందనీయం అన్నారు. ఈ పుస్తకం ఎంతో మందికి ఉపయోగపడుతుంది అని చరిత్రలో నిలిచిపోయేదిగా ఉంటుంది అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లాకు సంబంధించిన 10 మంది జానపద కళాకారులకు సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో రెండు వందల కంటే ఎక్కువ మంది పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ ఏర్పాటు చేసిన డప్పు, కూచిపూడి, మృదంగం జుగల్బందీ అందరిని ఆకర్షితులను చేసింది ఇలాంటి ప్రయోగాలు ఎన్నో చేయాలి అంటూ అందరూ ప్రశంసించారు. చివరగా పుస్తక రచయిత అనిల్ కుమార్ మాట్లాడుతూ డప్పు నేర్చుకునే విధానం అందరికీ అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ పుస్తకం రాయడం జరిగింది అన్నారు. ప్రస్తుతం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో డప్పు వాయిద్యంపై పీహెచ్ డి చేస్తున్నాను అని ఆ గ్రంథంలో ఇంకా వివరంగా అన్ని విషయాలను పొందుపరుస్తాను అంటూ పుస్తక ఆవిష్కరణకు అందరూ వచ్చి విజయవంతం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## లంబడి హక్కుల పోరాట సమితి నూతన కమిటీ ఎన్నిక



తుర్కపల్లి, ఆగస్టు 24 (లోకల్ గైడ్)తుర్కపల్లి మండల కేంద్రంలో లంబడి హక్కుల పోరాట సమితి యువజన విభాగం గిరిజన విద్యార్థి సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. తుర్కపల్లి మండలాల లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షునిగా మాలోతు రమేష్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ కావూరి తిరుపతి, ఉపాధ్యక్షులు రమేష్ నాయక్, యువజన మండల అధ్యక్షుడు వాంకుడోత్ సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ నవీన్ నాయక్, ఉపాధ్యక్షులు లావూరి సుమన్, గిరిజన విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు బానోతు సాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ వాక్కుడోత్ మహేందర్, ప్రధాన కార్యదర్శి చిన్న నాయక్ లకు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన అధ్యక్షుడు దిరావత్ రవీనాయక్, కార్యదర్శి మోహన్ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెగావత్ శేఖర్ నాయక్, దిరావత్ రమేష్, జివిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ హరి కుమార్ నాయక్, గుగులోతు నరేష్ నాయక్, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, సురేష్ నాయక్, బంజారా నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## జనగామ పట్టణ కురుమ సంఘం ఏకగ్రీవం



జనగామ టౌన్ (లోకల్ గైడ్):- జనగామ పట్టణంలోని శ్రీ బీరప్ప స్వామి దేవాలయంలో జనగామ కురుమ సంఘం గౌరవ అధ్యక్షులు మోటే లింగయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు సేవెల్లి సంపత్, జిల్లా అధ్యక్షులు కంచె రాములు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జనగామ పట్టణ అధ్యక్షులుగా బాల్దే మల్లేశం, కార్యదర్శిగా జూకంటి శ్రీశైలం, కోశాధికారిగా కేమిడీ ఉపేందర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులు బాల్దే మల్లేశం మాట్లాడుతూ రెండు సంవత్సరాలలో శ్రీ బీరప్ప స్వామి దేవాలయం నిర్మాణం పూర్తి చేసి, బీరప్ప స్వామి పండగ ఉత్సవాలను నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పెద్ద కురుమలు మోటే పర్వతాలు, మోటే శ్రీశైలం, మోట శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి జాయ మల్లేశం, కోపగ గౌరవాధ్యక్షులు కర్రె కృష్ణ,కోపా అధ్యక్షులు కడకంచి మధుసూదన్ కోపా కార్యదర్శి మంత్రి శ్రీశైలం, కోపా కోశాధికారి ఎండ్రు వైకుంఠం, మాజీ కౌన్సిలర్ కర్రె శ్రీను, బాల్దే ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత




మిడ్జిల్ ఆగస్టు 24(లోకల్ గైడ్):మిడ్జిల్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోమ అంజి రెడ్డి తల్లి దోమ యాదమ్మ కి ముఖ్యమంత్రి సహాయనిధి 18500 రూపాయల చెక్కును ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు దోమ అంజి రెడ్డికి అందజేశారు. ఎమ్మెల్యే జనంపల్లి అనురుధ్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు ఈ కార్యక్రమం లో నరసింహులు గుప్తా, నరేందర్ రెడ్డి, ఎండి జహీర్, ఉస్మాన్, కోట్ల పర్వతాలు, మామిడి అశోక్, ఆజాం, కుమార్, కోట్ల ఆంజనేయులు, లింగం, బాలస్వామి,మిడ్జిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## గర్భవతైన భార్యను హతమార్చి, ముక్కలు ముక్కలుగా చేసిన భర్త..!



వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్ :మేడ్చల్ జిల్లా మేడిపల్లి పరిధి బాలాజీహిల్స్‌లో దారుణం చోటు చేసుకుంది. గర్భవతైన భార్యను చంపి మృతదేహాన్ని ముక్కలు ముక్కలు చేశాడో భర్త. వికారాబాద్ జిల్లా కామారెడ్డిగూడకు చెందిన స్వాతి (25), మహేందర్ రెడ్డి ప్రేమవివాహం చేసుకొని బోడుప్పల్‌లో నివాసం ఉంటున్నారు. గత కొంతకాలంగా వీరిమధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే భార్యను హతమార్చి.. అనంతరం శరీరభాగాలను కవర్‌లో ప్యాక్ చేసి.. బయటకు తీసుకెళ్లి పడేసేందుకు సిద్ధమయ్యాడు.గది నుంచి శబ్దాలు రావడంతో పొరుగింటి వ్యక్తులు వెళ్లి చూశారు. కవర్‌లో ఉన్న శరీర భాగాలను గుర్తించి పోలీసులకు సమాచారమివ్వడంతో విషయం బయటపడింది. నిందితుడు మహేందర్‌రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో స్వాతి కాళ్లు, చేతులు, తల వేరు చేసి మూసీలో వేసినట్లు మహేందర్‌రెడ్డి చెప్పడంతో వాటి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఛాతీ భాగాన్ని మాత్రమే స్వాధీనం చేసుకున్నారు. హత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు.

## ఈ నెల 26 న జడ్చర్ల కు మందకృష్ణ మాదిగ రాక



మిడ్జిల్ ఆగస్టు 24(లోకల్ గైడ్):ఆగస్టు 26న జడ్చర్ల పట్టణంలోని శ్రీవెంకటేశ్వర, దేవాలయం, పక్కన సలేహ కన్వెన్షన్ ప్యాలెస్ లోఉదయం,10 గంటలకు వికలాంగుల, వృద్ధులు, వితంతువుల, చేయూత, పెన్షన్ దార్ల సన్నాహక సదస్సు ను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగాల సురేష్ మాదిగ తెలిపారు ఆదివారం దోనూర్ గ్రామంలోని పెన్షన్ ధరూలతో సమావేశాము నిర్వహించారు

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్నాక సమావేశానికి ముఖ్య అతిథులుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ విచ్చేయనున్నారనికాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి వికలాంగుల పెన్షన్ 6000 కు పెంచాలి, వృద్ధులు, వితంతువుల, ఒంటరి మహిళలు, ఇతర పెన్షన్లను, 4000 పెంచాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు నర్సిములు, జిల్లా ఇన్చార్జ్ బిక్షపతి మాదిగ కో ఇంచార్జి శివ కుమార్, నాయకులు వెంకటయ్య, జంగయ్య, గ్రామ ప్రజలు బాల్లయ్య, జంగయ్య,సీతయ్య,రామయ్య, బక్కయ్య శంకరయ్య, ఎల్లమ్మ, లక్ష్మమ్మ,బీమమ్మా,జంగమ్మ, మైసమ్మ, రాములమ్మ, సుక్కమ్మ చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు

# రాజకీయాలకు అతీతంగా పేదలకు సంక్షేమ పథకాలు అమలు

## రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



ఖమ్మం : లోకల్ గైడ్ : రాజకీయాలకతీతంగా పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి తుమ్మల ఆదివారం ఖమ్మం 57వ డివిజన్ రమణ గుట్ట ప్రాంతంలో 2 కోట్ల 36 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 57వ డివిజన్ ప్రాంతంలో పేదలు ఎక్కువ ఉన్నారని స్థానిక నాయకులు కోరగా ప్రభుత్వం నుండి వచ్చిన నిధులను అధికంగా ఇక్కడ కేటాయించడం జరిగిందని అన్నారు. ఖమ్మం నగరంలో 2000 ఇండ్లు మంజూరు చేస్తే కేవలం 57వ డివిజన్ పరిధిలో 200 పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు విడతల వారీగా ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఈ ప్రాంతంలో పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ సాధ్యం ఉన్నంత వరకు కృషి చేస్తామని, రాజకీయాలకతీతంగా నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలని, లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకునేలా చూడాలని, డివిజన్ లో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రైయిన్ల నిర్మాణం వంటి అభివృద్ధి



పనులు నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. ఒకసారి చేసిన అభివృద్ధి పని పది కాలాల పాటు నిలిచి పోవాలన్నారు. పాఠశాల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని, వర్షాకాలం ముగిసిన వెంటనే పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు, సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ్ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులు, రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలను పేదల ఇంటి వద్దకు వెళ్లి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని మాట్లాడుతూ పేదల అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్న మంత్రి తుమ్మల కృషి ఫలితంగా 230 మంది లబ్ధిదారులకు 57వ డివిజన్ లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం సరఫరా, రేషన్ కార్డులను జారీ చేశామన్నారు. ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని, ఇండోర్ పట్టణంలో పాటిస్తున్న పారిశుధ్య చర్యలను మన ఖమ్మం నగరంలో కూడా అమలు చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. మురుగు కాల్వలలో ప్లాస్టిక్ కవర్లు పడేయవద్దని అన్నారు. అనంతరం మంత్రి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డీ పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, మునిసిపల్ ఇంజినీరింగ్ ఖమ్మం డివిజన్ కార్య నిర్వాహక ఇంజనీర్ వీ రంజిత్, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రంజని తాండాలో ఘనంగా తిజ్ పండుగ వేడుకలు



నిర్మల్ : లోకల్ గైడ్ :నిర్మల్ జిల్లా ఆదివారం కుబిర్ మండలంలోని రంజని తాండాలో గోర్ బంజారా సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ తిజ్ పండుగను గ్రామస్థులు ఎంతో ఉత్సాహంగా జరిపారు. ఈ వేడుకల్లో భాగంగా మహిళలు సంప్రదాయ ధోనలతో అలంకరించి, ప్రత్యేక గీతాలకు అనుగుణంగా ధోన అడుగులతో అలరించారు.పండుగ ఉత్సాహాన్ని మరింతగా పెంచుతూ, గ్రామానికి చెందిన అభిమాన హీరో రాథోడ్ ఆకస్మికంగా తాండాలో కనిపించగా, అక్కడి యువత మరియు మహిళలు అతడిని దొన పటుకుని తమ అభిమానాన్ని చాటుకున్నారు. రాథోడ్ హాజరయ్యే సరికి పండుగ సందడి ఇంకాస్త పెరిగింది.ఈ వేడుకలు గ్రామ యువతకి మరియు చిన్నారులకు తమ బంజారా జాతి సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని నేర్పించే విధంగా ఉండటంతో, పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. తిజ్ పండుగ సందర్భంగా మహిళలు ప్రత్యేకంగా ఉపవాసం ఉండి, కుటుంబ సమృద్ధి కోసం ప్రార్థనలు చేయడం ఈ సంస్కృతికి ప్రత్యేకత.ఇలా రంజని తాండాలో తిజ్ పండుగ వేడుకలు ఘనంగా జరగడం గ్రామంలో ఆనందాత్మక వాతావరణాన్ని తీసుకొచ్చింది

## సిపిఎస్ రద్దు పి ఆర్ టి యు తెలంగాణ ధ్యేయం: హర్షవర్ధన్ రెడ్డి.




నిర్మల్ : లోకల్ గైడ్ :తెలంగాణ రాష్ట్రంలోనీఉద్యోగ, ఉపాధ్యాయులకు వెన్నుపోటు పొడిచి నాటి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు తీసుకువచ్చిన సిపిఎస్ విధానం రద్దు చేయించడమే ధ్యేయంగా పి ఆర్ టి యు తెలంగాణ ఉపాధ్యాయ సంఘం పని చేస్తున్నదని ,సాధించి తీరుతామన్న విశ్వాసాన్ని సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు గాలి రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి వ్యక్తపరిచారు. ఆదివారం హైదరాబాదులోని ఇందిరాపార్క్ నందు పి ఆర్ టి యు తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించబడిన వివరణ దీక్షను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన సమరములు రాజకీయ నాయకునిగా పాల్గొన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు రాష్ట్రం సాధించుకున్న తర్వాత సిపిఎస్ విధానాన్ని రద్దుపరిచి ఓ పి ఎస్ విధానాన్ని అమలుపరచడం జరుగుతోందని ఉద్యోగులకు భరోసా కల్పించడం జరిగిందన్నారు. అనంతరం 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ జరిగి ముఖ్యమంత్రిగా పదవీ చేపట్టగానే మాట మార్చి ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ద్రోహం తల పెట్టారని విమర్శించారు. నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలోనీ ప్రభుత్వ ఉద్యోగులకు అమలు పరచబోయే పింఛన్ విధానాన్ని కేంద్రంలోని పీఎఫ్ఆర్డీఏ అడగడం జరిగిందన్నారు. సమాధానంగా 2014 ఆగస్టు 23వ తేదీన సిపిఎస్ విధానాన్ని ఎన్నుకొని నాటి ముఖ్యమంత్రి జారీ చేసిన జీవో 28 రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయుల జీవితాలను అంధకారంలోనికి నెట్టి వేయడం జరిగిందని ఆవేదన వ్యక్తపరిచారు. తెలంగాణ లో నిజమైన విద్రోహ దినం జూన్ 28 అన్నారు. సిపిఎస్ విధానానికి వ్యతిరేకంగా గళం ఎత్తి 2017 ఆగస్టు 23న ఇందిరా పార్కు నందు పిఆర్టియు తెలంగాణ ఆధ్వర్యంలో నిరసన సభను నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. సిపిఎస్ రద్దు అంశం 2018, 2023 కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చిందన్నారు. నాటి పిసిసి అధ్యక్షుడు నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర సందర్భంగా సిపిఎస్ రద్దును సమర్థించడం జరిగిందన్నారు. హిమాచల్ ప్రదేశ్ లో జరిగిన ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ సిపిఎస్ రద్దుకు వాగ్దానం చేసి అమలు పరచడం జరిగిందన్నారు. సిపిఎస్ రద్దు పరచడం వల్ల తెలంగాణ రాష్ట్రంలోని 2 లక్షల 70 వేల ఉద్యోగ, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వానికి మేలు జరుగుతుందన్నారు. సిపిఎస్ ఉద్యోగుల ఖాతాల్లో పది శాతం రాష్ట్ర ప్రభుత్వవాటాగా317 కోట్లు ప్రతినెల జమ చేయడం జరుగుతుందన్నారు. సిపిఎస్ విధానం రద్దు పరిస్థితి ప్రతి ఏటా సుమారు 4000 కోట్ల ప్రజాధనం మిగులుతుందన్నారు. పి ఆర్ టి యు తెలంగాణ సంఘం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి సిపిఎస్ రద్దు అంశంతో పాటు 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలుపరచుటకు ముఖ్యమంత్రినీ ఒప్పిస్తామన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తపరిచారు. దీక్ష శిబిరంలో రాష్ట్ర అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు చెన్నయ్య, రత్నాకర్ రావులు రాష్ట్రంలోని 33 జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా వైద్యశాల డాక్టర్ రామయ్య కు ఘనంగా సన్మానం



లోకల్ గైడ్ ఆగస్టు 24 సూర్యాపేట జిల్లా ప్రతినిధి జహీర్ సూర్యాపేట వైద్యరంగంలో 1971లో ప్రతి పేదవాడికి వైద్య సేవ అందటమే లక్ష్యంగా ప్రజా వైద్యశాల పురుడు పోసుకుంది. ప్రజా వైద్యశాలలో ఈ 50 సంవత్సరాలలో సుమారు 50 వేల ఆపరేషన్లతో కొన్ని లక్షల మంది పేషంట్ల కు వైద్యం అందించడంలో సహాయం చేసిన ఘనత వైద్యుడు డాక్టర్ రామయ్య గారిది. ప్రస్తుతం సుప్రజా వైద్యశాలగా అత్యాధునికమైన వైద్య సేవలతో ప్రజల ముందుకొచ్చింది. సుమారు 300 మంది కాంపౌండర్లు, సిస్టర్లు ఇక్కడ వైద్య నైపుణ్యం పొంది గ్రామీణ వైద్యులుగా ప్రతి గ్రామంలో ప్రజా వైద్యశాల సేవలను మైమరిపిస్తూ వారి వారి ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు ఏర్పాటు చేసుకొని లక్షల మంది పేద ప్రజలకు వైద్యం అందుబాటులో తీసుకొచ్చి నందుకుగాను డాక్టర్ రామయ్య వారందరికీ మనస్ఫూర్తిగా ఆశీస్సులు అందించారు. ఎంతోమంది పేద ప్రజలకు సేవ చేసి పేదల డాక్టర్గా పేరు ప్రఖ్యాత సంపాదించుకున్నారు.ఈ సందర్భంగా ఆదివారం రోజు దురాజ్ పల్లి బ్రాహ్మణ సదన్ లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి డాక్టర్ రామయ్య ని ఘనంగా సన్మానించి సంతోషంగా ఉండాలని ఆశించారు. ఈ సందర్భంగా ప్రజా వైద్యశాలలో కాంపౌండర్లుగా, సిస్టర్లుగా పని చేసిన ప్రతి సిబ్బందికి డాక్టర్ రామయ్య వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ,పర్వతం పుల్లచారి,చౌడయ్య, రాము, అశ్విని కుమార్, కృష్ణ, ప్రభాకర్ , చిలువేరు చంద్రయ్య, ప్రకాష్, పులుసు వెంకన్న , పుప్పాల లక్ష్మయ్య, గుండగాని రవి ,తాళ్లూరి ప్రభాకర్ ,జితేందర్ రెడ్డి,శేఖర్ , నగేష్ , సత్యనారాయణ, ఎల్లే వెంకటేశ్వర్లు, చిలువేరు అంజయ్య, దేగల జనార్ధన్. %ఎ%, అందరు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

## వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన ఎర్రబెల్లి





హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గా 6 వసారి ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు ని ఓ సిటీ లోని వారి క్యాంపు కార్యాలయం నందు పలువురు వ్యాపారవేత్తలు, ప్రముఖులు, నాయకులు, కలిసి వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మాట్లాడుతూ నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అన్నారు. ప్రజలకు రాబోయే రోజులలో బ్యాంకు లావాదేవీలలో అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు

# చందనగర్ రైల్వే స్టేషన్ అండర్ పాస్

## -నీటిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): చందనగర్ రైల్వే స్టేషన్ కొత్త అండర్‌పాస్‌లో ఆదివారం ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా అండర్‌పాస్‌లో నీరు నిల్వ ఉండడంతో రాత్రి వేళల్లో ప్రమాదవశాత్తూ జారి నీటిలో పడి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.మృతుడు వయస్సు సుమారు 30–35 సంవత్సరాలు. నీలిరంగు టీ-షర్ట్, గోధుమరంగు బాక్సర్ ధరించి ఉండగా, సంఘటనా స్థలంలో ఒక జత కళ్లద్దాలు కూడా లభించాయి. ఈ వ్యక్తిని ఎవరు గుర్తించ గలిగితే, వెంటనే చందనగర్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:9490617118, 8712663184

# కాటేదాన్ లోని ప్లైవుడ్ గోడౌన్ లో భారీ అగ్నిప్రమాదం



రాజేంద్రనగర్ (లోకల్ గైడ్ ): కాటేదాన్ లోని ప్లై వుడ్ గోడౌన్లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణాష్టం జరిగినప్పటికీ ఆస్తి నష్టం జరిగింది. ఈ సంఘటన ఆదివారం మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాటేదాన్ ప్రాంతంలో సంభవించింది. ప్లైవుడ్ గోడౌన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికలు గమనించి పోలీసులకు, ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించారు. విషయాన్ని తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగింది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు. ఈ ప్రమాదంలో గోడౌన్ లో ఉన్న కోళ్లు మేకలు మృత్యువాత పడ్డాయి.

# క్రికెట్ క్రీడాకారులకు ఓ ఆర్ ఎస్, కూల్ డ్రింక్స్ అందించిన బిజెపి నాయకులు....

: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం పెద్ద గొల్లగూడెం గ్రామంలో ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ కు మండల బిజెపి నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దమ్మపేట బిజెపి మండల అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వరరావు, తుడుం దెబ్బ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తంబళ్ల రవి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కొలికిపోగు కాంతారావు, డాక్టర్ కోమటి వేణు తదితరులు హాజరై క్రీడాకారులకు కూల్ డ్రింక్స్, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందజేసి తమ మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ వీరికి ధన్యవాదాలు తెలిపారు.

# “శ్రీశైలం ప్రాజెక్ట్ ముంపులో మునిగిన నిజాలు!

67 గ్రామాల బాధితుల ఆశలపై ప్రభుత్వం న్యాయం చేయాలన్న విజ్ఞప్త నల్లమల అడవుల మధ్య నిలిచిన శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్ట్... 1972లో శంకుస్థాపన, 1980లో పూర్తి! రాష్ట్రమంతా విద్యుత్ వెలుగులు పూయగా, మరోవైపు 117 గ్రామాలు నీటిలో మునిగిపోయాయి. లక్షా 28 వేల ఎకరాల భూములు జల సమాధి కాగా, పదివేల కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి.ఆ సమయంలో రాజకీయ నాయకులు హామీ ఇచ్చారు “గ్రామాలు పునర్నిర్మిస్తాం, ఇళ్లు ఇస్తాం, పాఠశాలలు, గుడులు కడతాం, ప్రతీ కుటుంబానికి ఉద్యోగం కల్పిస్తాం” అని. కానీ నేటికీ ఆ వాగ్దానాలు ఎక్కువగా కాగితం మీదే నిలిచిపోయాయి.,ముంపులో మునిగిన నిజాలు,తెలంగాణలో 67 గ్రామాలు ముంపుకు గురయ్యాయి. అందులో ఉప్పలపాడు, సోలిపూర్ లాంటి గ్రామాలు పూర్తిగా కనుమరుగైపోయాయి. “మన పల్లెల జాడే లేకుండా పోయింది. దేవాలయాలు, బావులు, పాఠశాలలు నీటిలో కలిసిపోయాయి” అని ఒక వృద్ధుడు కన్నీరు పెట్టుకున్నారు.“మమ్మల్ని ‘ప్రాజెక్ట్ లబ్ధిదారులు’ అంటారు. కానీ మేమేం పొందాం? ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూశాం. చివరికి ఖాళీ చేతులు మాత్రమే మిగిలాయి” అని ఎస్ శ్రీనివాసులు అనే బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.“ఇల్లు లేదు, పొలం లేదు. రోజూ కూలి కోసం వెళ్ళకపోతే పిల్లలకు అన్నం దొరకదు. కనీసం మా పిల్లలకు అవకాశమిస్తే మాకు కొంత భరోసా ఉంటుంది” అని ఒక మహిళ కన్నీటి గళంతో చెప్పారు.కొత్త ఆశలు %-% కొత్త సీఎం చేతిలోఇటీవల ముఖ్యమంత్రి పదవిలోకి వచ్చిన యనమల రేవంత్ రెడ్డి జటపోలు బహిరంగ సభలో “నిర్వాసితులకు న్యాయం చేస్తాం” అని హామీ ఇవ్వడం బాధితుల్లో కొత్త ఆశలు నింపింది.యాదాద్రి పవర్ ప్లాంట్ కోసం భూములు ఇచ్చిన వారికి న్యాయం చేసినట్టే మాకు కూడా చేయాలి. మేమూ తెలంగాణ ప్రజలమే కదా!” అని బాధితులు వినతి చేస్తున్నారు.ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, జెన్కో, ఇరిగేషన్, రెవెన్యూలో ఉద్యోగాల కేటాయింపులు పరిగణనలో ఉన్నాయట. అయితే, బాధితులు మాత్రం “ప్రభుత్వ నిర్ణయాలు కాగితం మీదే ఆగిపోకూడదు” అని విన్నవిస్తున్నారు.చివరి మాటఒకవైపు ప్రజల కలల ప్రాజెక్టు మరోవైపు నెరవేరని వాగ్దానాలు.శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్ట్ వెలుగులు ఇస్తున్నా, అదే వెలుగులో 98 నిర్వాసితులు చీకటిలో మిగిలిపోయారు.ప్రభుత్వం నిర్వాసితులను గుర్తించి ఉద్యోగాలు వచ్చే విధంగా చూడాలని నిర్వాసితుల ఆవేదన

# కాంట చౌరస్తా అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## - బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి.

ఆగస్టు 24 బెల్లంపల్లి నియోజకవర్గం (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని కాంట చౌరస్తా అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.పురపాలక సంఘం బెల్లంపల్లి ఆధ్వర్యంలో, టియుఎఫ్ఐడిసి నిధులతో కోటి రూపాయల వ్యయంతో కంటా కూడలి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత పట్టణ రవాణా సౌకర్యాలు మెరుగుపడి, ప్రజలకు మరింత సౌలభ్యం కలగనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు,నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ముక్కుముడిగా బాయ్ బాయ్ చెప్పిన మాజీ సర్పంచు ఎంపీటీసీ వార్డ్ మెంబర్స్ కాంగ్రెస్ నాయకులు

## 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు చేసిన గుర్తింపు లేదు

నర్వ మండలప రిధిలోని ఉండే కోడ్ రాజు పల్లి .నర్వ . గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశామని తెలిపారు. గత 10 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి గెలుపు కొరకు ఆరనిసాలు కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ పార్టీలో గౌరవం లేదుని వాపోయారు. మరియు కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు చేసిన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మరియు మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే గెలుపు కొరకై అసెంబ్లీ ఎన్నికల్లో మరియు పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పని చేసిన అయినప్పటికిప్రస్తుత మక్తల్ నియోజికవర్గ మంత్రి గ్రామ స్తాయి నాయకులకు కార్యకర్తలకు సరైన గౌరవం కూడ ఇవ్వడం లేనందున మేమందరము

# పిల్లలకూ, మహిళలకూ అత్యున్నత వైద్య సేవలు

## రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ సేవలు ప్రశాంతి హాస్పిటల్ లో

## రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ దినేష్ కుమార్ చీర్ల




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):ఇప్పుడు మన వరంగల్ నగరంలోరెయిన్‌బో విస్తరణలో భాగంగా వరంగల్ లో 20వ ఆసుపత్రి అధికారికంగా ప్రారంభం,పీడియాట్రిక్ మల్టీస్పెషాలిటీ (శిశు సంరక్షణ), పెరినాటల్ కేర్ (గర్భిణీ వైద్య సేవలు) హాస్పిటల్ చైన్‌లో దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ తమ సేవలను వరంగల్ పట్టణానికి విస్తరించామని రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ దినేష్ కుమార్ చీర్ల ఆదివారం మీడియా సమావేశంలో వెల్లడించారు. విభిన్న ప్రాంతాలకు తమ అత్యుత్తమ వైద్య సేవలను విస్తరించడంలో భాగంగా తన 20వ ఆసుపత్రిని వరంగల్‌లో ప్రారంభిం చామని, దశాబ్ద కాలంగా వరంగల్ నగరంలో నమ్మకమైన వైద్య సేవలను అందిస్తున్న ప్రశాంతి హాస్పిటల్ వేదికగా సంయుక్త భాగస్వామ్యంగా ఈ నూతన సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. దీనిని ప్రస్తుతం పీడియాట్రిక్ కేర్ కు రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేశామన్నారు. ఈ ప్రయత్నం వరంగల్‌లకు అధునాతన పీడియాట్రిక్, నియోనాటల్, ప్రసూతి ఆరోగ్య సంరక్షణ సేవలను పొందవచ్చు అన్నారు. విశేష అనుభవజ్ఞులైన వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది బృందం అంతర్జాతీయ ప్రమాణాలతో వైద్య సేవలను అందిస్తుందని, చాలా ఏళ్లుగా అధునాతన మౌలిక సదుపాయాలతో, మోడ్రన్ టెక్నాలజీతో వినూత్న వైద్య ప్రమాణాలతో అందిస్తున్న సేవలు ఇకపై వరంగల్ ప్రజలకు కూడా అందుబాటులోకి రానున్నాయని వివరించారు. రెయిన్బో ఆధ్వర్యంలో ప్రశాంతి హాస్పిటల్ వేదికగా 100 పడకలలతో అప్‌గ్రేడ్ చేయబడి, ఎన్ ఎ బి హెచ్-గుర్తింపు పొందిన ఈ సౌకర్యం అధునాతన ఎన్ఐసియూ, పిఐసియూ సేవలతో




పాటు పీడియాట్రిక్ సబ్-స్పెషాలిటీలు మరింత మెరుగైన వైద్య సేవల తో పాటు హై-రిస్క్ ప్రెగ్నెన్సీ కేర్ (క్లిష్టమైన ప్రసవాలకు సురక్షితంగా అందించే చికిత్స) 24/7 గంటలు అందిస్తుందని చెప్పారు. ఈ ప్రారంభోత్సవంలో భాగంగా రెయిన్బో చిల్డ్రన్స్ మెడికేర్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ దినేష్ కుమార్ చీర్ల మాట్లాడుతూ “మేము రెయిన్‌బో ప్రయాణంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నూతన ప్రారంభం చాలా ప్రత్యేకమైనదని, ప్రశాంతి హాస్పిటల్ ఆధ్వర్యంలోని అద్భుతమైన ఆ అబ్స్ట్రిక్ గైనిక్ సామర్థ్యాలను, వారి సేవలతో సమాజంలో సుస్థిరమైన నమ్మకాన్ని సంపాదించుకుందని, ఈ నమ్మకాన్ని, సంరక్షణ నాణ్యతలను మరింత పెంచడానికి రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో అధునాతన సాంకేతికత, నైపుణ్యాన్ని జోడించాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నామన్నారు. ప్రశాంతి హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ప్రశాంతి మచ్చా మాట్లాడుతూ “ప్రశాంతి హాస్పిటల్ ఎల్లప్పుడూ మహిళలు, పిల్లల సంరక్షణలో అత్యున్నత ప్రమాణాలకు కట్టుబడి ఉందని, రెయిన్‌బోతో ప్రస్తుత భాగస్వామ్యం వల్ల మా వైద్య ప్రమాణాలు మరింత బలోపేతం చేయడానికి తోడ్పాటును అందిస్తోందని, అంతేకాకుండా ఈ అధునాతన సౌకర్యాలతో పాటు దేశంలోని అత్యుత్తమ వైద్య నిపుణులతో మా పేషెంట్స్‌ను అనుసంధానించేలా చేయనున్నట్లు, ఇది సామాజిక ప్రజలకు ఉన్నతమైన వైద్య సేవలు అందించడానికి వీలు కల్పిస్తుందని పేర్కొన్నారు.డాక్టర్ దినేష్ కుమార్ చీర్ల సంస్థ గురించి వివరిస్తూ రెయిన్‌బో చిల్డ్రన్స్ మెడికేర్ లిమిటెడ్ నెట్‌వర్క్ 7 నగరాల్లో 20 ఆసుపత్రులతో పాటు 5 క్లినిక్‌లు ఉన్నాయని, వీటి 2,035 పడకల సామర్థ్యం, “రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్” బ్రాండ్ కింద పనిచేస్తున్న మా పీడియాట్రిక్ సేవల్లో నవజాత (అప్పుడే పుట్టిన చిన్నారులు), పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్, పీడియాట్రిక్ మల్టీ-స్పెషాలిటీ సేవలు, పీడియాట్రిక్ క్వాటర్నరీ కేర్ (అవయవ మార్పిడితో సహా) ఉన్నాయని, అయితే “బర్త్‌రైట్ బై రెయిన్‌బో” కింద మా మహిళా సంరక్షణ సేవలు సాధారణ, సంక్లిష్టమైన ప్రసూతి సంరక్షణ, మల్టీ డిస్సినరీ ఫీటల్ కేర్, పెరినాటల్ జీన్, సంతానోత్పత్తి సంరక్షణతో పాటు గైనకాలజీ సేవలను కలిగి ఉన్న పెరినాటల్ కేర్ సేవలను అందిస్తున్నాయన్నారు.ఈ మోడల్ హైదరాబాద్‌లో విజయవంతంగా పనిచేస్తోందని, బెంగళూరులోనూ ఆదరణ పొందుతోందని, ఈ విధానాన్ని చెన్నైతో పాటు జాతీయ రాజధాని ప్రాంతం అంతటా పునరావృతం చేయడమే ఈ ప్రయత్నమన్నారు. తదనంతరం రెయిన్‌బో దక్షిణ భారతదేశంలోని టైర్ -2 సిటీస్‌లోకి విస్తరించాలని యోచిస్తోందని చెప్పారు. ఈ కంపెనీ ప్రైవేట్ హెల్త్‌కేర్‌లో దేశంలోనే అతిపెద్ద పీడియాట్రిక్ డిఎన్బి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, పోస్ట్ గ్రాడ్యుయేట్ రెసిడెన్షియల్ డిఎన్బి, ఫెలోషిప్ ప్రోగ్రామ్‌ను అందిస్తోందని పేర్కొన్నారు

# మట్టి గణపతులను పూజించండి

## కరపత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించిన శ్రీ మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం : లోకల్ గైడ్ :పార్వతీదేవి అమ్మవారు శరీరం శుభ్రం చేసుకుని, నలుగు మట్టి నుండి వినాయకుడు ఉద్భవించాడని మన పురానాలు చెబుతున్నాయని భద్రాచలం కుమ్మర సంఘం, శ్రీ మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు అన్నారు. ఆదివారం మట్టి గణపతుల విగ్రహాలనే పూజించండి అనే కరపత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉన్నదని, ప్రకృతి ప్రళయానికి ఎవరైనా శిరస్సు వంచాల్సిందన్నారు. పర్యావరణ పరిరక్షణ భావితరాల సంరక్షణ పర్యావరణాన్ని పరిరక్షిద్దాం భావితరాలను సంరక్షిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ భద్రాచలం సభ్యులు గంగాధర వీరయ్య, భద్రాచలం కుమ్మరి సంఘం డివిజన్ నాయకులు విజ్జిగిరి రాజా కిరణ్, గంగాధర సతీష్, సద్దనపు సత్యనారాయణ, వి. నరేష్, జల్లారపు సునీల్, సగ్గెం లక్ష్మణరావు, రెల్లి తాతారావు, కొలిచలం నవీన్, విజ్జిగిరి రవి తేజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశంసా పత్రం అందుకున్న ధర్మపురి సిఐ రామ్ నర్సింహారెడ్డి....

విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శనివారం ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది ఇందులో భాగంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నర్సింహారెడ్డికి ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు అలాగే 27వ తేదీ నుండి ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలని సూచించారు. డయల్ 100 కు వచ్చే కాల్స్ ను ప్రత్యేక శ్రద్ధతో పరిగణించాలన్నారు. అలాగే సీసీటీవీ లపై దృష్టి పెట్టాలన్నారు స్టేషన్ పరిధిలో గణేష్ మండపం నిర్వహణ కమిటీ వివరాలు తీసుకోవాలని సూచించారు. మండపాల వద్ద ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని సమస్యాత్మకంగా ప్రాంతాలు ఉంటే బందోబస్తును పెంచాలని సూచించారు. అలాగే గణేష్ మండపాల వద్ద డీజెలకు అనుమతి లేదని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తే డీజే యజమానాలతో పాటు మండపాల నిర్వహకులపై కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు

# లబ్ధిదారులకి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వెంటనే కేటాయించాలి.

## - బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్.

## - జిల్లా కలెక్టర్ నీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లులను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని కోరారు.

మంచిర్యాల జిల్లాలోని రాజీవ్ నగర్ లోడబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సందర్శించిన అనంతరం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఆనాటి ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో 330 డబుల్ బెడ్ రూమ్ న ఇళ్లను నిర్మించడం జరిగిందని అన్నారు లబ్ధిదారుల ఎంపిక విషయంలో మీడియా సమక్షంలో,అధికారులకు సమక్షంలో పేదవారికి లాటరీ పద్ధతి ద్వారా ఇళ్లను మంజూరు చేయడం జరిగింది అని అన్నారు,కానీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వ మారడం వలన పేదవారికి మంజూరు ఇళ్లను వారికి కేటాయించకుండా, కాలయాపన చేస్తూ, మంజూరైన ఇళ్లను లబ్ధిదారులకు కేటాయిస్తే మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు పేరు వస్తుందన్న అసూయతో, రాజకీయ కక్షతో దివాకర్ రావు పై చేసిన ఆరోపణలు, తప్పు ఆరోపణలు అని ప్రజలు అనుకుంటారనే అసూయతో పేద ప్రజలకు కేటాయించిన ఇల్లాలు వారికి పంపిణీ చేయకుండా ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారు అని అన్నారు,ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పూర్తిగా కాంగ్రెస్ పార్టీ నాయకల అనుచరులకే మంజూరు చేశారని మండిపడ్డారు.వెంటనే లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేయకపోతే రాబోయే రోజుల్లో లబ్ధిదారుల తో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు,టీబీజీకేఎస్ నాయకులు,కార్యకర్తలు, పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీక బాయ్ బాయ్ చెప్పిన మాజీ సర్పంచు ఎంపీటీసీ వార్డ్ మెంబర్స్ కాంగ్రెస్ నాయకులు

## 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు చేసిన గుర్తింపు లేదు

నర్వ మండలపరిధిలోని ఉండే కోడ్ రాజు పల్లి .నర్వ . గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశామని తెలిపారు. గత 10 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి గెలుపు కొరకు ఆరనిసాలు కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ పార్టీలో గౌరవం లేదుని వాపోయారు. మరియు కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు చేసిన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మరియు మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే గెలుపు కొరకై అసెంబ్లీ ఎన్నికల్లో మరియు పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పని చేసిన అయినప్పటికిప్రస్తుత మక్తల్ నియోజికవర్గ మంత్రి గ్రామ స్తాయి నాయకులకు కార్యకర్తలకు సరైన గౌరవం కూడ ఇవ్వడం లేనందున మేమందరము మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి మరియు కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేస్తున్నామని తెలిపారు. మరియు పార్టీ లో ఉన్న అంతర్గత సమస్యలపై పలుమార్లు మక్తల్ నియోజిక వర్గ మంత్రి దృష్టికి జిల్లా అద్యక్షులు దృష్టికి తీసుకెల్లిన మాకు న్యాయం జరగలేదు కాబట్టి కాంగ్రెస్ పార్టీకి రాజీనామ చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీకిరాజీనామా చేసినటువంటి నాయకులు. పసుల నీరజ్ మాజీ ఎంపీటీసీ ఉందేకోడ్. (అడ్వకేట్ ).పెదింటి సంధ్య ఆంజినేయులు నర్వ గ్రామ మాజీ సర్పంచ్.సి. లక్ష్మన్ గౌడ్ (ఉందేకోడ్) నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియ కోఆర్డినేటర్ మహేష్ కుమార్ గౌడ్.(పాతర్ చెడ్). మాజీ వార్డు నెంబర్. యూత్ కాంగ్రెస్ నర్వ మండల వైస్ ప్రెసిడెంట్‌యు. అంజిల్ రెడ్డి రాజుపల్లి కాంగ్రెస్ అధ్యక్షులు.ఎస్ .బొజ్జన్న నర్వ మండల నాయకులు. జి .గుర్ల పల్లి వెంకటన్న గ్రామ నాయకులు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నామని తెలిపారు.

# 108 అత్యవసర అంబులెన్స్ వాహనాల్లో ఉద్యోగ అవకాశాలు

రాష్ట్రంలో ఈఎంఆర్ఐగ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నడుస్తున్న 108 అత్యవసర అంబులెన్స్ వాహనాల్లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గా పనిచేయుటకు ఆసక్తి కలిగిన బిఎస్సి బిజడ్ సి, ఏఎన్ఎం, జిఎన్ఎం,నర్సింగ్,బి ఫార్మసీ,ఎం ఫార్మసీ ఉత్తీర్ణులై వయస్సు 35 సంవత్సరాల లోపు ఉన్న అభ్యర్థులు ఈ నెల 26 న జిల్లా కేంద్రంలోని ఎస్వీఎల్ఆర్ గార్డెన్స్ విజయపురి కాలనీలో సంబంధిత ఒరిజినల్ ధ్రువపత్రాలు, ఒక జత జిరాక్సు కాపీలతో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు ఇంటర్వ్యూ కు హాజరు కావాలని 108 అత్యవసర అంబులెన్స్ సేవల ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఎన్ జనార్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు.మరిన్ని వివరాలకు 9052181743,9154248645 నంబర్ లకు సంప్రదించగలరు.

## ఓటర్ల పత్రాలు సమర్పించిన 98.2శాతం మంది




న్యూఢిల్లీ : బీహార్‌లో 98.2శాతం మంది కంటే ఎక్కువ మంది ఓటర్ల పత్రాలను సమర్పించినట్లు భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) ఆదివారం తెలిపింది. ఇక ఎనిమిది రోజుల వ్యవధి మాత్రమే మిగిలి ఉందని వెల్లడించింది. ఓటర్ల ముసాయిదా జాబితాలో తప్పులను సరిదిద్దడం మాత్రమే కాకుండా, వారి గణనఫారమ్‌లతో పాటు అవసరమైన పత్రాలను కూడా సమర్పించవచ్చని తెలిపింది. బీహార్ సిఇఒ కార్యాలయం సమాచారం ప్రకారం.. జూన్ 24 నుండి ఆగస్ట్ 24 వరకు, 60 రోజుల్లో 98.2శాతం మంది తమ పత్రాలను సమర్పించినట్లు తెలిపింది. రోజుకు సగటున 1.64శాతం పత్రాలు సమర్పించారని, ఇంకా ఎనిమిదిరోజులు ఉన్నాయని, పత్రాలను సమర్పించేందుకు కేవలం 1.8శాతం ఓటర్లు మాత్రమే మిగిలి ఉన్నారని పేర్కొంది. బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేర్లు లేనివారు వాటిని చేర్చాలని కోరుతూ ఆన్‌లైన్ ద్వారా కూడా దరఖాస్తులు అందజేయవచ్చని సుప్రీంకోర్టు పేర్కొన్న సంగతి తెలిసిందే. వ్యక్తిగతంగా దరఖాస్తులు అందజేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఆ దరఖాస్తుతోపాటు ఎన్నికల కమిషన్ పేర్కొన్న 11 పత్రాల్లో ఏ ఒక్కదాన్నైనా లేదా ఆధార్ కార్డు కాపీని అందజేయవచ్చని కోర్టు పేర్కొంది.

## రిజిస్ట్రేషన్ తేదీల్లో మార్పు



న్యూఢిల్లీ : దేశంలోని ఐఐటీ సహా పలు విద్యా సంస్థల్లో ఎంటెక్, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశించేందుకు నిర్వహించే గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ పరీక్షకు షెడ్యూల్ విడుదలైన సంగతి తెలిసిందే. ఈ పరీక్షకు సంబంధించిన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల తేదీల్లో మార్పులు చేసినట్లు ఐఐటీ గువాహటి ఓ ప్రకటనలో తెలిపింది. నోటిఫికేషన్ ప్రకారం.. ఆగస్టు 25 నుండి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉంది. అయితే ఆగస్టు 28 నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించన్నట్లు వెల్లడించింది. ఈ మేరకు బుక్‌లెట్‌లోనూ మార్పులు చేసినట్లు పేర్కొంది. ఆలస్య రుసుంతో అక్టోబర్ 9 వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. దరఖాస్తు కోసం ఒక్కో టెస్ట్ పేపర్‌కు మహిళలు/ఎస్సీ/ఎస్టీ/ విభిన్న ప్రతిభావంతులైతే వెయ్యిరూపాయలు, ఇతర కేటగిరీలు, విదేశీ విద్యార్థులు రూ.2000 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంది. కేటగిరీ, టెస్ట్ పేపర్, ఎగ్జామ్ సిటీ మార్పు, కొత్త టెస్ట్‌పేపర్ జతచేసుకోవడం, వ్యక్తిగత వివరాలను మార్చుకొనేందుకు అదనపు ఫీజుతో నవంబర్ 6వరకు గడువు ఇస్తున్నట్లు తెలిపింది. అడ్మిట్ కార్డులను జనవరి 2న విడుదల చేయనున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 7, 8, 14, 15 తేదీల్లో (శని, ఆదివారాల్లో) దేశ వ్యాప్తంగా పలు నగరాల్లో ఈ కంప్యూటర్ ఆధారిత పరీక్షను నిర్వహించనున్నారు. ఫలితాలు మార్చి 19న విడుదల చేయనున్నారు. స్కోర్ కార్డులను మార్చి 27 నుంచి మే 31వరకు ఉచితంగా అందుబాటులో ఉంచుతారు. బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులూ ఈ పరీక్ష రాసేందుకు అర్హులే. అందువల్ల, దరఖాస్తు చేసే ముందు అభ్యర్థులు ఈ పరీక్షకు అర్హతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నారో, లేదో గేట్ అధికారిక వెబ్‌సైట్‌లో నిర్ధారించుకోవాల్సి ఉంటుంది. ఒక అభ్యర్థి ఒక దరఖాస్తు మాత్రమే చేయాలి. ఒకవేళ రెండు పేపర్లు రాయాలనుకుంటే.. ఒకే ఫారమ్‌లో దాన్ని పేర్కొనాల్సి ఉంటుంది. ఒకటికంటే ఎక్కువ దరఖాస్తులు సమర్పిస్తే తిరస్కరిస్తారు. వాటికి చెల్లించిన ఫీజును రిఫండ్ చేయరు. గేట్ స్కోర్‌ను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలకు సైతం పరిగణనలోకి తీసుకుంటారు. ఐఐటీలు గేట్ స్కోర్‌తో నేరుగా పీహెచ్‌డీలో కూడా ప్రవేశాలు కల్పిస్తున్నాయి. ఈ పరీక్షకు సంబంధించిన పూర్తి వివరాలు, పేపర్ల వారీగా సిలబస్, ఎలిజిబిలిటీ, ఇతర అప్‌డేట్స్‌ను gate2026.iitg.ac.inవెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చు.ం

## జూన్ 20 నుండి వర్షాలతో 298 మంది మృతి



సిమ్లా : రుతుపవనాలతో జూన్ 20న వర్షాలు ప్రారంభమైనప్పటి నుండి హిమాచల్‌ప్రదేశ్ వ్యాప్తంగా మొత్తం 298మంది ప్రాణాలు కోల్పోయారని రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ (ఎస్‌డిఎంఎ) ఆదివారం వెల్లడించింది. ఎస్‌డిఎంఎ నివేదిక ప్రకారం.. 298 మృతుల్లో 152 వర్షాలకు సంబంధించినవి. ముఖ్యంగా కొండ చరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు, ఇళ్లు కూలిపోవడం మరియు ఇతర వాతావరణ ప్ర భావాల వలన సంభవించాయి. 146 మరణాలు రోడ్డు ప్రమాదాల వలన జరిగాయి. వీటిలో వర్షాలతో రహదారులపై వాహనాలు అదుపుతప్పడం, దెబ్బతిన్న రోడ్లతో ప్రమాదాల మృతులు ఉన్నారు. భారీ వర్షాల కారణంగా హిమాచల్ ప్రదేశ్‌లోని రహదారులు సహా ఇతర మౌలిక సదుపాయాలు తీవ్ర ప్రభావాన్ని ఎదుర్కొన్నాయి. రెండు జాతీయ రహదారులు (ఎన్‌హెచ్-03 మరియు ఎన్‌హెచ్-305) సహా 400 రహదారులు మూసుకుపోయాయి. 208 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి, అలాగే 51 నీటి పంపిణీ వ్యవస్థలు పనిచేయడం లేదని ఎస్‌డిఎంఎ తెలిపింది. మండి జిల్లాలో అత్యధికంగా 220 రహదారులు మూసుకుపోయాయి. వీటిలో ఎన్‌హెచ్-03 కూడా ఉంది. కులులో ఎన్‌హెచ్ -305తో పాటు 101 రహదారులు బ్లాక్ అయ్యాయి. బంజార్, బలిచౌకిలోని అనేక ఈ రహదారికి ఇతర రహదారులతో సంబంధాలు తెగిపోయాయి. కాంగ్రాలో 21, చంబాలో 24, సిమ్లాలో 8,సిర్మౌర్‌లో 9, కిన్నౌర్‌లో రెండు, లాహౌల్-స్పితిలో ఒకటి, బిలాస్ పూర్‌లో రెండు రహదారులు మూసుకుపోయినట్లు తెలిపింది. మండిలో 134 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, కులులో 17, చంబాలో 26, కిన్నౌర్‌లో 23 మరియు కాంగ్రాలో 6 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. ప్రధానంగా మండి (36), లాహౌల్-స్పిటిలో రెండు నీటిపంపిణీ వ్యవస్థలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఇతర ప్రాంతాల్లో స్వల్ప అంతరాయాలు ఉన్నట్లు నివేదిక పేర్కొంది. రహదారులు, విద్యుత్ పునరుద్ధరణ, అత్యవసర నీటి సరఫరా చర్యలను అధికారులు చేపట్టారు. అయితే భారీ వర్షాలు సహాయ చర్యలకు ఆటంకం కలిగిస్తున్నాయి. వర్షాలు కొనసాగుతున్నందున లోతట్టు, కొండచరియలు విరిగిపడే అవకాశమున్న ప్రాంతాల్లోని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరమైతేనే ప్రయాణాలు చేయాలని, ఎప్పటికప్పుడు అధికారుల సూచలను పాటించాలని ఎస్‌డిఎంఎ ప్రజలకు సూచించింది.

## ట్రంప్ నిర్ణయాన్ని భారత్ తీవ్రంగా పరిగణించాలి



వాషింగ్టన్ : రష్యా నుండి చమురు దిగుమతులపై ట్రంప్ నిర్ణయాన్ని భారత్ తీవ్రంగా పరిగణించాలని రిపబ్లికన్ నేత నిక్కీహేలీ శనివారం అన్నారు. సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు భారత్, అమెరికాతో కలిసి పనిచేయాలని అన్నారు. వాణిజ్య విభేదాలు మరియు రష్యన్ చమురు దిగుమతులు వంటి సమస్యలను పరిష్కరణకు చర్చలు, సంప్రదింపులు ముఖ్యమని సోషల్‌మీడియా పోస్టులో పేర్కొన్నారు. భారతీయ వస్తువులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 50శాతం సుంకం విధించిన అనంతరం రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. దీనిపై నిక్కీ హేలీ గతవారం మీడియాలో వెల్లడించిన అభిప్రాయంలో కొంతభాగాన్ని ఎక్స్‌లో పేర్కొన్నారు. భారత్‌కు అనుకూలంగా వ్యవహరించడంతో సొంత పార్టీలోనే ఆమె విమర్శలను ఎదుర్కొంటున్నారు. ఉక్రెయిన్‌పై రష్యా క్రూరమైన యుద్ధానికి నిధులు సమకూర్చడానికి సహాయపడే భారత్ భారీ రష్యన్ చమురు కొనుగోళ్లను ట్రంప్ లక్ష్యంగా చేసుకోవడం సరైనదే అని హేలీ తన వ్యాసంలో పేర్కొన్నారు. అయితే భారత్ చైనాలాగా విరోధిగా భావించకూడదని, స్వేచ్ఛాయుత, ప్రజాస్వామ్య భాగస్వామిగా భావించాలని ఆమె పేర్కొన్నారు. రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలైన భారత్, అమెరికాల మధ్య దశాబ్దాల స్నేహం, విశ్వాసమే .. ప్రస్తుత అడ్డంకులను దాటేందుకు బలమైన పునాదిగా ఉపయోగపడుతుందని అన్నారు.

# ఐపీవో నిధుల సమీకరణకు కోత..!

### పరిమాణాన్ని తగ్గించుకుంటున్న కంపెనీలు

### జాబితాలో జేఎస్‌డబ్ల్యూ సిమెంట్, ఏథర్ ఎనర్జీ

### ష్లాస్ బెంగళూరు, మొబిక్విక్, ఎన్ఎస్‌డీఎల్

### మార్కెట్ల అనిశ్చితి, పలు పెట్టుబడి అవకాశాల ఎఫెక్ట్




ఇటీవల తిరిగి ప్రైమరీ మార్కెట్లు జోరందుకున్నప్పటికీ పలు కంపెనీలు ఐపీవో నిధుల సమీకరణకు కోత పెడుతున్నాయి. సెకండరీ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితి, పెట్టుబడులకు పలు అవకాశాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు సైతం అంతగా ఆసక్తి చూపకపోవడం వంటి అంశాలు ప్రభావం చూపుతున్నట్లు విశ్లేషకులు పేర్కొన్నారు. నిజానికి ప్రస్తుత కేలండర్ ఏడాది (2025)లో పలు అన్‌లిస్టెడ్ కంపెనీలు పబ్లిక్ ఇష్యూ చేపట్టేందుకు క్యూ కడుతున్నాయి. ఇందుకు అనుగుణంగా క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ప్రాథమిక ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేస్తున్నాయి. అనుమతులు సైతం పొందుతున్నాయి. అయితే జనవరి మొదలు ప్రపంచ దేశాలపై అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ అదనపు సుంకాలను విధిస్తుండటంతో సెంటిమెంటు బలహీనపడినట్లు మార్కెట్ నిపుణులు పేర్కొన్నారు. ప్రధానంగా భారత్ ఎగుమతులపై ఇటీవల 50 శాతంవరకూ టారిఫ్‌లను ప్రకటించడంతో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు తెలియజేశారు. యూఎస్ టారిఫ్‌ల కారణంగా సముద్ర ఉత్పత్తులు, టెక్స్‌టైల్స్, లెదర్, జ్యువెలరీ, కెమికల్స్ తదితర పలు రంగాలు ప్రభావితంకావచ్చని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి. ఫార్మాపై సైతం సుంకాలు విధించే వీలున్నట్లు ట్రంప్ హెచ్చరిస్తున్న సంగతి తెలిసిందే. ఫలితంగా కొద్ది నెలలుగా దేశీ స్టాక్ మార్కెట్లు కన్సాలిడేషన్ బాటలోనే సాగుతున్నట్లు నిపుణులు తెలియజేశారు. వీటికితోడు దేశీ కంపెనీల ఏప్రిల్%-%జూన్(క్యూ1) ఫలితాలు ఆకట్టుకోకపోవడంతో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు సైతం దేశీ స్టాక్స్ నుంచి పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ నేపథ్యంలో పలు అన్‌లిస్టెడ్ కంపెనీలు ఐపీవో ద్వారా సమీకరించదలచిన నిధుల పరిమాణాన్ని తగ్గించుకుంటున్నాయి.

### పునరాలోచనలో..

ఈ ఏడాది జనవరి నుంచి పలు కంపెనీలు లిస్టింగ్‌కు ఆసక్తి చూపుతున్నప్పటికీ సమీకరించతలపెట్టిన నిధుల పరిమాణంలో కోత పెట్టుకుంటున్నట్లు మార్కెట్ నిపుణులు తెలియజేశారు. వెరసి 2025లో ఇప్పటివరకూ సుమారు 15 కంపెనీలు ఇష్యూల పరిమాణాన్ని తగ్గించుకున్నాయి. ఈ జాబితాలో ఇటీవల లిస్టయిన దిగ్గజాలు ఎన్ఎస్‌డీఎల్, జేఎస్‌డబ్ల్యూ సిమెంట్‌సహా.. ఏథర్ ఎనర్జీ, ఎస్‌కే ఫైనాన్స్, బ్లూస్టోన్, మొబిక్విక్, ష్లాస్ బెంగళూరు(లీలా హొటల్స్), ఇండిక్యూబ్, అర్బన్ కంపెనీ, స్మార్ట్ వర్క్స్, స్వస్తికా ఇన్‌ఫ్రా తదితరాలు చేరాయి.

### 48 కంపెనీల లిస్టింగ్

ఈ కేలండర్ ఏడాదిలో ఇప్పటివరకూ 48 కంపెనీలు ఐపీవోలు చేపట్టి స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్టయ్యాయి. తద్వారా రూ. 64,135 కోట్లు సమకూర్చుకున్నాయి. అంతక్రితం ఏడాది అంటే 2024లో 90 కంపెనీలు పబ్లిక్ ఇష్యూకి వచ్చాయి. తద్వారా ఏకంగా రూ. 1,67,535 కోట్లు(19.5 బిలియన్ డాలర్లు) సమీకరించాయి. ఇది రికార్డుకాగా.. ఈ ఏడాది ద్వితీయార్థంలోనూ పలు దిగ్గజాలు లిస్టింగ్ బాటలో సాగనున్నాయి.

### పలు అవకాశాలు

ప్రైమరీ మార్కెట్లలో కొన్ని నెలలుగా చిన్న, మధ్యతరహా సంస్థలు(ఎస్ఎంఈ) సైతం సందడి చేస్తున్నాయి. దీంతో ఎన్ఎస్ఈ ఎమర్జ్, బీఎస్ఈ ఎస్ఎంఈ ప్లాట్‌ఫామ్స్ ద్వారా పలు చిన్న కంపెనీలు సైతం భారీ స్థాయిలో ఇన్వెస్టర్లను ఆకట్టుకుంటున్నట్లు మర్చంట్ బ్యాంకింగ్ వర్గాలు పేర్కొన్నాయి. మరో వైపు కొద్ది నెలలుగా బంగారం, వెండి వంటి విలువైన లోహాలు ఆకర్షణీయ రిటర్నులు ఇవ్వడం, రియల్టీ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌ల ఐపీవోలు, మ్యూచువల్ ఫండ్‌ల సిప్ పథకాలు ఇన్వెస్టర్లను ఆకట్టుకుంటున్నట్లు విశ్లేషకులు తెలియజేశారు. దీంతో మెయిన్ బోర్డ్ ప్రైమరీ మార్కెట్లో కొన్ని ఇష్యూలు మాత్రమే లిస్టింగ్‌లోనూ విజయవంతమవుతున్నట్లు వివరించారు.

### వెనకడుగు తీరిదీ...

వివిధ ప్రతికూలతల కారణంగా తొలుత వేసిన ప్రణాళికలను సవరిస్తూ కొన్ని కంపెనీలు ఐపీవో నిధుల సమీకరణ పరిమాణంలో కోత పెడుతున్నాయి. జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ రూ. 4,000 కోట్ల విలువను రూ. 3,600 కోట్లకు సవరించగా.. ఏథర్ ఎనర్జీ రూ. 3,100 కోట్ల నుంచి రూ. 2,626 కోట్లకు తగ్గించుకుంది. ఈ బాటలో ఎస్‌కే ఫైనాన్స్ రూ. 2,200 కోట్లస్థానే రూ. 1,600 కోట్లు మాత్రమే సమీకరించగా.. బ్లూస్టోన్ రూ. 1,000 కోట్ల నుంచి రూ. 820 కోట్లకు వెనకడుగు వేసింది. లీలా హొటల్స్ రూ. 5,000 కోట్ల ప్రణాళికను రూ. 3,000 కోట్లకు కుదిస్తే.. మొబిక్విక్ రూ. 1,900 కోట్ల నుంచి రూ. 700 కోట్లకు భారీగా కోత పెట్టుకుంది.

# అరుణ సమరసేనాని

ఒక పీడిత జన బాంధవుడు నిష్క్రమించాడు. ఒక పోరాట స్వరం మూగబోయింది. అతడనేక ప్రజాసమరాలను నడిపించిన నాయకుడు. నిబద్ధ కమ్యూనిస్టు యోధుడు. మానవీయ విలువలకు, స్నేహ సంబంధాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన ఆశయ పథగామి, భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ నాయకుడు సురవరం సుధాకర రెడ్డి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటు. 84 సంవత్సరాల వయోభారపు అనారోగ్యంతో హైదరాబాదులో ఆయన తుది శ్వాస విడిచారు. చివరి శ్వాసవరకూ కమ్యూనిస్టు సైద్ధాంతిక నిబద్ధతను, అంకిత భావాన్ని కలిగి ఉన్న మహోన్నత వ్యక్తిత్వం ఆయనది. ఆరుపదుల ఉద్యమ పయనంలో అలుపులేని పోరాట ధీరుడు. విద్యార్థి దశ నుండే కమ్యూనిస్టు భావాల ప్రేరణతో ఉద్యమబాట పట్టి, విద్యార్థి సంఘనేతగా మొదలయి భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎదిగిన అరుణ సమరసేనాని సురవరం. తెలంగాణ నేల నుండి జాతీయ స్థాయికి చేరుకున్న కమ్యూనిస్టు దిగ్గజం. తెలంగాణ సాంస్కృతిక రంగ వైతాళికుడు, గోల్కొండ పత్రిక వ్యవస్థాపకుడు సురవరం ప్రతాపరెడ్డి సోదరుడు వెంకట రామిరెడ్డి తనయుడుగా వారి వారసత్వపు చైతన్యాన్ని పుణికి పుచ్చుకున్న వారు సుధాకరరెడ్డి. తండ్రి తెలంగాణా సాయుధ పోరాట యోధుడు కావటం వలన చిన్నతనంలోనే వీరిలో భావజాల ప్రభావం కలిగింది. మహబూబ్‌నగర్ జిల్లా కొండ్రావుపల్లి గ్రామంలో 1942 మార్చి 25న జన్మించిన సురవరం, కర్నూలులో విద్యనభ్యసించిన సమయంలోనే విద్యార్థుల సమస్యలపై ఉద్యమం చేపట్టారు. అఖిల భారత విద్యార్థి సంఘంలో నాయకునిగా అడుగులు వేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్ర విద్యను గరిపి విద్యార్థి సంఘ జాతీయ నాయకునిగా ఎదిగారు. ఆ తర్వాత యువజన సంఘ నాయకునిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. ఉమ్మడి రాష్ట్రానికి కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగానూ 2012 నుండి 2019 వరకు మూడు పర్యాయాలు సిపిఐకి జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన సురవరం నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గం నుండి రెండుసార్లు గెలిచారు. కార్మిక పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి ఛైర్మన్‌గా, అనేక కమిటీలలో సభ్యులుగా సేవలందించారు. లోక్‌సభలో ప్రజా సమస్యలను వినిపించడంలో ముందుండేవారు. స్పష్టమైన అభిప్రాయాలతో అనర్గళంగా మాట్లాడగలిగిన ఉపన్యాసకుడు. అంతర్జాతీయంగా సామ్రాజ్యవాదం చేస్తున్న యుద్ధాల గురించి, దోపిడీ గురించి, జాతీయంగా ముంచుకొస్తున్న మతోన్మాదం, కార్పొరేట్ దోపిడీ గురించి విడమరచి వివరించగల మేధోసంపన్నుడు సురవరం.



నిత్య అధ్యయనశీలి, అనారోగ్య సమయాలలోనూ అధ్యయనాన్ని కొనసాగించి వామపక్ష, అభ్యుదయ శక్తులకు ప్రేరణను అందించిన చైతన్యశీలి. వామపక్ష ఉద్యమాల ఐక్యతను బలంగా కోరుకున్నారు. అందుకు తీవ్రంగా కృషి చేశారు. నేటి మతతత్వ శక్తుల విస్తరణను తిప్పికొట్టేందుకు సమష్టిగా కృషిచేయాలని తపనపడ్డారు. నేడు బీజేపీ నియోఫాసిస్టు ధోరణులతో దేశంలో ఉన్మాదాన్ని సృష్టిస్తూ, ప్రజాస్వామ్య లౌకిక వ్యవస్థలను ధ్వంసం చేస్తున్న తరుణంలో, దీనికి వ్యతిరేకంగా పోరాడుతున్న శక్తులందరికీ సురవరం మరణం ఒక లోటు. వారు, మనకందించిన పోరాట స్ఫూర్తితో మరింత పదునుగా ఉద్యమాలను ముందుకు తీసుకొనిపోవటమే ఆయనకు మనమందించే నిజమైన నివాళి. వ్యక్తిగతంగా సురవరం నాయకులతో, కార్యకర్తలతో కొనసాగించిన ఆత్మీయ సంబంధాలు, స్నేహం, ప్రేమ, గౌరవమర్యాదలు ఎంతో ఆకట్టుకునేవి. కమ్యూనిస్టులు అనగానే ఎంతో వాత్సల్యాన్ని చూపేవారు. ఆదరించేవారు. ప్రజాస్వామిక, మానవీయ విప్లవ విలువలతో బతికిన సురవరం జీవితం స్ఫూర్తిదాయకం. అందుకే "వామపక్ష నేతగా ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని, లౌకిక ప్రజాస్వామిక ఉద్యమాలకు ఆయన మరణం తీరని లోట"ని, సీపీఐ(ఎం) తీవ్ర సంతాపాన్ని తెలియజేసింది. సార్థకమైన జీవితాన్ని గడిపిన సురవరం ఆదర్శ కమ్యూనిస్టునేత. వారికి విప్లవ జోహార్లు!

# నడిచే రాజ్యాంగం-జస్టిస్ సుదర్శన్ రెడ్డి

కొంత మందిని మనం వాకింగ్ లైబ్రరి అంటుంటాం. అంటే లైబ్రరి నడిచి వస్తుందని కాదు. ఒక వ్యక్తికి అనేక విషయాలపైన అపారమైన జ్ఞానం ఉంటే ఆ వ్యక్తిని వాకింగ్ లైబ్రరి అనడం పరిపాటి. అయితే వాకింగ్ కాన్‌స్టిట్యూషన్ అనే పేరు ఎవరికైనా ఉందా? ఇప్పటి వరకు ఆ పేరు ఎవరికి ఖాయం కాలేదు. కానీ గత 50 ఏళ్లకు పైని భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అర్థం చేసుకోవడం మాత్రమే కాకుండా, ఇంటి నుంచి బయటకు కదిలితే ఆయన కోటు పాకెట్‌లో భారత రాజ్యాంగం పాకెట్ బుక్ ఉంటుంది. అది తన కోటులో లేకుండా బయటకు కదలడం నేను చూడలేదు. గత పదిహేను సంవత్సరాలుగా అనేకసార్లు ఆయనతో కలిసి మాట్లాడడం, సభల్లో పాల్గొనడం, ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసిన సభలకు నిర్వాహకుడుగా వ్యవహరించడం జరిగింది. ఏ సందర్భంలో కూడా ఆయన భారత రాజ్యాంగం పుస్తకం లేకుండా నాకు కనిపించలేదు. ఆయనెవరో కాదు, భారత ఉపరాష్ట్రపతి పదవికి పోటీ చేస్తున్న సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి. ఆయన రాష్ట్రపతి పదవికి (%జూశీర్ాతీవంఱఎవత్%) పోటీ చేయడం అనే అంశం చాలా ఆశ్చర్యం. నిజానికి ఆయన అటువంటి పదవులు కావాలని భావించి ఉంటే ఇప్పటికే ఎన్నో అవకాశాలు వచ్చేవి. కాని ఆయన ఎటువంటి రాజకీయ పదవులు కోసం ప్రయత్నిం లేదు. ఇది నేను ఖచ్చితంగా చెప్పగలను. ఆయన సుప్రీంకోర్టు నుంచి పదవీ విరమణ పొందిన తర్వాత ఎన్నో పదవులకు అవకాశం ఉండింది. కానీ ఆయన అటువైపుగా ఆలోచించలేదు. కారణం, ఏమిటంటే, ఆయన ఎప్పుడైనా ఏదైనా చేయాలనుకునేవాడు, కావాలనుకునేవాడు కాదు. ఇప్పుడు కూడా ఏదో కావాలనుకునే కోరికతో ఉపరాష్ట్రపతిగా పోటీ చేయడం లేదు. తన బాధ్యతగా ఇది చేయాలని తాను రంగంలోకి దిగాడు. ఆయనను ఉపరాష్ట్రపతిగా రంగంలోకి దింపింది కేవలం అంటే కేవలం భారత రాజ్యాంగ పరిరక్షణ మాత్రమే. ప్రస్తుతమున్న రాజకీయ పరిస్థితుల్లో ఈ కర్తవ్యం నిర్వర్తించాలని ఆయన నిర్ణయించుకున్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయ్యాయి. అయితే గత కొన్ని సంవత్సరాలుగా అధికారంలో ఉన్న పార్టీలు, ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నదని, రాజ్యాంగంలో పేర్కొన్న అనేక అంశాలను పక్కకు తోసేసి, తమ ఎజెండాను అమలు చేస్తున్నాయని ఆయన ఇటీవల అనేక సభల్లో మాట్లాడారు. అంతేకాకుండా రాజ్యాంగబద్ధంగా నిర్మితమైన చట్టసభలు, న్యాయ వ్యవస్థ, అధికార వ్యవస్థతో అనేక సంస్థలు నిర్వీర్యం అయిపోతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీతో సహా ప్రతిపక్ష పార్టీలన్నీ రాజ్యాంగ పరిరక్షణ దాన్ని బలంగా వినిపిస్తున్నాయి. దానికి ఒకే సంకేతంగా సుదర్శన్ రెడ్డి ఎప్పటి నుంచో తన వెంట ఉంచుకొంటున్న మినీ రాజ్యాంగం పుస్తకాన్ని రాహుల్ గాంధీ లాంటి వాళ్లు వెంటపెట్టుకుంటున్నారు. అందుకోసం యాత్రలు చేస్తున్నారు. అంతేకాకుండా ప్రస్తుతం సుదర్శన్ రెడ్డిని బలపరుస్తున్న 'ఇండియా' కూటమి పక్షాలన్నీ కూడా రాజ్యాంగ రక్షణ కోసం మాట్లాడుతూనే ఉన్నాయి. సుదర్శన్ రెడ్డి ఈ రోజుకు ఈ రోజు రాజ్యాంగ రక్షణ కావాలనుకోవటం లేదనే విషయాన్ని ముందే చెప్పాను. అంతేకాకుండా 'ఇండియా' కూటమి పక్షాల రాజకీయ భావాలన్నీ సుదర్శన్ రెడ్డిలో



ఉన్నాయి. ఇది మరొక అంశం. 'ఇండియా' కూటమిలో కాంగ్రెస్‌సతో పాటు ఉన్న పక్షాలలో కమ్యూనిస్టులు, మార్క్సిస్టు లెనినిస్టు పార్టీ, సోషలిస్టు భావజాల వారసత్వం కలిగిన సమాజ్ వాదీ పార్టీ, రాష్ట్రీయ జనతాదళ్, వాటితో పాటు కుల వివక్ష, ప్రాంత వివక్షలకు పోరాడుతున్న డిఎంకె, గత కొంత కాలంగా మత తత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్న తృణమూల్, ఇంకా ఇతర ప్రజాస్వామిక, సెక్యులర్ భావజాలం కలిగిన వాళ్లు ఉన్నారు. ఈ భావాల మొత్తం రూపమే జస్టిస్ సుదర్శన్ రెడ్డి. ఆయన విద్యార్థిగా ఉన్న సమయంలోనే ప్రముఖ సోషలిస్టు సిద్ధాంతకర్త రామ్ మనోహర్ లోహియా భావాలకు ఆకర్షితులయ్యారు. ఆ చైతన్యంతోనే 1974 ప్రాంతంలో ప్రారంభమైన జెపి ఉద్యమంలో పాల్గొన్నారు. 1975లో ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీని వ్యతిరేకించి తన ప్రజాస్వామ్య ఆకాంక్షను ఎత్తి పట్టారు. 1971లో న్యాయవాదిగా తన వృత్తిని చేపట్టినప్పటి నుంచి రాజ్యాంగ అధ్యయనం, దాని రక్షణ కోసం పని చేయడం జీవితంలో భాగమైపోయింది. ఆ తర్వాత 1993, మే 2వ తేదీన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా నియామకం జరిగినప్పటి నుంచి 2011 జులై, 7వ తేదీన పదవీ విరమణ పొందే వరకు ఆయన వెలువరించిన తీర్పులు ఎన్నో రాజ్యాంగ ప్రతిష్ఠను ఎత్తిపట్టాయి. అందులో సల్వాజుడుం పైన ఇచ్చిన తీర్పు భారత రాజ్యాంగం విశిష్టను దాని గొప్పతనాన్ని ఉన్నతంగా నిలబెట్టాయి. అదే విధంగా, పేదల పక్షాన నిలబడడంలో ఒక జడ్జిగా ఎన్నో ప్రయత్నాలు చేశారు. అసైన్డ్ భూములు ప్రభుత్వం ప్రజా అవసరాల కోసం స్వాధీనం చేసుకుంటే, ఇతర పట్టా భూములకు ఇచ్చే నష్ట పరిహారం ఇవ్వాలని, అంతకన్న తక్కువ ఇవ్వడానికి లేదని గొప్ప తీర్పు ఇచ్చారు. ఇట్లా ఎన్నైనా చెప్పుకుంటూ పోవచ్చు. అంటే రాజ్యాంగ రక్షణతోపాటు, ప్రజల, ప్రత్యేకించి ఆదివాసుల, దళితుల, పేదల హక్కుల రక్షణ కూడా ఆయన తన కర్తవ్యంలో చేర్చుకున్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఇతరులతో వేరు చేసి చూడడానికి ఇంకొక విశేషాన్ని చెప్పుకోవాలి. ఆయన భారత రాజ్యాంగాన్ని సరైన రీతిలో అర్థం చేసుకున్నారనడానికి మరొక ఉదాహరణ. ఆర్టికల్ 38 అమలు, భారత దేశంలోని చాలా సమస్యలకు పరిష్కారం ఆర్టికల్ 38లో ఉన్నదని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో ఆయన తన సమయాన్ని, మేధస్సును పూర్తిగా ఉపయోగించారు. ఆ సందర్భంలో ఎన్నో సార్లు జస్టిస్ సుదర్శన్ రెడ్డి భారత దేశంలో పెరుగుతున్న అసమానతలు అన్ని సమస్యలకు కారణమని మాతో చెప్పేవారు. ప్రజల మధ్య, ప్రాంతాల మధ్య ఉన్న అసమానతలను తొలగించడం, అంతేకాకుండా అసమానతలు పెరగకుండా చర్యలు తీసుకోవడం లాంటి బాధ్యతలను ప్రభుత్వాలు తీసుకోకపోవడం వల్లనే అనేక ఉద్యమాలు, ఆందోళనలు వస్తున్నాయని జస్టిస్ సుదర్శన్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్38 అమలు కోసం ప్రత్యేక ప్రభుత్వ విభాగం గానీ, వీలైతే ప్రత్యేక మంత్రిత్వ శాఖనే ఏర్పాటు చేయాలని ఆయన భావించారు. నిజానికి ఇది గొప్ప ఆలోచన. ఆయన సామాజిక మార్గదర్శకానికి, భవిష్యత్ దర్శనానికి ఇది ఒక మచ్చు తునక. ఈ రోజు 'ఇండియా' కూటమి తీసుకున్న ఈ నిర్ణయం చరిత్రాత్మకమైనది. 'ఇండియా' కూటమిలోని పార్లమెంటు సభ్యులు మాత్రమే కాకుండా ఎన్‌డిఎలోని సభ్యులందరూ ప్రత్యేకించి ఎస్‌సి, ఎస్‌టి ఇతర ప్రజాస్వామిక భావాలు కలిగిన పార్లమెంటు సభ్యులంతా తమ తమ పార్టీ ఆజ్ఞలను ధిక్కరించి రాజ్యాంగ రక్షణ కోసం, ప్రజా వ్యవస్థల మనుగడ కోసం నిరంతరం తపిస్తున్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి వైపు నిలబడడం చారిత్రక సందర్భమవుతోంది. తెలుగు రాష్ట్రాలలోని అన్ని రాజకీయ పార్టీల తమ తమ అభిప్రాయాలను పక్కన పెట్టి ఈ ఒక్కసారి రాజ్యాంగ రక్షణకు అండగా నిలబడాల్సిన అవసరమున్నది.

## అత్యాధునిక ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ పరీక్ష విజయవంతం



న్యూఢిల్లీ : భారత్ అత్యాధునిక ఎయిర్ డిఫెన్స్ ఆయుధ వ్యవస్థ పరీక్ష విజయవంతమైనట్లు కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆదివారం ప్రకటించారు. రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఒ) అభివృద్ధి చేసిన ఈ వైమానిక వ్యవస్థను శనివారం అర్ధరాత్రి ఒడిశా తీరం నుండి విజయవంతంగా పరీక్షించిందని అన్నారు. డిఆర్‌డిఒ, సాయుధ దళాల మరియు రక్షణ వ్యవస్థను రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. ఐఎడిడబ్ల్యుఎస్ అనేది అన్ని స్వదేశీ క్విక్ రియాక్షన్ సర్ఫేస్ టూ ఎయిర్ మిసైల్ (క్యూఆర్ఎస్ఎఎం), అడ్వాన్స్‌డ్ వెరీ షార్ట్ రేంజ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ (విఎస్‌హెచ్‌ఒఆర్‌ఎడిఎస్) క్షిపణుల మరియు హైపవర్ లేజర్ -ఆధారిత డైరెక్టెడ్ లేజర్ ఆధారిత ఎనర్జీ వెపన్ (డిఇడబ్ల్యు)లను కలిగి ఉన్న బహుళ అంచెల ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ. ఈ ప్రత్యేకమైన వైమానిక పరీక్ష బహుళ అంచెల వాయు రక్షణ వ్యవస్థ సామర్థ్యాన్ని వెల్లడించిందని అన్నారు. శత్రువులు ప్రయోగించే వైమానిక దాడుల నుండి ఆయా పాంతాల రక్షణను ఇది బలోపేతం చేయనుందని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఎక్స్‌లో పేర్కొన్నారు. ఈ వ్యవస్థలో రాడార్, లాంచర్లు, లక్ష్య మరియు మార్గదర్శక వ్యవస్థలు, క్షిపణులు మరియు కమాండ్ అండ్ కంట్రోల యూనిట్లు సమగ్ర వైమానిక రక్షణను అందించడానికి ఉన్నాయని అన్నారు. ఈ పరీక్ష విజయవంతం భారతదేశం సాధించిన మరో మైలు రాయి అని అన్నారు.

## సురవరం రాజకీయ జీవితం నేటి యువతకు ఆదర్శం!



**హైదరాబాద్, :** సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి పార్థివ దేహానికి తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నివాళి అర్పించారు. ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్‌కు వెళ్లిన భట్టి.. సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రజల కోసం ఆయన చేసిన సేవలను డిప్యూటీ సీఎం గుర్తు చేసుకున్నారు. మనం ఓ గొప్ప నాయకుడిని కోల్పోయాం అని అన్నారు. చిన్న నాటి నుంచి ప్రజల పక్షాన నిలబడి.. ప్రజల కోసం పోరాడారన్నారు. సురవరం రాజకీయ జీవితం నేటి యువతకు ఆదర్శం అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ 'గొప్ప నాయకుడిని కోల్పోయాం. సురవరం సుధాకర్ రెడ్డికి ఘనమైన నివాళులు అర్పిస్తున్నాను. విద్యార్థి దశ నుంచి ఆయన పోరాడారు. దేశంలో సీపీఐ బలోపేతం కోసం కృషి చేశారు. చిన్న నాటి నుంచి ప్రజల పక్షాన నిలబడి.. ప్రజల కోసం పోరాడారు. తను చివరి వరకు ప్రజల కోసం నిలబడ్డారు. వారి రాజకీయ జీవితం నేటి యువతకు ఆదర్శం. సురవరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. మా ముఖ్యమంత్రి చెప్పినట్టు కేబినెట్లో తీర్మానం చేసి వారు చిరస్థాయిగా నిలిచేలా నిర్ణయం తీసుకుంటాం' అని చెప్పారు. సురవరం సుధాకర్ రెడ్డి పార్థివ దేహానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ నివాళులర్పించారు. 'జాతీయ స్థాయిలో అనేక హోదాల్లో సుధాకర్ రెడ్డి పని చేశారు. ఎన్నో విప్ల ఉద్యమాలు, ఎన్నో ప్రజా ఉద్యమాల్లో, కార్మిక ఉద్యమాల్లో, తెలంగాణ ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించారు. చిరస్మరినియమైన మహనీయుడు సురవరం సుధాకర్ రెడ్డి. సుధాకర్ రెడ్డి మరణం ఆవేదనకు గురిచేసింది. విద్యార్థి నాయకుడిగా ప్రస్థానాన్ని ప్రారంభించారు. జాతీయస్థాయిలో ఏడెండ్ల పాటు పని చేశారు.ప్రజల పట్ల.. ప్రజా సమస్యలపై స్పష్టమైన అవగాహనతో ఉన్నారు. అన్ని ప్రజా సమస్యలపై క్రియాశీలకంగా వ్యవహరించారు. ప్రజా ఉద్యమంలో పనిచేసిన ప్రతి ఒక్కరికి బాధాకరం. తెలంగాణ ఉద్యమానికి సంబంధించి కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ముందుకు వచ్చి మద్దతు తెలిపింది. జాతీయ స్థాయిలో మాతో కలిసి పని చేసే అవకాశం కలిసి పని చేశారు. కేసీఆర్ కూడా సుధాకర్ రెడ్డి అనుభవాలను గుర్తు చేసుకున్నారు. మా పార్టీ తరఫున, కేసీఆర్ తరుపున సురవరం కుటుంబ సభ్యులకు ఘనమైన నివాళులు అర్పిస్తున్నాము' అని కేటీఆర్ తెలిపారు.

## ఆ 25 ఎకరాల టీటీడీ భూమిని టూరిజం శాఖకు ఎలా ఇస్తారు..?



**అమరావతి,:** అలిపిరి రోడ్డులోని రూ. 1500 కోట్లకు పైగా విలువ చేసే 25 ఎకరాల తిరుమల తిరుపతి దేవాస్థానం భూమిని టూరిజం శాఖకు ఎలా ఇస్తారు అని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ప్రశ్నించారు. టీటీడీ బోర్డు మీటింగ్ లో మా అభ్యంతరాలను తిరస్కరించారు.. దేవుడు భూమిని రక్షించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేదా.. 25 ఎకరాల టీటీడీ ల్యాండ్ ను టూరిజం శాఖకు ఎందుకు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక, టీడీపీ భూమిని టూరిజం శాఖకు ఇవ్వడాన్ని సీఎం చంద్రబాబు, బీఆర్ నాయుడు సమాధానం చెప్పాలి అని భూమన కరుణాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు టీటీడీ చరిత్రలో ఇలా జరగలేదు.. కోట్లాది మంది హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయి.. వాణిజ్య అవసరాల కోసం దేవుడి భూమిని వాడుకుంటారా అని మండిపడ్డారు. మరి ఎక్కడైనా ప్రభుత్వ భూమిని టూరిజానికి ఇవ్వొచ్చు కదా అని ప్రశ్నించారు. ఈ భూమిని ఒబెరాయ్ హోటల్ నిర్మాణం కోసం ఇస్తున్నారు.. దీన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని భూమన కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు.

## చెత్త పన్ను వేసిన చెత్తను తొలగించని చెత్త ప్రభుత్వం వైసీపీ



**అమరావతి,:** మచిలీపట్నంలో లెగసీ వేస్ట్ డంపింగ్ యార్డును మంత్రి నారాయణ పరిశీలించారు. చెత్తను బయో మైనింగ్ చేస్తున్న విధానాన్ని మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు అదేశాలు ప్రకారం అక్టోబర్ 2వ తేదీ నాటికి రాష్ట్రంలో లెగసీ వేస్ట్ ను పూర్తిగా తొలగిస్తాం.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి 85 లక్షల లెగసీ వేస్ట్ ఉంది.. ఇప్పటి వరకూ 72 లక్షల టన్నుల చెత్తను తొలగించగా మరో 13 లక్షల టన్నుల చెత్త మిగిలి ఉంది.. మచిలీపట్నంలో మొత్తం 42 వేల టన్నుల చెత్తకు గాను 19 వేల టన్నులు పూర్తిగా తొలగించాం.. ఇక్కడ అదనంగా మెషీన్లు ఏర్పాటు చేసి త్వరితగతిన చెత్త తొలగించేలా ఏర్పాట్లు చేస్తున్నామని పొంగూరు నారాయణ తెలిపారు. ఇక, గత ప్రభుత్వం అప్పులతో పాటు 85 లక్షల టన్నుల చెత్త కూడా వదిలి వెళ్ళిపోయిందని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పేర్కొన్నారు. చెత్త పన్ను వేసినా చెత్తను తొలగించని చెత్త ప్రభుత్వం వైసీపీది అని మండిపడ్డారు. ప్రజలకు రోగాలకు కారణమయ్యే ఘన,ద్రవ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా ప్లాంట్ లు ఏర్పాటు చేస్తున్నాం.. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా సీఎం చంద్రబాబు చెత్త నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు.. రాష్ట్రంలో ప్రతి రోజూ వచ్చే 7500 టన్నుల సాలిడ్ వేస్ట్ కోసం వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల్ ఏర్పాటు చేస్తున్నాం.. ద్రవ వ్యర్థాల నిర్వహణ కోసం రాబోయే రెండేళ్లలో వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ లు ఏర్పాటు చేస్తున్నామని నారాయణ వెల్లడించారు.

# గవర్నర్లు విధి నిర్వహణలో గాడి తప్పితే..



గవర్నర్ల విధులుపై మళ్లీ సుప్రీం కోర్టులో విచారణ ప్రారంభమైంది. బిల్లుల ఆమోదానికి రాష్ట్రపతికి, గవర్నర్లకు నిర్దిష్ట గడువును సుప్రీం కోర్టు విధించ వచ్చా? అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజ్యాంగంలోని 143 (1) అధికరణ కింద సర్వోన్నత న్యాయస్థానాన్ని అభిప్రాయం కోరడంపై ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం గురువారం కూడా తన విచారణ కొనసాగించింది. ఈ విచారణలో రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన బిల్లులను ఎలాంటి కారణం లేకుండా కొన్నేళ్లపాటు గవర్నర్లు నిలిపివేస్తే ఏం చేయాలి? అన్న సమస్యపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. గవర్నర్ బిల్లులు నిలిపివేస్తే ముఖ్యమంత్రి కోర్టును ఆశ్రయించకుండా గవర్నర్‌తో చర్చలు జరపవచ్చని, ప్రధాని, రాష్ట్రపతిని కూడా కలిసి పరిష్కారాలు కనుక్కోవచ్చని కేంద్ర ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదన వినిపించారు. రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు అకారణంగా తమ విధులు నిర్వహించకపోతే కోర్టులు చేతులు కట్టుకుని కూర్చోవాలా? అని ధర్మాసనం ప్రశ్నించింది. బిల్లుల ఆమోదానికి గవర్నర్‌కు, రాష్ట్రపతికి రాజ్యాంగంలో ఎక్కడా నిర్దిష్ట కాలపరిమితిని నిర్దేశించలేదని మెహతా తెలియజేశారు. అయితే తప్పు జరిగినప్పుడు దిద్దుబాటు ఉండాల్సిందేనని, సుప్రీం కోర్టు రాజ్యాంగ పరిరక్షకురాలని సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్ స్పష్టంచేశారు. ఈ సమస్యపై మళ్లీ 26న విచారణ జరగనుంది. కొన్ని రాష్ట్రాల్లో గవర్నర్లు, ముఖ్యమంత్రుల మధ్య సంఘర్షణ వైఖరి కొనసాగుతుండడం పాలనా వ్యవహారాలకు ప్రతిబంధకమవుతోంది. కేరళ, తమిళనాడు, ఢిల్లీ రాష్ట్రాల్లో ఆయా ప్రభుత్వాలకు రాజకీయ ప్రత్యర్థులుగా గవర్నర్లు వ్యవహరించడం చివరకు సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని గవర్నర్ల వైఖరిని తప్పుపట్టడం తెలిసిందే. శాసనసభ ఆమోదించిన బిల్లును గవర్నర్ ఆమోదానికి పంపినప్పుడు దానిని తాను సమ్మతిస్తున్నానని లేదా సమ్మతిని నిలిపివేస్తూ రాష్ట్రపతి పరిశీలనకు పంపిస్తున్నానని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేయడం గవర్నర్ బాధ్యత. ఏవైనా అభ్యంతరాలుంటే వాటిని తెలియజేస్తూ తిరిగి శాసనసభకు పునఃపరిశీలనకు పంపడం తప్పనిసరి. అదే బిల్లును సవరణతో శాసనసభ ఆమోదించి పంపితే గవర్నర్ వెంటనే ఆమోదించక తప్పదు. రాజ్యాంగ పరమైన ఈ ప్రక్రియకు విరుద్ధంగా గవర్నర్లు తమ బిల్లులను ఆమోదించకుండా కాలయాపన చేస్తున్నారని, అభ్యంతరాలుంటే తమకు తెలియజేయడం లేదని, రాష్ట్రపతి పరిశీలన కోసం పంపడం లేదని ఆరోపిస్తూ తమిళనాడు, కేరళ, పంజాబ్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాలు గతంలో సుప్రీం కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. వీటన్నిటిలో తమిళనాడు గవర్నర్ వ్యవహారం అత్యంత వివాదాస్పదమైంది. శాసనసభ పంపిన బిల్లులను ఎలాంటి పరిశీలన చేయకుండా, మూడేళ్లుగా గవర్నర్ తనవద్దే అట్టే పెట్టుకోవడం వివాదాలకు దారి తీసింది. ఈ వివాదంపైనే సుప్రీం కోర్టు బిల్లుల ఆమోదానికి గవర్నర్‌కు, రాష్ట్రపతికి గడువు నిర్దేశిస్తూ తీర్పు వెలువరించడం సంచలనం కలిగించింది. ఇది రాజ్యాంగపరమైన రగడగా మారి విచారణ సాగుతోంది. గతంలో కూడా తమిళనాడు ప్రభుత్వానికి, గవర్నర్‌కు మధ్య విభేదాలు తలెత్తి ప్రతిష్టంభన ఏర్పడిన సంఘటనలు ఉన్నాయి. గవర్నర్లు కొందరు గాడితప్పి నడుస్తున్నా లేదా రాజ్యాంగానికి అతీతులుగా వ్యవహరిస్తున్నా కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం విమర్శలకు దారి తీస్తోంది. తమ ప్రభుత్వాలు లేని రాష్ట్రాలను గవర్నర్లు ముప్పుతిప్పలు పెట్టడం కేంద్ర ప్రభుత్వానికి ఆనందం కలిగిస్తోందన్న అనుమానాలు కలుగుతున్నాయి. అంతేకాదు పరోక్షంగా ఆయా గవర్నర్లకు వత్తాసు పలుకుతున్నారేమో అన్న ప్రశ్నలు వస్తున్నాయి. గవర్నర్ అంటే ఒక రాష్ట్రానికి రాజ్యాంగ అధిపతి. కేంద్ర స్థాయిలో రాష్ట్రపతికి ఉన్న అధికారాలు, విధులు రాష్ట్ర స్థాయిలో గవర్నర్‌కు ఉంటాయి. అయినాసరే ముఖ్యమంత్రి, మంత్రిమండలి సలహాల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడం రాజ్యాంగ విధి. అయితే కేంద్రం లోను, రాష్ట్రాల్లోను వివిధ రాజకీయ వ్యవస్థలు పాలించడం ప్రారంభం కావడంతో రాజ్యాంగపరంగా అనుసరించాల్సిన విధానాలు గాడి తప్పుతున్నాయి. 1935 నాటి చట్టం ప్రకారం బ్రిటిష్ ప్రభుత్వం ఆనాడు గవర్నర్లకు విపరీతమైన అధికారాలను కట్టబెట్టింది. బ్రిటిష్ ప్రభుత్వ ఏజెంట్లుగా అప్పటి గవర్నర్లు వ్యవహరించేవారు. ఆ పోకడ ఇప్పటికీ కొంతమంది గవర్నర్లలో కనిపిస్తుండడంతో వివాదాలు తలెత్తుతున్నాయి. గతంలో ఇందిరాగాంధీ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా రామ్‌లాల్ ఉన్నప్పుడు ఆనాటి ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్‌ను కాదని నాదెండ్ల భాస్కరావును ముఖ్యమంత్రి స్థానంలో రాజ్యాంగ విరుద్ధంగా కూర్చోబెట్టడం ఎంతటి ఆందోళనలకు దారి తీసిందో తెలిసిందే. ఇలాంటి సంఘటనల వల్ల గవర్నర్లు కేంద్రానికి ఏజెంట్లా? అన్న ప్రశ్న తలెత్తక మానదు. కేంద్ర ప్రభుత్వం నియమించిన గవర్నర్లు ప్రజలకు జవాబుదారీ అవుతారా?అలాగే వారికి శాసనాధికారాలు ఉంటాయా? అన్నది ఆత్మపరిశీలన చేసుకోవాలి. వారికి ఉండే అధికారాలన్నీ శాసనసభ ఆమోదించిన బిల్లులను పరిశీలించి తీర్పు ఇవ్వడమే. ఈ అంశాలనే సుప్రీం కోర్టు ధర్మాసనం ప్రశ్నిస్తోంది. గవర్నర్లు రాజ్యాంగబద్ధంగా తమకు సంక్రమించిన విధులను నెరవేర్చవలసిన బాధ్యత ఉందని సూచిస్తోంది. ఆ బాధ్యత సక్రమంగా నెరవేరనప్పుడు న్యాయస్థానం జోక్యం చేసుకోవడం తప్పవుతుందా? రాజ్యాంగాన్ని రక్షించవలసిన ధర్మస్థానం చేతులను కట్టిపడేస్తారా అని ప్రశ్నిస్తోంది. గవర్నర్లకు, అధికారపక్షానికి ముఖ్యంగా ముఖ్యమంత్రికి, మంత్రి మండలికి మధ్య వ్యక్తిగత విభేదాలు, వ్యవస్థాపరమైన సంఘర్షణలు చిలికిచిలికి గాలివానలా చెలరేగిపోతుండటం ఎవరికీ మంచిది కాదు. రాజ్యాంగ ప్రతినిధులు రాజకీయ రగడగా మారకూడదని రాజకీయ, న్యాయ నీతిజ్ఞులు సూచించడంలో తప్పులేదు.

# పెన్షనర్లపై చిన్నచూపు తగదు

దేశవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు, పెన్షనర్ల భవితవ్యం ప్రమాదపుటంచులపై ఉంది. కేంద్ర ప్రభుత్వం తెస్తున్న చట్టాలు ఉద్యోగులు, పెన్షనర్ల భద్రతపై కత్తిలా వ్రేలాడుతున్నాయి. ఇప్పటికిప్పుడు ప్రమాదం లేకపోయినా ప్రమాదపు అంచులపై కాలం నడక తప్పడంలేదు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదం పొందిన 'ఫైనాన్షియల్ బిల్లు- 2025' పెన్షనర్ల పాలిట శాపంగా మారింది. ఆ బిల్లులో స్పష్టంగా లోక్ మత్ కమిషన్ చేసిన పెన్షనర్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ఉపసంహరించుకోవాలన్న సూచనలు పొందుపరిచారు. కనుక 2026లో బిల్లు ఆచరణలోకి వచ్చే నాటినుండి పెన్షనర్ల పదవీ విరమణ బెనిఫిట్స్‌కు సర్వమంగళం పాడినట్లే? ఇదిలా ఉండగా ఆ బిల్లులోనే పెన్షనర్ల భద్రతకు సంబంధించిన అంశాలకు, సంబంధించి పెన్షన్ పెంపుదలపై ప్రభుత్వం అనుమతుల మేరకు అనే వాక్యం చేర్చడం వలన పెరిగే కరువు భత్యం, వేతన సవరణలు వర్తింపజేయడం ఆయా ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలకు వదిలివేయడం జరిగింది. అటూ, ఇటూ కాని స్పష్టత లేని వాక్యాలు చట్టంలో మర్మగర్భితంగా చేర్చడం వలన ఆయా ప్రభుత్వాలు పెన్షనర్లకున్న హక్కును లాగేసుకునే ప్రమాదం సైతం పొంచి వుంది. ఇదిలా ఉండగా ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో 2014, ఏప్రియల్ నుండి రిటైర్ అయిన 8 వేల మంది రిటైర్మెంట్ పొందిన ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ 16 లక్షల గ్రాడ్యుయేటీతోపాటు, పెన్షన్ కమిటేషన్, దాచుకున్న జనరల్ ప్రావిడెంట్ ఫండ్, ఎర్నడ్ లీవు ఎన్‌క్యాస్‌మెంట్ సొమ్ములు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో పెట్టింది. రిటైర్ ఉద్యోగుల ఈ బకాయిల మొత్తం రూ. 9 వేల కోట్లు పైమాటే నని ఒక అంచనా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ బకాయిలు ఎప్పుడు మంజూరు చేస్తుందోనని రిటైర్ ఉద్యోగులు ఏడాదిన్నర కాలంగా ఎదురు చూస్తున్నారు. 1982లో సుప్రీం కోర్టు రిటైర్ ఉద్యోగి డియస్ నకాలి కేసులో పెన్షన్ అనేది ప్రభుత్వం ఇచ్చే దయాదాక్షిణ్యం కానేకాదు. ఉద్యోగుల గత సేవలను దృష్టిలో ఉంచుకొని పెన్షన్ పొందే హక్కు వారికి సంక్రమిస్తుందని సుప్రీం కోర్టు స్పష్టం చేయడంతోపాటు, ఉద్యోగులతో సమానంగా కరువు భత్యం, పే కమిషన్ పెన్షన్లు వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఆ తీర్పు ఇచ్చిన రోజునే డిసెంబర్ 17నే దేశవ్యాప్తంగా రిటైర్ ఉద్యోగులు పెన్షన్ డేగాజరుపుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ పెన్షనర్ల గురించి సానుభూతితో ఆలోచించే స్థితి కనిపించడం లేదు. ఇక పోతే మరో పిడుగులాంటి సమాచారం ఏమంటే! ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తన ఆత్మీయ మిత్రుడు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఆదర్శంగా తీసుకుని ఉద్యోగులను అర్ధాంతరంగా తొలగించే హక్కును చట్టంగా చేయబోతున్నట్లు సమాచారం ఉంది. అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ అధికారంలోకి రాగానే ఆర్థిక స్థిరత్వం పేరుతో లక్షలాది మంది ఉద్యోగులను తొలగించారు. ప్రపంచ దేశాలపై ఇబ్బడి ముబ్బడిగా పన్నులు వేశారు. ఇదే బాటలో మన నరేంద్ర మోడీ కొందరు పనిచేయని ఉద్యోగులను, మరికొందరు అవినీతిపరులైన ఉద్యోగులను, రెడ్ టేపిజం ప్రదర్శించి ప్రజలను చులకనగా చూసే ఉద్యోగులపై వేటు వేసే పేరుతో రాజ్యాంగ చట్టంలోని ఆర్టికల్ 311ను సవరించనున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 311(1) అనేది ఉద్యోగిని అర్ధాంతరంగా డిస్మిస్ చేయడాన్ని లేదా తొలగించడాన్ని, ర్యాంకు తగ్గించడంలో ప్రభుత్వ చర్యలనుండి భద్రత కల్పిస్తుంది. ఇక ఆర్టికల్ 311 (2) నిబంధనలు కేవలం క్రిమినల్ కేసులో శిక్షపడ్డప్పుడు, మరికొన్ని తీవ్రమైన సందర్భాల్లో చర్యలు తీసుకోవడం, అది ఉద్యోగికి సమాచారం ఇచ్చి, సంజాయిషీ చెప్పుకునే అవకాశం ఇచ్చి మాత్రమే సంబంధిత ఉద్యోగిని తొలగించే అవకాశం ఉంటుంది. రాజ్యాంగంలో ఉద్యోగులకు భద్రత కల్పిస్తున్న 311 ఆర్టికల్‌లో సవరణ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ఉంది. ఇదే జరిగితే దేశవ్యాప్తంగా ఉన్న 4.5 కోట్లమంది ఉద్యోగుల ఉద్యోగభద్రత ప్రమాదంలో పడినట్లే? అంటే ఈ సంఖ్య దేశ జనాభాలో 3% ఉంటుంది. రాజ్యాంగ చట్టం తయారు చేసిన నాడు ప్రభుత్వంలో ఉద్యోగుల పాత్ర చాలా కీలకం అయినది. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటీష్ పరిపాలనలో ఉద్యోగులు పరిస్థితి ప్రభుత్వం దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉండేది. నిర్దాక్షిణ్యంగా, అర్ధాంతరంగా ఉద్యోగులను తొలగించే వారు. ఆ స్థితినుండి మన ఉద్యోగులకు రక్షణ కల్పించేందుకు స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగ ముసా యిదాలోనే అంబేద్కర్ ఉద్యోగ భద్రత, ప్రభుత్వాల నుండి రక్షణ కల్పించారు.

ప్రపంచీకరణ, సరళీకరణ విధానాలు రావడంతో కాగితాలు బదులు కంప్యూటర్ పరిజ్ఞానం అందుబాటులోకి రావడం, ఐటి లాంటి రంగాల్లో ప్రైవేటు ఉద్యోగాలు అవకాశంగా రావడం, అటు తర్వాత రెగ్యులర్ నియామకాలకు బదులు ఔట్‌సోర్సింగ్ సేవలు అందుబాటులోకి రావడంతో ప్రభుత్వ ఉద్యోగుల ప్రాధాన్యత తగ్గింది. ఉద్యోగులు కూడా చాలా సందర్భాల్లో చాలా మంది ఉద్యోగులు తమ చేతిలో ఉన్న అధికారం దుర్వినియోగం చేయడం, కొందరు అదే పనిగా అవినీతి రూపాలుగా తమ సేవలను మార్చడం, ప్రజాసేవకులుగా కాకుండా తామేదో ప్రత్యేక వర్గం అన్న భావనలు కొందరు ఉద్యోగుల్లో ఏర్పడి ప్రజలతో సత్సంబంధాలు కోల్పోయిన స్థితి ఉంది. అదే సమయంలో రిటైర్మెంట్ పొందిన ఉద్యోగుల స్థానంలో ఖాళీలు భర్తీ చేయకపోవడం సైతం ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య క్రమానుగతంగా తగ్గిపోయోలా చేసింది. ప్రైవేటు రంగంలో పని చేయని ఉద్యోగులను, పని ఇవ్వలేని ఉద్యోగులను బెంచిపై నుంచి తొలగించే విధానాలు చూసిన పాలకుల్లో తమకు అలాంటి అధికారం ఉండాలనే వాంఛలు ఆధునిక ప్రభుత్వాలకు కలుగుతున్నాయి. ఇప్పటి ఉద్యోగులు పని విధానం కూడా చాలా మారింది. గతంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా తమ పని తాము నిబంధనలు, నియమాలు అనుసరించి చేసుకుపోయో వారు. కానీ మారుతున్న రాజకీయ చక్రబంధంలో ఉద్యోగులు పాలకుల చెప్పుచేతల్లో పనిముట్లుగా మారడంతో ఇప్పుడు ఉద్యోగులు పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా మారింది. దానివలన ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య అనుసంధాన కర్తలుగా ఉండాల్సిన ఉద్యోగుల గౌరవం, వృత్తి నిబద్ధత క్రమంగా క్షీణించాయి. ఫలితంగా ప్రజలకు, ప్రభుత్వాలకు కొరగాకుండాపోయో విచిత్రమైన స్థితి ఏర్పడింది. ఇప్పుడు ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా ఆర్టికల్ 311 ప్రకారం సంక్రమించిన హక్కులను తొలగిస్తున్నా, సవరిస్తున్నా కనీసం స్పందనలేని స్థితి నెలకొంది. ప్రధాని మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న చట్టాల్లో మార్పుల్లో లేదా సవరణల్లో ఆర్టికల్ 311 కూడా ఒకటి కావడం పెద్ద విశేషం ఏమీ కాదు? ఇదే జరిగితే ప్రైవేటు ఉద్యోగుల మాదిరిగా ప్రభుత్వ ఉద్యోగులకు భద్రత లేనట్లే! అంతేకాదు నిరంకుశ ప్రభుత్వాలు ఏర్పడినప్పుడు ఉద్యోగులను వారి చేతిలో పావులుగా మార్చుకోవడానికి సైతం ఈ చట్టసవరణ తోడ్పడే ప్రమాదం కూడా ఉంది. కనుక ప్రభుత్వ ఉద్యోగులలో మార్పు రావడంతో పాటు, ఇలాంటి చట్టాలను సమైక్యంగా ఉద్యోగులు ఎదుర్కొనడం ద్వారా భవిష్యత్తు తరాలకు ఉద్యోగ వ్యవస్థకు మేలు చేసిన వారవుతారు. ప్రభుత్వాలు కూడా ఉద్యోగులు హక్కులను, రాజ్యాంగ స్ఫూర్తితో ఆలోచించి మాత్రమే చట్ట సవరణలకు పోవాల్సి ఉంటుంది.

# 'కేదార్‌నాథ్' నిర్మాతలు కోయరాజులే!




భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రక్రియ అత్యంత కీలకమైనది. ప్రతి ఓటరూ తన హక్కును వినియోగించుకోవడం ద్వారా దేశ భవిష్యత్తును నిర్ణయిస్తాడు. అయితే, ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఎప్పటినుంచో ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనది 'ఓటు చోరీ' లేదా 'ఓట్ల దొంగతనం'. ఈ అంశంపై ఇటీవల భారత ఎన్నికల కమిషన్, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ మధ్య జరిగిన వాదోపవాదాలు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చలకు దారితీశాయి. ఇది కేవలం ఒక రాజకీయ నాయకుడు, ఒక ప్రభుత్వ సంస్థ మధ్య జరిగిన మాటల యుద్ధం మాత్రమే కాదు, భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో లోపాలు, విశ్వసనీయతపై ప్రజల్లో ఉన్న సందేహాలకు అద్దం పడుతుంది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, కొన్ని ఎన్నికల్లో 'ఓటు చోరీ' జరుగుతోందని తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణల వెనుక ఇవిఎంల (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు) పనితీరుపై సందేహాలు, ఓటర్ల జాబితాలో లోపాలు, ఎన్నికల నిర్వహణలో పారదర్శకత లేకపోవడం వంటి సమస్యలు ఉన్నాయి. ఈ ఆరోపణలను భారత ఎన్నికల కమిషన్ తీవ్రంగా ఖండించింది. ఎన్నికల కమిషన్, స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహిస్తోందని, రాహుల్ గాంధీ వ్యాఖ్యలు తమ విశ్వసనీయతను దెబ్బతీసే విధంగా ఉన్నాయని పేర్కొంది. ఎన్నికల కమిషన్ ఒక కీలకమైన స్వతంత్ర సంస్థ. దానిపై ఒక ప్రముఖ రాజకీయ నాయకుడు ఈ విధంగా అనుమానాలు వ్యక్తం చేయడం ప్రజల్లో ఎన్నికల ప్రక్రియపై నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తుందని కమిషన్ స్పష్టం చేసింది. అంతేకాకుండా ఇలాంటి ఆరోపణలు ప్రజాస్వామ్య వ్యవస్థకు హానికరం అని అభిప్రాయపడింది. రాహుల్ గాంధీ ఆరోపణలు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే చేశారని కొందరు విమర్శిస్తున్నారు. అయితే, ఆయన వాదనలో కొంత సత్యం లేకపోలేదు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు నమ్మకం లేకపోతే అది ప్రజాస్వామ్యానికి ప్రాథమిక సవాలుగా మారుతుంది. రాహుల్ గాంధీ తన ప్రసంగాల్లో 'ప్రజలు తమ ఓట్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అసలు సమస్యలపై సరైన దృష్టి పెట్టాలని' సూచించారు. అంటే, ప్రజలు ఎన్నికల ప్రక్రియలో మరింత చురుకుగా పాల్గొనాలి, తమ హక్కులను తెలుసుకోవాలి అని ఆయన చెప్పిన మాటలకు అర్థం. ప్రజాస్వామ్యం అనేది కేవలం ఓటు వేయడం మాత్రమే కాదు, అది ఒక సంపూర్ణ ప్రక్రియ. అందులో ప్రజలు, రాజకీయ నాయకులు, ప్రభుత్వ సంస్థలు ఒకరికొకరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. రాజకీయ నాయకులు ప్రజలకు అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తారు. అదే సమయంలో వారు బాధ్యతారహితంగా మాట్లాడకూడదు. ఎన్నికల కమిషన్ ప్రజాస్వామ్యానికి ఒక సంరక్షకుడిగా వ్యవహరిస్తుంది. ప్రజల ఓట్లను కాపాడటం, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడం దాని ప్రధాన బాధ్యత.

రాహుల్ గాంధీ వంటి రాజకీయ నాయకులు చేసిన ఆరోపణలను ఎన్నికల కమిషన్ తేలికగా తీసుకోకూడదు. ఆ ఆరోపణల్లో నిజం ఉందా లేదా అని సమగ్రంగా విచారించాలి. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను మరింత పెంచడానికి చర్యలు తీసుకోవాలి. ఇవిఎంలలో లోపాలు ఉన్నాయని ఆరోపణలు వస్తున్నప్పుడు, వివిప్యాట్ స్లిప్పుల లెక్కను పెంచడం లేదా ఇవిఎంల పనితీరుపై ప్రజలకు మరింత అవగాహన కల్పించడం వంటి చర్యలు తీసుకోవాలి. ఓటరు జాబితాలో లోపాలు, నకిలీ ఓట్లు, ఒకే వ్యక్తికి అనేక ఓట్లు వంటి సమస్యలను పరిష్కరించాలి. ప్రజల నమ్మకాన్ని తిరిగి పొందడానికి ఎన్నికల కమిషన్ తన బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలి. రాజకీయ నాయకులు తమ విమర్శలను బాధ్యతాయుతంగా చేయాలి. వ్యవస్థలో లోపాలు ఉన్నప్పుడు వాటిని ఎత్తిచూపాలి. కానీ ఆ వ్యవస్థను పూర్తిగా పారదర్శకంగా మార్చడానికి ప్రయత్నించాలి. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవస్థను బలహీనపరచడం, ప్రజల్లో అపనమ్మకం పెంచడం మంచిది కాదు. అదే సమయంలో ప్రజలు కూడా తమ హక్కుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని పెంచడానికి ప్రజలు చురుకుగా పాల్గొనాలి. ప్రతి ఒక్కరూ తమ ఓటును సక్రమంగా వినియోగించుకోవాలి. ఓటరు జాబితాను తనిఖీ చేసుకోవాలి. ఎన్నికల నియమావళి గురించి తెలుసుకోవాలి. ఓటు చోరీ అనే అంశంపై రాజకీయ నాయకులు, ఎన్నికల కమిషన్ మధ్య జరిగిన ఈ వాదోపవాదాలు భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు ఒక హెచ్చరిక. ఈ సమస్యను పరిష్కరించడానికి కొన్ని చర్యలు తీసుకోవాలి. ఎన్నికల కమిషన్ మరింత పారదర్శకంగా వ్యవహరించాలి. ఇవిఎంల పనితీరు, ఓటరు జాబితా తయారీ వంటి అంశాలపై ప్రజలకు పూర్తి వివరాలు అందించాలి. రాజకీయ నాయకులు తమ వ్యాఖ్యలను బాధ్యతాయుతంగా చేయాలి. ప్రజా అవగాహన కార్యక్రమాలను పెంచాలి. ప్రజలు తమ హక్కుల గురించి తెలుసుకోవాలి. ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలి. ఎన్నికల నిబంధనలను మరింత కఠినంగా అమలు చేయాలి. ఓటు చోరీ, ఎన్నికల అక్రమాలను నివారించడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. ఓటు చోరీ అనే ఆరోపణలపై ఎన్నికల కమిషన్, రాహుల్ గాంధీ మధ్య జరిగిన ఈ వివాదం భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్న అంతర్గత సవాళ్లను వెలుగులోకి తెచ్చింది. ఈ వివాదం ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుని ఆగిపోకూడదు. ఇది ఒక సంభాషణకు దారితీయాలి. రాజకీయ నాయకులు, ఎన్నికల కమిషన్, ప్రజలు కలిసి పనిచేస్తేనే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం ఉంటేనే, దేశ భవిష్యత్తు సురక్షితంగా ఉంటుంది. రాజకీయ నాయకులు బాధ్యతాయుతమైన వ్యాఖ్యలు, ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతమైన కార్యాచరణ, ప్రజల చైతన్యం ఈ దేశ ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలుగా నిలవాలి.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499